PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 191 | విజయవాడ, గురువారం 15 ఫిబ్రవరి 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 15 February 2024 | Rs

వర్శిటీల బోధనేతర సిబ్బంది రిటైర్మెంట్ వయసు 62కు పెంపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల వివిధ విభాగాల పరిపాలనా నియంత్రణలోని బోధనేతర సిబ్బంది ఉద్యోగ విరమణ వయసును ప్రభుత్వం 60 నుంచి 62 ఏళ్లకు పెంచింది. ఈ మేరకు బుధవారం జిఓ ఎంఎస్ నెంబరు 10ని విడుదల చేసింది. ప్రభుత్వం ఈ విషయం పరిశీలిస్తున్న సమయంలో విశ్వవిద్యాలయాలకు చెందిన కొందరు బోధనేతర సిబ్బంది హైకోర్టును ఆశ్రయించారు. కొనసాగింపు కోసం మధ్యంతర ఉత్తర్వులు కూడా పొందారని జిఓలో ప్రభుత్వం పేర్కొంది.

ఐఎఎస్‌ల బదిలీలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సాధారణ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం మరోసారి ఐఎఎస్ అధికారులను బదిలీలు చేసింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం జీఓ ఆర్‌టి నెంబరు 351ను విడుదల చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న సుమిత్‌కుమార్‌ను పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరుగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ప్రశాంతిని అగ్రికల్చరల్ మార్కెటింగ్ శాఖ కు బదిలీ చేశారు. పౌర సరఫరాల కార్పొరేషన్‌లో డైరెక్టర్‌గా పనిచేస్తున్న విజయసునీతను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరుగా నియమించారు. సివిల్ సప్లై ఎండిగా పనిచేస్తున్న వీరపాండియన్‌కు డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. రాహుల్‌పాండేకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా జిఎడిలో రిపోర్టు చేయాలని జీఓలో ప్రభుత్వం పేర్కొంది.

డీలిమిటేషన్, జమిలి వద్దేవద్దు

- తమిళనాడు అసెంబ్లీ తీర్మానం
- కేంద్రం తీరుపై స్టాలిన్ ఫైర్

చెన్నై : రాజ్యాంగ విరుద్ధంగా తెరపైకి తీసుకొచ్చిన 'ఒకే దేశం - ఒకే ఎన్నిక', దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గించేందుకు ఉద్దేశించిన 'నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్' ప్రక్రియలను తక్షణమే ఆపేయాలని తమిళనాడు ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు బుధవారం ప్రవేశపెట్టిన రెండు వేర్వేరు తీర్మానాలను రాష్ట్ర శాసనసభ ఆమోదించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మాట్లాడుతూ కేంద్రం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా జనాభా లెక్కలతో 2026లో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యం తగ్గిపోతుందని ఆయన చెప్పారు. జనాభా నియంత్రణ చర్యలను దక్షిణాది రాష్ట్రాలు అత్యంత చిత్తశుద్ధితో అమలు చేశాయని, అందుకు అవి శిక్షకు గురికాకూడదని తెలిపారు. ఇందుకు పరిష్కారంగా రాజ్యాంగాన్ని సవరించి 1971 జనాభా లెక్కల ఆధారంగా నిర్ణయించిన 'ప్రస్తుత నిష్పత్తి'నే పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు కొనసాగించాలన్నారు.

2026లో జరిగే పునర్విభజనను తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ రాష్ట్రాలకు 'తలపై వేలాడుతున్న కత్తి'గా అభివర్ణించిన స్టాలిన్.. ఈ పునర్విభజన ఆయా రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యాన్ని తగ్గిస్తుందని తెలిపారు. 'దీనిని మొగ్గలోనే తుంచేయాలి. తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాల నుంచి పార్లమెంటు స్థానాల సంఖ్యను తగ్గించడానికి ఈ పునర్విభజన ప్రక్రియ ఒక కుట్ర కూడా కావచ్చు' అని స్టాలిన్ తెలిపారు. తాజా జనగణన ఆధారంగా 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనతో జరిగే నష్టాలను ఉదాహరణలతో స్టాలిన్ వివరిస్తూ '1971లో తమిళనాడు, బీహార్ జనాభా ఒకే విధంగా ఉండడంతో వీటికి 39, 40 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం బీహార్ జనాభా తమిళనాడు కంటే 1.5 రెట్లు అధికంగా ఉంది. 2026 పునర్విభజన జరిగితే పార్లమెంటులో తమిళనాడు ప్రాతినిధ్యం అనేక ఉత్తరాది రాష్ట్రాల కంటే తక్కువగా ఉంటుంది' అని వివరించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన తమిళనాడు వంటి రాష్ట్రాలను బలహీనపరుస్తుందని అన్నారు. 'గత 50 ఏళ్లుగా ప్రజా ప్రయోజనాల కోసం వివిధ సామాజిక-ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను అమలు చేసిన తమిళనాడు వంటి రాష్ట్రాలకు శిక్ష విధించకుండా చూడాలని ఈ సభ కోరుతోంది' అని తీర్మానం పేర్కొంది. ఈ తీర్మానాన్ని పార్టీలకు అతీతంగా హాజరైన సభ్యులంతా ఆమోదించారు.

జమిలి రాజ్యాంగ విరుద్ధం

'ఒకే దేశం-ఒకే ఎన్నికలు' ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ రెండో తీర్మానాన్ని ఆమోదించారు. ఇలాంటి ప్రతిపాదన అమలు చేయడం 'అసాధ్యం' అని తీర్మానంలో పేర్కొన్నారు. స్వేచ్ఛ, నిష్పాక్షికమైన, స్వతంత్ర ఎన్నికలను పేర్కొన్న రాజ్యాంగం ప్రాథమిక సిద్ధాంతాలకు ఈ ప్రతిపాదన విరుద్ధమని విమర్శించారు. జమిలి ఎన్నికలు ఒకవేళ అమలు చేస్తే 'కేంద్రంలో ప్రభుత్వం పడిపోతే రాష్ట్ర ప్రభుత్వాలన్నింటినీ రద్దు చేస్తారా' అని స్టాలిన్ ఈ సందర్భంగా ప్రశ్నించారు. అదేవిధంగా కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పతనం చెందితే కేంద్రంలో అధికారంలో ఉన్నవారు తమకు తాముగా దిగిపోతారా? అని ప్రశ్నించారు.

కలుషిత నీటితోనే..

గుంటూరును వీడని 'డయేరియా' • 200 మందికిపైగా ఆస్పత్రిపాలు • ఇద్దరు మృతి

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగరాన్ని వణికిస్తున్న తాగునీటి కలుషిత సమస్యకు మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగంలో నెలకొన్న నిర్లక్ష్యమే కారణమని నిర్ధారణ అయినట్లు తెలిసింది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ ఆ దిశలోనే అధికారయంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం తాగునీరు కలుషితం కావడం వల్లే పెద్ద సంఖ్యలో ప్రజానీకం అస్వస్థతకు గురిఅయ్యారు. ఈ మేరకు ఫోరెన్సిన్ నివేదిక కూడా అధికారయంత్రాంగానికి అందినట్లు తెలిసింది. ఈ పరిస్తితి ఏర్పడటానికి నగరంలో తాగునీటి పైపు లైన్ల నిర్మాణంలో నెలకొన్న లోపాలే కారణమని అధికారుల తేల్చినట్లు సమాచారం. నగరంలోని అనేక ప్రాంతాల్లో పైపులైన్లు దెబ్బతిన్నాయి. ఈ విషయం గతంలోనే ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పటికీ స్పందించలేదు. ఇప్పుడు పరిస్థితి తీవ్రం కావడంతో హడావిడిగా అనేకచోట్ల పైపు లైన్లు మరమ్మత్తులు చేయడం, మార్చడం వంటి పనులు చేస్తున్నారు. నగరంలో ఈ సమస్య వచ్చిన ప్రతిసారీ వందల సంఖ్యలో ప్రజలు వాంతులు, విరోచనాలతో బాధపడుతూ ఆస్పత్రి పాలవుతున్నారు. డయేరియా మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇచ్చి చేతులు దులుపుకుంటోంది. తూతూమంత్రంగా మరమ్మతులు చేయడం, సమస్య తీవ్రంగా ఉన్నచోట పైపులైన్లు మార్చడం, ఆ తరువాత పట్టించుకోకపోవడం పరిపాటిగా మారింది. 2018 మార్చిలో తాగునీటి కాలుష్యం వల్ల 24 మంది మృతి చెందారు. వేలాది మంది అస్వస్థతకు గురయ్యారు. గత ఆరేళ్లలో పలు దఫాలుగా ఇలాంటి సమస్య వచ్చినా తీవ్రత తక్కువగా ఉండడం వల్ల స్వల్ప ఉపశమన చర్యలతో సరిపెట్టారు. తాజాగా ఈ నెల పదో తేదీ నుంచి గుంటూరులో మళ్లీ డయేరియా కేసులు నమోదయ్యాయి. గత ఐదు రోజుల్లో గుంటూరు ప్రభుత్వాస్పత్రి, అర్బన్ హెల్త్ సెంటర్లలో 200 మందికిపైగా చేరారు. డయేరియాతో ఇద్దరు మృతి చెందారు. మరొకరు వాంతులు, విరోచనాలతో చికిత్స పొందుతూ మరణించినా గుండెపోటుతో మృతి చెందారని అధికారులు చెబుతున్నారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో బుధవారం మధ్యాహ్నానికి 91 మంది చికిత్స పొందుతున్నారు. 15 మంది డిశ్చార్జి అయ్యారు. ఇంకా అనేకమంది ప్రయివేటు ఆస్పత్రులు, ఆర్‌ఎంపిల వద్ద చికిత్స పొందుతున్నారు. మురుగు కాల్వల పక్కనే తాగునీటి పైపు లైన్లు ఉండడం వల్ల పైపులు లీకైనప్పుడు వాటిల్లోకి మురుగు చేరి నీరు కలుషితం అవుతోందని అధికారులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో 204 కుళాయిలు మురుగు నీటిలోనే ఉన్నాయని గుర్తించారు. వీటిల్లో 170 కుళాయిలను తొలగించారు. శారదా కాలనీలోని పది లైన్లలో పాత పైపులైన్ల ద్వారా తాగునీరు సరఫరా అవుతోందని గుర్తించారు. మురుగునీటి కాల్వల పక్కనే ఉన్న తాగునీటి పైపు లైన్లు తొలగించే ప్రక్రియ కొనసాగుతోంది. నగరంలోని శారదా కాలనీ, శ్రీనగర్, బొంగరాల బీడు, సంగడిగుంట, లాంచెస్టర్ రోడ్డు, వేళంగణీనగర్, ఐపిడి కాలనీల్లోనే ఎక్కువగా ఈ సమస్యలు వెలుగుచూశాయి. 2013లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గుంటూరు కార్పొరేషన్‌కు రూ.460 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులతో రక్షిత నీటి పథకం మంజూరైంది. పనులు పూర్తయినా ఇంతవరకు నీటి సరఫరాలో తరచూ లీకేజీల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. 2019 నుంచి కొత్తపైపు లైన్ల ద్వారా నీటి సరఫరా జరుగుతున్నా కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ పాత పైపు లైన్లు కొనసాగుతున్నాయి. నగరపాలక ఇంజనీరింగ్ విభాగంలో నెలకొన్న అలసత్వం, పర్యవేక్షణ లోపం, అవినీతి వల్ల నగరంలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. 2018లో ఈ విభాగంలోని అధికారులందరినీ సస్పెండ్ చేసినా ఈ శాఖలో మాత్రం మార్పు రావడం లేదని పలువురు ఆక్షేపిస్తున్నారు.

మృతురాలి కుటుంబానికి రూ.5 లక్షల అందజేత

శారదాకాలనీలో డయేరియాతో మృతి చెందిన పద్మ కుటుంబ సభ్యులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని బుధవారం రూ.5 లక్షల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాగునీటి వల్ల అనారోగ్య కారణాలతో గుంటూరు ప్రభుత్వాస్పత్రికి వస్తున్న వారికి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. వాంతులు, విరోచనాలతో కూడిన అనారోగ్య సమస్యలకు కారణాలను అన్వేషిస్తున్నామని ఆమె తెలిపారు.



నవాజ్, బిలావల్ దోస్తీ

- ప్రధానిగా షెహబాజ్ !
- ప్రజాతీర్పు చోరీ : ఇమ్రాన్

ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు ఇమ్రాన్‌ఖాన్ వ్యతిరేకులంతా ఒక్కటయ్యారు. సైన్యం ప్రత్యక్ష, పరోక్ష ప్రమేయంతో నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్తాన్ ముస్లింలీగ్ (పిఎంఎల్-ఎన్), బిలావల్ భుట్టో జర్దారీ నేతృత్వంలోని పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ చేతులు కలిపాయి. ఈ రెండు పార్టీల మధ్య డీల్ కుదరడంతో నవాజ్ షరీఫ్ తన సోదరుడు మాజీ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను ప్రధాని పదవికి నామినేట్ చేస్తున్నట్లు ప్రకటించారు. తన కుమార్తె నవాజ్‌ను పంజాబ్ ప్రావిన్స్ ముఖ్యమంత్రిగా నామినేట్ చేశారు. ఈ మేరకు పార్టీ ప్రతినిధి మరియం ఔరంగజేబ్ ఎక్స్‌కు తెలిపారు. ఇమ్రాన్‌ఖాన్ నేతృత్వంలోని పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ) ప్రజా తీర్పును ఈ రెండు పార్టీలు దొంగిలించాయని విమర్శించింది. ఎన్నికల్లో పిటిఐ మద్దతునిచ్చిన ఇండిపెండెంట్ అభ్యర్థులు 93 మంది గెలిచి అతిపెద్ద గ్రూపుగా వున్నప్పటికీ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన సాధారణ మెజార్టీ మార్క్ 133కి చేరుకోలేకపోయింది. అటు పిఎంఎల్‌తో కానీ ఇటు పిపిపితో కానీ చేరేది లేదని పిటిఐ స్పష్టం చేసింది. పిఎంఎల్-ఎన్ కు 75 సీట్లు రాగా, పిటిఐకి చెందిన కొందరి ఇండిపెండెంట్లను తన వైపు తిప్పుకుని 80కి తన బలాన్ని పెంచుకుంది. 54 సీట్లతో మూడో స్థానంలో ఉన్న పిపిపితో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. అంశాల వారీ మద్దతు ఇచ్చేందుకు పిపిపి అంగీకరించింది. ఇమ్రాన్‌ను అధికారంలోకి రానీయకుండా ఎన్నికల ముందు, ఎన్నికల తరువాత అనేక అక్రమాలకు పాల్పడిన సైన్యం ఇప్పుడు పిఎంఎల్(ఎన్), పిపిపిలను ఒక దగ్గరకు చేర్చడంలో తెరవెనక పాత్ర పోషించినట్లు పరిశీలకులు పేర్కొంటున్నారు.

అన్నదాతలపై డ్రోన్లతో దాడి



- రెండో రోజూ రైతులపై కొనసాగిన నిర్బంధం
- తీవ్రంగా ఖండించిన సిపిఎం
- ఎంఎస్ స్వామినాథన్ కుమార్తె మధుర ఆవేదన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) చట్టం, తదితర సమస్యల పరిష్కారం కోసం 'చలో ఢిల్లీ' చేపట్టిన రైతులపై కేంద్రంలోని మోడీ సర్కార్, హర్యానాలోని బిజెపి ప్రభుత్వం రెండో రోజూ తమ కాఠిన్యాన్ని చాటుకున్నాయి. పెద్ద సంఖ్యలో భద్రత బలగాలను, పోలీసులను రంగంలోకి దాడులు చేయించాయి. ఢిల్లీలోకి అడుగుపెట్టనీవ్వకుండా అడ్డుకునేందుకు పోలీసులు బుధవారం ఉదయం కూడా లాఠీ ఛార్జీ చేయడంతో పాటు డ్రోన్ల ద్వారా భాష్పవాయు గోళాలు ప్రయోగించి కర్కశాన్ని ప్రదర్శించారు. రైతులపై జరిగిన దాడిని సిపిఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి తీవ్రంగా ఖండించారు. కేంద్రం ఇటీవల భారతరత్న ప్రకటించిన ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ కుమార్తె మధుర స్వామినాథన్ సైతం రైతులపై పోలీసుల దాడి పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలు నేరస్తులు కారని, దేశానికి అన్న ప్రదాతలన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆమె సూచించారు. సిఐటియు, అఖిల భారత కిసాన్ సభ, సంయుక్త కిసాన్ మోర్చా సహ పలు కార్మిక, ప్రజా సంఘాలు కూడా అన్నదాతలపై అణిచివేత చర్యలను ఖండించాయి.

రాజధాని సరిహద్దుల్లో ఉద్రిక్తత

అన్నదాతల 'చలో ఢిల్లీ' నిరసన ప్రదర్శనను అడ్డుకునేందుకు అడుగడుగునా భద్రతా ఏర్పాట్లు చేయడం, సెంట్రల్ ఢిల్లీతో హర్యానా సరిహద్దు పాయింట్ల వద్ద ఆంక్షలు విధించడంతో రాజధాని సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొంది. పంజాబ్-హర్యానా సరిహద్దులో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న రైతులపై పోలీసులు బుధవారం కూడా భాష్పవాయు గోళాలు ప్రయోగించారు. భారీ భద్రత, కాంక్రీట్ బారికేడ్లు ఉన్నప్పటికీ రైతులు తమ ఢిల్లీ చలో మార్చ్‌ను కొనసాగించడంతో శంభు ప్రాంతం వద్ద వందలాది ట్రాక్టర్లు బారులు తీరాయి. ఢిల్లీతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. డ్రోన్లతో టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగిస్తున్నారు. అయితే రైతులు గాలిపటాలతో వాటికి చెక్ పెడుతున్నారు. గాలిపటాలు ఎగురవేసి డ్రోన్లను అడ్డుకుంటున్నారు. ఈ వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. టియర్ గ్యాస్ ప్రభావాన్ని తగ్గించుకునేందుకు మిగతా 7లో

రాజస్థాన్ నుండి రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ వేస్తున్న సోనియాగాంధీ

రాజస్థాన్ నుంచి రాజ్యసభకు సోనియా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజస్థాన్ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ (పిసిసి) సోనియా గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అగ్రనేతలు రాహుల్, ప్రియాంక, రాజస్థాన్ మాజీ సిఎం అశోక్ గెహ్లాట్ పాల్గొన్నారు. కాగా దేశంలోని ఏడు రాష్ట్రాల నుంచి కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థుల్ని ప్రకటించింది. రాజస్థాన్ నుంచి సోనియా, బీహార్ నుంచి అఖిలేష్ ప్రసాద్ సింగ్, హిమాచల్ ప్రదేశ్ నుంచి అభిషేక్ మను సింఘ్వి, మహారాష్ట్ర నుంచి చంద్రకాంత్ హండేరే పేర్లను ఆ పార్టీ ప్రకటించింది.

మే 13 నుంచి ఇఎపిసెట్

- ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల

ANDHRA PRADESH STATE COUNCIL OF HIGHER EDUCATION
APSCHE
జిజ్ఞాస కార్యవాహిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఉన్నత విద్యకు సంబంధించి యూనివర్సిటీలు నిర్వహించే ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను బుధవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. రానున్న విద్యా సంవత్సరం 2024-25లో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ, లాసెట్, ఎడ్‌సెట్, ఐసెట్ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఎంట్రన్స్ ఎగ్జామ్ తేదీలను యూనివర్సిటీల వారీ ప్రకటించింది. ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఇఎపిసెట్‌ను మే 13 నుంచి 19 వరకు నిర్వహించాలని నిర్ణయించింది. ఎపి ఇఎపిసెట్‌ను కాకినాడ జెఎన్‌టియు నిర్వహిస్తుంది. అలాగే ఇసెట్‌ను మే 8న జెఎన్‌టియు అనంతపురం, మే 6న ఐసెట్‌ను అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, మే 29 నుంచి 31 వరకు పిజి ఇసెట్‌ను తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, జూన్ 8న ఎడ్‌సెట్‌ను విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ, జూన్ 9న గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లాసెట్‌ను, జూన్ 3 నుంచి 7 వరకు పిజిసెట్‌ను విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ, ఎడిసెట్ (ఆర్ట్ అండ్ డిజైన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్)ను జూన్ 13న కడపలోని వైఎస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీలు ప్రవేశపరీక్షలు నిర్వహిస్తాయి. పిఇసెట్‌ను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నిర్వహిస్తుందని, ప్రవేశపరీక్ష తేదీని మళ్లీ ప్రకటిస్తామని ఉన్నత విద్యామండలి పేర్కొంది.

1 లోక్‌సభ, 9 అసెంబ్లీ స్థానాల్లో సిపిఎం పోటీ

తొలి విడతలో ఖరారు చేసిన రాష్ట్ర కమిటీ

- బిజెపిని, ఆ పార్టీ పల్లకిమోసే టిడిపి - జనసేన, వైసిపిలను ఓడించాలి
- వామపక్ష, లౌకికశక్తులను గెలిపించాలి
- రాజధానిపై కొత్త వివాదంతో తెలుగు ప్రజల మధ్య చిచ్చు : వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

త్వరలో జరగనున్న ఎన్నికల్లో రాష్ట్రంలో పోటీచేసే స్థానాలపై సిపిఎం దృష్టి సారించింది. తొలివిడతగా ఒక లోక్‌సభ, తొమ్మిది అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. బుధవారం విశాఖలోని ఎన్‌పిఆర్ భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడులతో కలిసి ఈ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ నెల 5, 6 తేదీల్లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశాల్లో ఈ మేరకు పలు నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 అసెంబ్లీ, మూడు పార్లమెంటు స్థానాలను పోటీకి రాష్ట్ర కమిటీ గుర్తించినట్లు తెలిపారు. వాటిలో తొలివిడతగా ఒక పార్లమెంటు, 9 అసెంబ్లీ స్థానాల్లో పోటీకి అభ్యర్థులను ఖరారు చేసినట్లు ఆయన తెలిపారు. బిజెపి, వైసిపి, టిడిపి, జనసేన పార్టీలకు వ్యతిరేకంగా కలిసి వచ్చే వారితో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేసేందుకు తమకు అభ్యంతరం లేదన్నారు. ఇతరులు కలిసి వచ్చేదాన్నిబట్టి సీట్ల సర్దుబాటు, ఎంపిక ఉంటుందని అన్నారు. పోటీ చేసే స్థానాలపై తుది నిర్ణయం అప్పుడు ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్రానికి అన్ని విధాల ద్రోహం చేసిన బిజెపిని, ఆ పార్టీ పల్లకి మోస్తున్న టిడిపి-జనసేన, నిరంకుశ వైసిపిలను ఓడించాలని ప్రజలకు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సిపిఎంకు మద్దతిచ్చే వామపక్ష, లౌకికశక్తులను గెలిపించాలని కోరారు. బిజెపితో ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగానీ జతకట్టే పై మూడు పార్టీల్లో ఎవరికి ఓటేసినా బిజెపికి వేసినట్టేనన్నారు. దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల ఏ ముఖ్యమంత్రి కూడా ప్రధాని మోడీని జగన్ కలిసినన్నిసార్లు కలవలేదని వివరించారు. నిత్యం జగన్ ఢిల్లీకి వెళ్తూ మోడీ సూచనలను పాటిస్తూ ప్రజా వ్యతిరేకంగా పాలిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో నవరత్నాల కింద రూ.లక్షల కోట్లు ఇచ్చామని చెప్పే జగన్... రాష్ట్ర ప్రజలపై చెత్త, ఆస్తి, విద్యుత్ పన్నుల భారం ఎన్ని లక్షల కోట్లు వేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

రహస్య ఒప్పందాన్ని టిడిపి బయటపెట్టాలి

టిడిపి-జనసేన ఎన్‌డిఎ పల్లకీని మోస్తున్నాయని, జనసేన ఇప్పటికే ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉందని చెప్పారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను చంద్రబాబు ఇటీవల కలిసి రహస్య ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో బిజెపితో పొత్తు విషయం బహిరంగంగా ప్రకటించే అవకాశం ఉందని, చంద్రబాబుకు ధైర్యముంటే ఒప్పందం వివరాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు టిడిపి వ్యతిరేకమని చెబుతున్నారని, అదే సమయంలో ఉక్కు పరిశ్రమను అమ్మితే కొంటామని లోకేష్ మిగతా 7లో

ఎన్నికల విధులకు వాలంటీర్లు వద్దు

- ఇసి ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎన్నికల విధులకు వాలంటీర్లను ఖచ్చితంగా దూరం పెట్టాలని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఈ మేరకు జిల్లాల కలెక్టర్లను ఆదేశిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎటువంటి పరిస్థితుల్లోనూ వాలంటీర్లకు ఎన్నికల విధులను అప్పగించకూడదని ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది. అభ్యర్థులకు పోలింగ్ ఏజెంట్లుగా కూడా వాలంటీర్లను అనుమతించవద్దని ఆదేశించింది. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఎన్నికల సమయంలో ఏ విధులు నిర్వర్తించాలన్న అంశంపై కూడా స్పష్టత ఇచ్చింది. వారికి ముఖ్యమైన ఎన్నికల పనులు కేటాయించకూడదని, ఓటు వేసిన వారికి సిరా గుర్తు పెట్టడం వంటి విధులను మాత్రమే కేటాయించాలని పేర్కొంది. ఒక పోలింగ్ బూత్‌కు సంబంధించిన ఎన్నికల బృందంతో ఒకరికి మించి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఉండకూడదని తెలిపింది. . బిఎల్‌ఓలుగా పనిచేసిన సిబ్బందిని పోలింగ్ విధుల్లోకి తీసుకోవద్దని, వారికి పోలింగ్ రోజు ఇతర పనులు అప్పగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కూడా ఇసి సూచించింది.

టిడ్కో ఇళ్ల పంపిణీలో దగా

- భారీగా తరలొచ్చిన జనం... నిరాశతో వెనక్కి

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

టిడ్కో ఇళ్ల పంపిణీలో దగా పట్ల లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక లబ్ధిదారుడు తనకు ప్రభుత్వం ఇచ్చిన పట్టాను చింపివేసి నిరసన తెలిపారు. నెల్లూరు నగరం పరిధిలో ఆరు చోట్ల రూ.900 కోట్లతో 15,552 టిడ్కో ఇళ్లను నిర్మించారు. టిడిపి ప్రభుత్వ హయాంలోనే ఈ ఇళ్లు దాదాపు 80 శాతం పూర్తయ్యాయి. అప్పట్లోనే కొందరి లబ్ధిదారులకు ఇంటి తాళాలను అధికారులు అందజేశారు. ఆ తర్వాత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ ఇళ్లను తమకు అప్పగించాలని లబ్ధిదారులు గత నాలుగన్నర సంవత్సరాల నుంచి కోరుతున్నారు. లబ్ధిదారులకు మద్దతుగా ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలు చేపట్టాయి. అయినా, ప్రభుత్వం స్పందించలేదు. ఎన్నికల సమీపిస్తుండడంతో పనులు పూర్తి చేయకుండానే టిడ్కో గృహాల పంపిణీని తూతూమంత్రంగా బుధవారం చేపట్టారు. నెల్లూరు నగరంలోని ఆరు ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులను అల్లీపురం టిడ్కో ఇళ్ల వద్దకు అధికారుల, వైసిపి నాయకులు రప్పించారు. ఇంటి పట్టాలతోపాటు తాళాలూ అందిస్తారనే నమ్మకంతో వేలాది మంది లబ్ధిదారులు ఉదయం ఎనిమిది గంటలకే తరలివచ్చారు. మంత్రులు ఆదిమూలం సురేష్, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సుదీర్ఘ ఉపన్యాసం తరువాత ఇద్దరు, ముగ్గురికి మాత్రమే పట్టాలిచ్చి, తాళాలు అందించి ఫొటోలు తీయించుకొని అక్కడి నుంచి మంత్రులు వెళ్లిపోయారు. మిగిలిన వారికి పట్టాలు ఇవ్వలేదు. గంటల కొద్దీ నిరీక్షించిన పట్టాలు ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఇళ్లు నిర్మిస్తే, వాటి పంపిణీలో తీవ్ర జాప్యం చేస్తూ వచ్చారని, ఇప్పుడు పిలిచి పట్టాలు ఇవ్వకుండా మాటలు చెబుతున్నారని, పేదలను ఓట్లకు మాత్రమే వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసి నిరాశగా వెనుదిరిగారు.

వేదికపై టిడ్కో ఇంటి పట్టాను చించేస్తున్న లబ్ధిదారుడు

సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలి

- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మున్సిపల్ కార్మికులకు సమ్మెకాలపు వేతనాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కోరింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీలక్ష్మిని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు కలిసి వినతిపత్రం అందజేశారు. క్లీన్ ఎన్విరాన్‌మెంట్ వర్కర్స్, నాన్ పిహెచ్ వర్కర్స్‌తో పాటు కోవిడ్ సమయంలో తీసుకున్న వారందరికీ వేతనాలు చెల్లించాలని కోరారు. రూ.21 వేలు, రూ.24 వేలు వేతనాలతోపాటు రిటైర్మెంటు బెనిఫిట్స్ చెల్లించాలని కోరారు. ఇంజినీరింగు కార్మికులకు రూ.1,8500 వేతనాన్ని చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కార్మికులకు సమ్మెకాలపు వేతనాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని శ్రీలక్ష్మి హామీ ఇచ్చారు. సమ్మె సందర్భంగా ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలపై జిఓలు విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

- మంత్రి అమర్‌నాథ్

అమరావతి బ్యూరో: రాష్ట్రంలో కొత్తగా పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. సుమారు రూ.4 వేల 178 కోట్లతో ఏర్పాటు చేస్తున్న బిర్లా గ్రూప్, రిలయన్స్ ఎనర్జీ, హెల్లా ఇన్‌ఫ్రా, వెసువియస్ ఇండియా లిమిటెడ్, ఎపిఐఐసి, ఎపి ఎంఎస్‌ఎంఇ కార్పొరేషన్‌లకు సంబంధించిన 8 ప్రాజెక్టులను సచివాలయం నుంచి బుధవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఎంపిఎంఎస్‌ఎంఇ వన్ పేరిట ఏర్పాటు చేసిన ప్రత్యేక వెబ్‌సైట్‌ను కూడా మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత మూడేళ్లలో దేశంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందన్నారు. సుమారు రూ.20 వేలకోట్లతో నాలుగు ప్రధాన పోర్టులు నిర్మించేందుకు సిద్ధం చేశామన్నారు. రామాయపట్నం పోర్టు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందన్నారు. 10 ఫిషింగ్ హార్బర్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 26 జిల్లాల్లో 50కు పైగా పారిశ్రామిక క్లస్టర్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పరిశ్రమలశాఖ కార్యదర్శి యువరాజ్, ఎపిఐఐసి ఎమ్‌డి ప్రవీణ్‌కుమార్, పరిశ్రమలశాఖ కమిషనరు సిహెచ్ రాజేశ్వరరెడ్డి, సిఇఒ ఎపి ఎంఎస్‌ఎంఇ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సేదు మాధవన్ పాల్గొన్నారు.

చిరస్మరణీయ నేత సంజీవయ్య : పవన్‌కల్యాణ్

అమరావతి బ్యూరో : ప్రతిఒక్కరూ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గురించి తెలుసుకోవాలని, చరిత్రలో ఆయన చిరస్మరణీయ నాయకుడని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. బుధవారం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయన అంజలి ఘటించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. పేదలకు భూములు పంపిణీ, వృద్ధాప్య పింఛన్లు, కార్మికులకు బోనస్ వంటివి ప్రవేశపెట్టి పేదల పక్షపాతిగా నిలిచారని పవన్ కొనియాడారు.

వైసిపి రాజ్యసభ అభ్యర్థుల రెండో సెట్ నామినేషన్లు

- టిడిపి బరిలో లేకపోవడంతో ఏకగ్రీవమయ్యే అవకాశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి అభ్యర్థులు ముగ్గురు మరోసెట్ నామినేషన్లు బుధవారం దాఖలు చేశారు. రాష్ట్రంలోని మూడు రాజ్యసభ స్థానాలకు జరుగుతున్న ఎన్నికలు ఏకగ్రీవం దిశగా సాగుతున్నాయి. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బుధవారం పార్టీ ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలో రాజ్యసభకు పోటీ పెట్టడం లేదని ప్రకటించడంతో వైసిపి తరపున నామినేషన్ వేసిన వైవి సుబ్బారెడ్డి, మేడా రఘునాథ్‌రెడ్డి, గొల్ల బాబూరావు ఏకగ్రీవం అయ్యే అవకాశం వుంది. నామినేషన్ల దాఖలుకు గురువారమే చివరిరోజు. గడువు ముగిశాక వైసిపికి చెందిన ముగ్గురి అభ్యర్థుల నామినేషన్ల స్క్రూటిని తర్వాత ఏకగ్రీవమైనట్లు ప్రకటించే అవకాశం వుంది.

చేనేత...అధోగతి..!

ఐదేళ్లలో రూ.8 కోట్లకుపైగా తగ్గిన ఉత్పత్తి • రాయితీలు, ప్రోత్సాహకాలు నిలిపివేతే కారణం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

'చేనేత వృత్తి రక్షణకు అవసరమైన రాయితీలను ప్రభుత్వం నిలిపివేయడం సమస్యగా మారింది. ప్రభుత్వ ప్రోత్సాహం కొరవడడంతో చేనేత వస్త్రాలు నేతన్నలకు భారంగా మారాయి. దీని ప్రభావంతో వస్త్ర విక్రయాలు మందగించి ఉత్పత్తులు క్రమక్రమంగా క్షీణించిపోతున్నాయి. కృష్ణా జిల్లాలో ఐదేళ్ల ఉత్పత్తులను పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లం అవుతుంది. చేనేత కార్మికులకు చెల్లించే మజూరీ రోజువారీ కుటుంబ పోషణకు చాలక వారు ఇతర వృత్తులలోకి మళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం 'నేతన్న నేస్తం' పథకాన్ని ప్రవేశపెట్టింది. సొంత మగ్గాలపై నేత నేసే నేతన్నలకు ఒక్కొక్కరికి నెలకు రూ.2 వేల చొప్పున ఏడాదికి రూ.24 వేలు అందిస్తోంది. అయితే చేనేత వృత్తి సంరక్షణకు గతంలో ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలను నిలిపివేసింది. వస్త్ర ఉత్పత్తులకు అవసరమైన ముడి నూలుపై ఉన్న 40 శాతం సబ్సిడీని, పండుగల సమయంలో వస్త్ర ఉత్పత్తుల విక్రయాలను ప్రోత్సహించేందుకు ఇచ్చే 30 శాతం రాయితీని నిలిపివేసింది. దీంతో 2019లో రూ.1,000 విలువ కలిగిన చేనేత వస్త్రాల ధర తాజాగా రూ.1300కు చేరింది. ఇది మార్కెట్‌పై ప్రభావం చూపింది. వస్త్ర విక్రయాలు మందగించాయి. గతంలో నెలకు లక్ష రూపాయల వరకు విక్రయించే అతిపెద్ద సొసైటీల్లోనూ రూ.65 వేల నుంచి రూ.70 వేలకు అమ్మకాలు పడిపోయాయి. 2019-20 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని 37 సొసైటీల్లో 21 లక్షల 41 వేల మీటర్ల వరకు వస్త్రాల ఉత్పత్తి జరిగితే, గత ఆర్థిక సంవత్సరంలో 15 లక్షల 40 వేల మీటర్లకు ఉత్పత్తి తగ్గింది. ఆరు లక్షల మీటర్లకుపైగా ఉత్పత్తి తగ్గిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ వరకు గడిచిన తొమ్మిది నెలల కాలంలో జరిగిన ఉత్పత్తిలోనూ ఎటువంటి పురోగతీ కనిపించలేదు.

చేనేత కార్మికుల ఆదాయాలపై ప్రభావం

గతంలో పూర్తి స్థాయిలో సొసైటీలకు ఆర్డర్లు వచ్చినప్పుడు ఒక్కో కార్మికుడికి రోజుకు సగటున రూ.500 నుంచి రూ.600 వరకు మజూరీ వచ్చేది. ఆర్డర్లు మందగించడంతో వారి ఆదాయం రోజుకు రూ.300కు తగ్గిపోయింది. ఈ క్రమంలోనే నేత కార్మికుల్లో అత్యధికులు ఇతర వృత్తులకు మళ్లిపోతున్నారు. కలంకారీకి ప్రసిద్ధి చెందిన పెడనలో ఒకప్పుడు 7,100 ఉన్న మగ్గాలు క్రమేణా 1,500కు తగ్గాయి. పెడన, గూడూరు ప్రాంతాలకు చెందిన నేత కార్మికులు ఎక్కువ మంది మచిలీపట్నంలో నిర్మాణ పనుల్లో, హోటళ్లలో సప్లయిర్లుగా చేరిపోయారు.

ఆర్థిక సంవత్సరం	వస్త్ర ఉత్పత్తి (మీటర్లలో)	వస్త్ర విలువ
2019-20	21.41 లక్షలు	రూ.35.04 కోట్లు
2020-21	19.46 లక్షలు	రూ.27.41 కోట్లు
2021-22	16.28 లక్షలు	రూ.26.14 కోట్లు
2022-23	15.40 లక్షలు	రూ.27.16 కోట్లు
2023-24(9 నెలలు)	14.77 లక్షలు	రూ.25.87 కోట్లు

రాయితీలను పునరుద్ధరించి, జిఎస్‌టి తొలగించాలి
సజ్జా నాగేశ్వరరావు, ఎపి చేనేత కార్మిక సంఘం పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు

చేనేతకు గతంలో ఇచ్చే రాయితీలను ప్రభుత్వాలు నిలిపివేశాయి. చౌకగా దొరికే పవర్‌లూమ్ వస్త్రాలతో పోటీ పడడం కష్టంగా మారింది. పండగల రిబేటు, నూలు రాయితీలు పునరుద్ధరించడంతోపాటు చేనేత తయారీకి అవసరమైన నూలుపై విధించిన 5 శాతం జిఎస్‌టి, రంగులు, రసాయనాలపై విధించిన 18 శాతం జిఎస్‌టి, కార్మికుల మజూరీపై విధించిన 5 శాతం జిఎస్‌టిని రద్దు చేయాలి. అప్పుడే పవర్‌లూమ్ వస్త్రాల పోటీని తట్టుకుని చేనేత మనగలుగుతుంది.

రైతులపై పోలీసుల దాడి గర్హనీయం

- రేపటి గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెకు మద్దతు
- సిపిఎం రాష్ట్ర కమిటీ ప్రకటన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రెండేళ్ల క్రితం మోడీ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలు అమలు చేయాలని 200 రైతు సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న చలో ఢిల్లీ మార్చ్‌పై పోలీసులు లాఠీచార్జీ చేసి, రబ్బరు బుల్లెట్స్, టియర్‌గ్యాస్ ప్రయోగించడాన్ని సిపిఎం రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించలేని కేంద్ర బిజెపి ప్రభుత్వం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై సాయుధ భద్రతా బలగాలతో దాడికి పూనుకోవడం గర్హనీయమని ఆయన పేర్కొన్నారు. కనీస మద్దతుధర కల్పిస్తామని 2014 ఎన్నికల మానిఫెస్టోలో ప్రకటించిన బిజెపి వాగ్దానం 10 ఏళ్ల తరువాత కూడా అమలు చేయకపోవడం రైతులను మోసగించడం కాదా అని ప్రశ్నించారు. ఢిల్లీ రైతు ఉద్యమ సందర్భంగా గిట్టుబాటు ధరల చట్టం చేస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం మాట తప్పిందని పేర్కొన్నారు. అదే సమయంలో కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. విశాఖఉక్కు, ఇతర ప్రభుత్వ రంగ పరిశ్రమలు, బ్యాంకులను ప్రైవేటీకరిస్తూ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతోందని విమర్శించారు. బిజెపి విధానాలతో దేశవ్యాప్తంగా 1.5లక్షల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు. నిరంకుశ, అప్రజాస్వామిక, మతతత్వ, ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధిచెప్పేందుకు దేశవ్యాప్తంగా శుక్రవారం (16వ తేది)చేపట్టిన పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌కు సిపిఎం సంపూర్ణ మద్దతును తెలుపుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామిక వాదులు, మేధావులు కూడా బిజెపి విధానాలను నిరసించాలని, 16న జరగనున్న ఆందోళనలకు మద్దతివ్వాలని కోరారు.

మాతా, శిశు సంరక్షణలో రాష్ట్రం ముందంజ : నివాస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మాతా, శిశు సంరక్షణలో రాష్ట్రం మెరుగైన ఫలితాల్ని సాధించిందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు జె నివాస్ తెలిపారు. విజయవాడలోని మురళీఫార్చ్యూన్‌లో బుధవారం ఎపి నేషనల్ హెల్త్ మిషన్, నూరా హెల్త్ సంయుక్తంగా 'కేర్ కంపెనీయన్ ప్రోగ్రామ్' పేరిట నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని నివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణలో మౌలిక వసతుల కల్పన, సమగ్ర శిక్షణ విషయంలో ఎపి ముందంజలో ఉందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా ఆరోగ్య పరిరక్షణపై సమాజంలో అవగాహన కల్పనలో ఎన్‌సిడి ఫ్లిప్ చార్టుల ప్రాముఖ్యతను ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హెల్త్ మిషన్ స్టేట్ ప్రోగ్రామ్ మేనేజరు దుప్పాల వెంకట రవికిరణ్, నూరా హెల్త్ మెడికల్ డైరెక్టరు సుదీప్, అసోసియేట్ డైరెక్టరు తన్మయ్, ట్రైనింగ్ లీడ్ పుష్పలత పాల్గొన్నారు.

బకాయిల కోసం పోరు

- నల్లబ్యాడ్జీలతో నిరసన
- 30 శాతం ఐఆర్ తక్షణమే చెల్లించాలి
- రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల నిరసనలు

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉద్యోగ,ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - యంత్రాంగం

30 శాతం ఫిట్‌మెంట్‌తో 12వ పిఆర్‌సి ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డిఎ బకాయిలు చెల్లించాలని, జిపిఎస్, సిపిఎస్ రద్దుచేసి ఒపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జెఎసి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. రూ.20వేల కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని నినాదాలు చేశారు. టీచర్ల అప్రెంటిస్ విధానం రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

కడపలో ఎపి జెఎసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ హృదయరాజు మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా 30 శాతం ఐఆర్ ప్రకటించాలని, ప్రభుత్వ లెక్కల ప్రకారమే రూ.20 వేల కోట్ల ఆర్థిక బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 25న జిల్లా స్థాయిల్లో ర్యాలీలు, ధర్నాలు పెద్ద ఎత్తున చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులను కోరారు. అప్పటికీ ప్రభుత్వం దిగిరాకపోతే 27న రాష్ట్ర వ్యాప్తంగా విజయవాడ కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. బద్వేలులో నిరసన తెలిపారు. ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సి.రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం జిల్లా జెఎసి చైర్మన్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి నాగలక్ష్మికి వినతిపత్రాన్ని అందజేశారు. కృష్ణాజిల్లా గన్నవరం, చల్లపల్లి మండలాల్లో నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. చిత్తూరులోని చంద్రగిరి, రామచంద్రపురం తహశీల్దార్ కార్యాలయాల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న రెండు కొత్త డిఎలు తక్షణమే విడుదల చేయాలని, టీచర్ల అప్రెంటిస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

విజయనగరం జిల్లాలోని భోగాపురం, నెల్లిమర్ల, బొబ్బిలిలో నిరసన తెలిపారు. బొబ్బిలిలో ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశారు. విశాఖ కలెక్టరేట్ వద్ద ప్రభుత్వ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. భీమిలిలోనూ నిరసన తెలిపి ఆర్‌డిఒకు, తహశీల్దార్‌కు వినతిపత్రాలు సమర్పించారు. అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లోనూ నిరసనలు కొనసాగాయి. కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు, డోన్, ఆళ్లగడ్డలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు నిరసన తెలిపారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో మున్సిపల్, మండల కేంద్రాల్లో జెఎసి నేతలు తహశీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు.

బాలోత్సవంలో దేశభక్తి గీతానికి ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

ముగిసిన 'అనంత' బాలోత్సవం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న 'అనంత బాలోత్సవం' బుధవారంతో ముగిసింది. మూడు రోజులపాటు ఉత్సాహ భరితవాతారణం, పిల్లలు ప్రదర్శనల నడుమ ఆద్యంతం బాలోత్సవం పండుగ వాతావరణాన్ని తెచ్చింది. ఈ నెల 12న ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో జిల్లాలోని సుమారు 150 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. అకడమిక్, కల్చరర్ కలిపి 62 విభాగాల్లో జరిగిన ఈ పోటీల్లో సుమారు ఆరు వేల మంది విద్యార్థులు భాగస్వామ్యులయ్యాయి. పిల్లల ఆట, పాటల పోటీలు ఎంతో సంబరంగా జరిగాయి. ఆఖరి రోజు ముగింపు కార్యక్రమానికి బిసి వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కొఠారి కుష్బు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మట్లాడారు. ఆటవిడపు లేకుండా ఉంటున్న పిల్లలకు ఈ బాలోత్సవాలు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయని తెలిపారు. పిల్లలోని సృజనాత్మకతతోపాటు, వారిలోని ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మూడు రోజులపాటు జరిగిన సంబరాల్లో ఎక్కడా ఎటువంటి అవాంతరాలు లేకుండా ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించడం పట్ల బాలోత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ అధ్యక్షులు షమీమ్ షఫివుల్లా, కార్యదర్శి సావిత్రి, కోశాధికారి జిలాన్, సభ్యులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీం గైడ్‌లైన్స్‌కు లోబడే యాడ్స్

- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి

వైసిపి రాజకీయ ప్రయోజనాలను ప్రోత్సహించేలా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసి రాష్ట్ర ప్రభుత్వం వివిధ మార్గాల్లో ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) జారీ చేస్తోందన్న పిల్‌పై హైకోర్టు స్పందించింది. ఇకపై జారీ చేసే ప్రకటనలు సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌కు లోబడి ఉండాలంది. వ్యక్తిగత హోదాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి, కాగ్, సమాచార పౌర సంబంధాలశాఖ కమిషనరు, వైసిపి ప్రధాన కార్యదర్శి, జగతి పబ్లికేషన్స్ ఎమ్‌డి, ఇందిరా టెలివిజన్ లిమిటెడ్ ఎమ్‌డి, విశాఖలోని సిబిఐ ఎస్‌పి, ఢిల్లీలోని సిసిఆర్ జిఎ (ప్రభుత్వ ప్రకటనల్లో కంటెంట్ రెగ్యులేషన్ కమిటీ) సభ్యకార్యదర్శికి నోటీసులు జారీ చేసింది. విచారణను మార్చి 6కు వాయిదా వేస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్, జస్టిస్ ఆర్ రఘునందన్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. 'కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని రాష్ట్ర సర్కారు 2019 జూన్ నుంచి భారీగా యాడ్స్ ఇస్తోంది. ఇది సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధమని పేర్కొంటూ బాపట్ల జిల్లా పర్చూరు మండలం అన్నంబొట్లవారిపాలెం గ్రామస్తుడు చెన్నుపాటి సింగయ్య పిల్ దాఖలు చేశారు. ప్రభుత్వం చేసిన ఖర్చును వైసిపి నుంచి రాబట్టేలా ఉత్తర్వులివ్వాలని కోరారు.

పాడేరు ఐటిడిఎ ఎదుట రిలే దీక్షలు చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు

ఆశా వర్కర్లుగా మార్పు చేయాలి

- సిహెచ్‌డబ్ల్యూల రిలే దీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి- యంత్రాంగం

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు (సిహెచ్‌డబ్ల్యులు) బుధవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. తమను ఆశా వర్కర్లుగా మార్పు చేయాలని, రూ.పది వేలు వేతనం ఇవ్వాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం, సీతంపేట ఐటిడిఎల వద్ద ఎపి కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు ఆధ్వర్యాన) ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లు నిర్వహిస్తున్న విధుల వంటివే తామూ నిర్వహిస్తామని తెలిపారు. తమకు రూ.4 వేల మాత్రమే వేతనం ఇస్తున్నారని, ఈ మొత్తం ఏ మాత్రమూ చాలక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు యూనిఫారం, సెల్‌ఫోన్లు, మెడికల్ కిట్లు ఇవ్వాలని, బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై గతంలో అనేకమార్లు అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే దశల వారీగా ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 19న ఐటిడిఎను ముట్టడిస్తామని హెచ్చరించారు. సీతంపేటలో దీక్షా శిబిరాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు, పార్వతీపురంలో సిఐటియు నాయకులు గొర్లె వెంకటరమణ ప్రారంభించారు. పాడేరులో సిహెచ్‌డబ్ల్యులను ఉద్దేశించి సిఐటియు అల్లూరి జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందరరావు ప్రసంగించారు.

విద్యుత్ భారాలు లేవనడం భారీ ఊరట కాదు భారీ మోసం

- సిపిఎం రాష్ట్ర కమిటీ ప్రకటన
- విద్యుత్ భారాలపై ఇఆర్‌సి ఛైర్మన్ ప్రకటన సరికాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

2024- 25 సంవత్సరంలో రైల్వేలకు తప్ప ఇతర రంగాలకు అదనపు భారాలు లేవని విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మన్ జస్టిస్ నాగార్జున రెడ్డి చేసిన ప్రకటన వాస్తవ విరుద్ధమైందని సిపిఎం రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు. గత నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వం దొడ్డిదారిన వేలాది కోట్ల రూపాయలు విద్యుత్ భారాలను ప్రజలపై మోపిందని విమర్శించారు. ప్రత్యక్షంగా చార్జీల పెంపుతో పాటు సర్దుబాటు, ట్రూఅప్ చార్జీలు, డెవలప్‌మెంట్ చార్జీలు, శ్లాబుల మార్పిడి, అదనపు కస్టమర్ డిపాజిట్లు, విద్యుత్ సుంకం లాంటి వాటితో ప్రజల నెత్తిన భారాలు వేశారని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికీ ఆ విద్యుత్ భారాలు కొనసాగుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే స్మార్ట్‌మీటర్ల పేరుతో అదనపు భారం మోపుతోందని విమర్శించారు. ప్రతినెల యూనిట్‌కు 40పైసలు చొప్పున సర్దుబాటు చార్జీల వసూళ్లు కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్రంలో రూ 7,200 కోట్ల సర్దుబాటు చార్జీల భారం వేయటానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారని తెలిపారు. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల పేరుతో ఒక్కొక్క మీటర్‌కు రూ 13వేలను గృహ, ఇతర వినియోగదారుల నుండి వసూలు చేయడానికి రంగం సిద్ధమైందని పేర్కొన్నారు. అలాగే నివాసేతర వినియోగదారుల నుండి విద్యుత్ సుంకం యూనిట్‌కు 6 పైసల నుండి 100 పైసలు వరకు పెంచారని, దీనిని న్యాయస్థానాలు కొట్టి వేయటంతో చట్ట సవరణ చేసి ఈ భారానికి చట్టబద్ధత కల్పించారని విమర్శించారు. కనీసం అప్పటినుండి అయినా ఈ సర్దుబాటు చార్జీలు, ఇతర భారాలను నిలిపి వేసేందుకు విద్యుత్ నియంత్రణ మండలి ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఎన్నికలకు ముందు ఈ వాస్తవాలను కప్పిపుచ్చి భారాలు లేవని నియంత్రణ మండలి ఛైర్మన్ ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సర్దుబాటు చార్జీలతో పాటు ఇతర భారాలన్నింటిని రద్దు చేయాలని, స్మార్ట్‌మీటర్లు పెట్టడం ఆపాలని డిమాండ్ చేశారు.

ఉమ్మడి రాజధానిపై.. వైవి సుబ్బారెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించారు

- విభజన చట్టంలోని ప్రతి హామీనీ నెరవేర్చాలనేదే వైసిపి అజెండా : బొత్స

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ఉమ్మడి రాజధాని విషయమై వైవి సుబ్బారెడ్డి వ్యాఖ్యల్ని మీడియా వక్రీకరించిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. విశాఖలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 'సుబ్బారెడ్డి మాటలపై ప్రతిపక్షం విమర్శిస్తే దాన్ని ఖచ్చితంగా నేను ఖండిస్తాను. ఎవరైనా ఇంకా ఉమ్మడి రాజధాని హైదరాబాద్ అని ఎందుకంటారు..?. వైవి మాటల్ని నూటికి నూరుశాతం వక్రీకరించి ప్రచారం చేస్తున్నారు. ఈ రోజు ఉదయమే ఆయనతో నేనూ మాట్లాడాను' అని చెప్పారు. విభజన చట్టంలోని ప్రతి అంశాన్నీ మేం సాధించాల్సి ఉందని మాత్రమే సుబ్బారెడ్డి చెప్పారన్నారు. విభజన హామీలను నెరవేర్చాలన్నదే తమ పార్టీ అజెండాగా ఉందని చెప్పారు. చంద్రబాబుతో పాటు అతని మిత్రపక్షాలకూ ఆంధ్రప్రదేశ్‌లో ఇల్లూ వాకిళ్లూ లేవన్నారు. గతంలో ఇక్కడ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుకైనా, ఆయన మిత్రపక్ష నేత పవన్ కల్యాణ్‌కైనా సొంతిల్లు ఉండాలి కదా..? అక్కడొక ఓటు.. ఇక్కడొక ఓటు ఉన్నోళ్లు .. ఇక్కడ డోర్ నెంబర్లు లేనోళ్లు కూడా నోటికొచ్చినట్లు మాట్లాడితే ఎలా కుదురుతుందని విమర్శించారు. చంద్రబాబును ప్రతిపక్ష నేతగా ప్రజలు గుర్తించడం మానేశారని అన్నారు.

విశాఖలో జరిగిన బైకు ర్యాలీలో సిహెచ్.నర్సింగరావు, తదితరులు

సమ్మె జయప్రదం కోసం బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

మోడీ ప్రభుత్వం అనుసరిస్తోన్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు కోరారు. సమ్మె జయప్రదం కోసం బుధవారం విశాఖ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నుంచి సిఐటియు, ఎఐటియుసి, ఎపిఎఫ్‌టియు సంఘాల ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని నర్సింగరావు ప్రారంభించి మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లపరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు. 2024 ఎన్నికల్లో తిరిగి మూడోసారి అధికారంలోకి వస్తే వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు తీవ్రంగా నష్టపోతాయని తెలిపారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్‌కోడ్స్‌గా తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా మార్చడంపై మండిపడ్డారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం మూడేళ్లుగా ఉద్యమం కొనసాగుతున్నా కేంద్ర ప్రభుత్వానికి పట్టకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్‌జె.అచ్యుతరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎపిఎఫ్‌టియు నాయకులు దేవా పాల్గొన్నారు. ఈ బైకు ర్యాలీ జివిఎంసి గాంధీ విగ్రహం నుంచి ప్రారంభమై జగదాంబ జంక్షన్, లేపాక్షి, చౌల్ట్రీ, పూర్ణామార్కెట్, కొత్తరోడ్డు, అల్లిపురం, డాబాగార్డెన్స్, ఆర్‌టిసి కాంప్లెక్స్ మీదుగా కొనసాగి తిరిగి జివిఎంసి వద్దకు చేరుకుంది.

ఉల్లి రైతుకు ధరాఘాతం

- ఎగుమతులపై కేంద్రం ఆంక్షలు
- వ్యాపారుల సిండికేట్
- భారీగా పడిపోయిన ధర

మార్కెట్‌కు వచ్చిన ఉల్లి దిగుబడి

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

రెండు తెలుగు రాష్ట్రాలకే కాకుండా దక్షిణ భారతదేశంలో అత్యధికంగా ఉల్లిని పండించే రైతులకు ధరాఘాతం తప్పడం లేదు. ఉల్లి ఎగుమతిపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడం, వ్యాపారులు సిండికేట్ కావడంతో ధరలు బాగా పడిపోవడంతో నష్టాలను మూటగట్టుకుంటున్నారు. కర్నూలు జిల్లాలో ఉల్లి సాధారణ సాగు 38,707 ఎకరాలు కాగా, గతేడాది 59,160 ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఏడాది ఆ సంఖ్య 42,162కు తగ్గింది. ఈ ఏడాది వర్షాలు సరిగ్గా పడకపోవడంతో ఉల్లి సాగు ఆలస్యమైంది. ఫలితంగా పంట కూడా ఆలస్యంగా మార్కెట్‌కు వస్తోంది. మార్కెట్‌కు వచ్చే పంట తక్కువగా ఉన్నా, రైతుకు గిట్టుబాటు ధర రావడం లేదు. పంటను నష్టానికే రైతులు విక్రయించుకోవాల్సి వస్తోంది. ఎకరం విస్తీర్ణంలో ఉల్లి సాగుకు రూ.80 వేల వరకూ పెట్టుబడి అవుతోంది. విత్తనాలకు రూ.10 వేలు, రసాయనిక ఎరువులకు రూ.17 వేలు, సేద్యానికి రూ.4 వేలు, కలుపు తీయడానికి రూ.15 వేలు, క్రిమిసంహారక మందులకు రూ.20 వేలు, కోతలకు రూ.10 వేల వరకూ ఖర్చవుతోంది. మార్కెట్‌కు తీసుకొచ్చే సరికి గరిష్టంగా క్వింటాలు రూ.వెయ్యి మాత్రమే పలుకుతోంది. ఆ లెక్కన కిలోకు రూ.10 కూడా రావడం లేదు. క్వింటాలుకు కనీసం రూ.2 వేలు పలికితే ఖర్చుకు తగ్గట్లు ధర వస్తుందని రైతులు చెబుతున్నారు. ఈ నెలలో ఇప్పటి వరకూ 12,456 క్వింటాళ్ల ఉల్లి మార్కెట్‌కు వచ్చింది. క్వింటాలు ఉల్లి కనిష్టంగా రూ.415, గరిష్టంగా రూ.1089, మధ్యస్థంగా రూ.1039 పలికింది. ఎక్కువ మంది రైతులకు రూ.500 నుంచి రూ.800 మాత్రమే వచ్చింది. కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో 220 మంది లైసెన్డ్ వ్యాపారులు ఉన్నారు. వారిలో 30 మంది ఉల్లి క్రయవిక్రయాలు సాగిస్తుంటారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. తాము కొన్న సరుకును పెద్ద వ్యాపారులకు విక్రయింటారు. అక్కడి నుంచి బహిరంగ మార్కెట్‌లోకి వచ్చేలోపు ఉల్లి ధర అమాంతం పెరిగిపోతోంది. బహిరంగ మార్కెట్‌లో కిలో ఉల్లి రూ.30 పలుకుతోంది. మార్కెట్‌లో వ్యాపారుల మాయాజాలానికి తోడు ప్రస్తుతం ఎగుమతులు నిలిచిపోయాయి. మన దేశం నుంచి శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, పాకిస్తాన్‌కు ఉల్లి ఎగుమతి అయ్యేది. ఉల్లి ఎగుమతులను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో, ఉల్లిని కొనేందుకు వ్యాపారులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఉల్లికి గిట్టుబాటు ధర ప్రకటించడం లేదు. ఇవన్నీ రైతుల నష్టాలకు కారణం అవుతున్నాయి.

పెట్టుబడి కూడా రాలేదు

నేను రెండు ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేశాను. ఎకరాకు రూ.80 వేల చొప్పున రూ.1.60 లక్షలు ఖర్చు అయింది. 88 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. మార్కెట్‌లో క్వింటాలు రూ.1080 పలికింది. మొత్తంగా రూ.95 వేలు వచ్చింది. పెట్టుబడి కూడా రాలేదు.

– మధు, బోగోలు, వెల్దుర్తి మండలం

నష్టాలే మిగిలాయి

నేను అర ఎకరంలో ఉల్లి పంట వేశాను. మొత్తంగా రూ.50 వేలు పెట్టుబడి అయింది. 30 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటాలుకు రూ.756 ధర పలికింది. ఆ లెక్కన రూ.22 వేలు మాత్రమే వచ్చింది. నష్టాలే మిగిలాయి.

– ఆనంద్, ఎనగండ్ల, సి.బెళగల్ మండలం

గిట్టుబాటు ధర కల్పించాలి

వ్యాపారులు సిండికేటై రైతులను దగా చేస్తున్నారు. దీనికి తోడు ఎగుమతులు కూడా నిలిచిపోయాయి. ప్రభుత్వం వ్యాపారుల సిండికేట్‌ను అరికట్టాలి. ఎగుమతులకు అవకాశం కల్పించాలి. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి.

– జి.రామకృష్ణ, ఎపి రైతు సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి

సిండికేట్ చేయడానికి లేదు

ఈ నామ్ విధానంలో ఎక్కడా సిండికేట్ చేయడానికి ఆస్కారం లేదు. సీక్రెట్ బిడ్డింగ్ చేస్తారు కాబట్టి ఒకరు వేసిన ధర ఇతరులకు తెలిసే అవకాశం లేదు. సిండికేట్ అయినట్లు మా దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కరిస్తాం.

– గోవిందు, కార్యదర్శి, కర్నూలు మార్కెట్ కమిటీ

షరతులు లేకుండా పెన్షన్ చెల్లించాలి : చేనేత కార్మిక సంఘం

ప్రజాశక్తి-మంగళగిరి (గుంటూరు జిల్లా)

చేనేత కార్మికులకు షరతులు లేకుండా పెన్షన్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కట్టా శివ దుర్గారావు, పిల్లలమర్రి బాలకష్ణ బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. చేనేతలకు నూతనంగా పెన్షన్ కావాలంటే చేనేత కార్మికులు ఎప్పటి నుండి మాస్టర్ వీవర్స్ వద్ద పనిచేస్తున్నారో వివరాలు, నెల నెలా మాస్టర్ వీవర్ చెల్లించే వేతనం, రెండు సంవత్సరాలు చేనేత కార్మికుని బ్యాంకు ఖాతాలో ఆన్‌లైన్ ద్వారా నగదు వేతనం బదిలీ అయినట్లు ఆధారాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు తీసుకురావడం సరికాదని పేర్కొన్నారు. మాస్టర్ వీవర్స్ వద్ద చేనేత కార్మికుడు రెండు సంవత్సరాలపాటు పనిచేస్తున్నట్లు ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని, సొంత మగ్గం వేసే కార్మికులు జాతీయ చేనేత అభివద్ధి సంస్థ నుంచిగానీ, ప్రయివేటు వ్యాపారుల నుంచిగానీ ముడి సరుకులు రెండు సంవత్సరాలపాటు కొనుగోలు చేసినట్లు జిఎస్‌టి బిల్లులు ఇవ్వాలని షరతులు విధించడం చూస్తుంటే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేనేత కార్మికులకు తీరని అన్యాయం చేసినట్లు అర్థమవుతోందని తెలిపారు. ఈ షరతులను రద్దు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన తర్వాత చేనేత గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు ద్వారా పెన్షన్ విధానం అమలు జరపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమవుతారని హెచ్చరించారు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 27 బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్ర కుర్ల కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబయి-400051
కార్పొరేట్ కార్యాలయం : కొటక్ ఇన్ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటి పార్క్, జనరల్ ఏ.కే వైద్య మార్గ్, మలాడ్ (ఈ), ముంబాయి-400097 www.kotak.com

వేలం-నోటీసు

క్రింద పేర్కొన్న ప్రకారం, దిగువ తెలిపిన రుణగ్రహీత/లు బంగారు ఆభరణాలు/వస్తువులను సెక్యూరిటీగా పెట్టి బంగారు రుణ సదుపాయం పొంది ఉన్నారు. బాకీ మొత్తాలు మరియు వాయిదాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత/లు విఫలమైనారు మరియు బాకీ మొత్తాలు తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలను పిలుస్తూ నోటీసులను జారీ చేయడమైనది. అయినప్పటికి, రుణగ్రహీత/లు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించుట/క్లియర్ చేసుకోవడంలో విఫలమైనందున బ్యాంకు పేరునా తాకట్టుగా ఉన్న బంగారు ఆభరణాలను బ్యాంకు స్వాధీనపరుచుకొని వేలం వేస్తుంది.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం తేదీ/తర్వాత ఇక్కడ నిర్వహించబడుతుంది:-
తేదీ: 23-ఫిబ్రవరి-2024, సమయం: ఉ.11.00 గం.లకు, ప్రదేశం: సంబంధిత శాఖ ఆవరణలు

ఎపిపిఎల్ఎపిఎసి	కక్షిదారుని పేరు	రాష్ట్రం	ఉప ప్రదేశం	శాఖ పేరు	బరువు (గ్రాములలో)	వేలం తేది
GLN2902339	గురజన వీర వెంకట లక్ష్మీ దేవి	ఎపి	విజయవాడ	దానవాయిపేట	11.50	23-02-2024 తేదిన/తరువాత
GLN2789208	జె కిషన్	ఎపి	విజయవాడ	తిరుపతి	12.20	23-02-2024 తేదిన/తరువాత
GLN2424801	కట్టె చెన్న కృష్ణ	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్	32.60	23-02-2024 తేదిన/తరువాత
GLN2686529	కోమలి ప్రభు	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్	12.60	23-02-2024 తేదిన/తరువాత
GLN2764882	నంద్యాల రమేష్	ఎపి	విజయవాడ	అనంతపురం	20.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2928735	పోటాబత్తుని శతన్ కుమార్	ఎపి	విజయవాడ	అరండల్‌పేట	12.60	23-02-2024 తేదిన/తరువాత
GLN2709949	రెడ్డిపోగు రవి కుమార్	ఎపి	విజయవాడ	కర్నూలు	57.90	23-02-2024 తేదిన/తరువాత
GLN2746725	అబ్బదాసరి దేవరాజు	ఎపి	విజయవాడ	ఏలూరు	24.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2778242	ఆళ్ల ఉమా మహేశ్వరరావు	ఎపి	విజయవాడ	అనకాపల్లి	46.90	23-02-2024 తేదిన/తరువాత
GLN2710180	బి శ్రావణి	ఎపి	విజయవాడ	తిరుపతి	237.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2971839	బాలె వెంకటేశ్వరరావు	ఎపి	విజయవాడ	తాడేపల్లి గూడెం	22.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2946651	బల్ల ఈశ్వరమ్మ	ఎపి	విజయవాడ	అనకాపల్లి	40.60	23-02-2024 తేదిన/తరువాత
GLN2977535	బండి వీర్రాజు	ఎపి	విజయవాడ	రావులపాలెం	61.40	23-02-2024 తేదిన/తరువాత
GLN2862500	బండి వీర వెంకట సత్యనారాయణ	ఎపి	విజయవాడ	మార్కాపురం	18.50	23-02-2024 తేదిన/తరువాత
GLN2908730	బండి వీర వెంకట సత్యనారాయణ	ఎపి	విజయవాడ	మార్కాపురం	9.80	23-02-2024 తేదిన/తరువాత
GLN2947016	బాపట్ల కిరణ్ కుమార్	ఎపి	విజయవాడ	అరండల్‌పేట	21.40	23-02-2024 తేదిన/తరువాత
GLN2953386	బెవర మజ్జి గౌరి	ఎపి	విజయవాడ	పార్వతీపురం	155.10	23-02-2024 తేదిన/తరువాత
GLN2945260	భీమిరెడ్డి సత్తిబాబు	ఎపి	విజయవాడ	రాంనగర్	9.10	23-02-2024 తేదిన/తరువాత
GLN2872816	బోనముకల రమణా రెడ్డి	ఎపి	విజయవాడ	లలితానగర్	16.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2916224	బోయ తిమ్మరాజు	ఎపి	విజయవాడ	ఆదోని	18.50	23-02-2024 తేదిన/తరువాత
GLN2959006	బోయ శోకేష్ కుమార్	ఎపి	విజయవాడ	కర్నూలు	30.60	23-02-2024 తేదిన/తరువాత
GLN2977481	బోయ తుపాకుల జయప్రకాష్	ఎపి	విజయవాడ	రామచంద్రపురం	30.70	23-02-2024 తేదిన/తరువాత
GLN2962109	సి లక్ష్మమ్మ	ఎపి	విజయవాడ	తిరుపతి	37.40	23-02-2024 తేదిన/తరువాత
GLN2961671	సి వెంకటస్వామి	ఎపి	విజయవాడ	పలమనేరు	29.10	23-02-2024 తేదిన/తరువాత
GLN2716819	సిహెచ్. లక్ష్మి	ఎపి	విజయవాడ	బేస్తవారిపేట	10.50	23-02-2024 తేదిన/తరువాత
GLN2985613	చంద్రయ్యగారి ఇందు ప్రియ	ఎపి	విజయవాడ	తిరుపతి	227.90	23-02-2024 తేదిన/తరువాత
GLN2867600	చప్పిడి రాజమనోహర్	ఎపి	విజయవాడ	మార్కాపురం	15.80	23-02-2024 తేదిన/తరువాత
GLN2710456	చెల్లా వెంకటేశ్వర్లు	ఎపి	విజయవాడ	మార్కాపురం	20.30	23-02-2024 తేదిన/తరువాత
GLN2793224	చెల్లా వెంకటేశ్వర్లు	ఎపి	విజయవాడ	మార్కాపురం	14.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2872685	చెల్లుబోయిన మోహన్ కృష్ణ	ఎపి	విజయవాడ	పాలకొల్లు	42.10	23-02-2024 తేదిన/తరువాత
GLN2987408	చింతారెడ్డి అమర్‌నాథ్ రెడ్డి	ఎపి	విజయవాడ	తిరుపతి	18.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2892377	దాసగిరి సుబ్రహ్మణ్యం	ఎపి	విజయవాడ	మార్కాపురం	33.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2650134	దేవరపల్లి సురేష్	ఎపి	విజయవాడ	కాకినాడ 1	37.70	23-02-2024 తేదిన/తరువాత
GLN2950099	దుర్గా రామ్ ప్రసాద్ ఈత	ఎపి	విజయవాడ	కాకినాడ	10.90	23-02-2024 తేదిన/తరువాత
GLN2933449	జి మధుసూదన్	ఎపి	విజయవాడ	కదిరి	12.80	23-02-2024 తేదిన/తరువాత
GLN2764878	జి ఇమ్రాన్ ఖాన్	ఎపి	విజయవాడ	అనంతపురం	56.70	23-02-2024 తేదిన/తరువాత
GLN2944587	గండికోట స్రవంతి	ఎపి	విజయవాడ	తిరుపతి	43.40	23-02-2024 తేదిన/తరువాత
GLN2468579	గోపీనాథ దీక్షితులు ఎ	ఎపి	విజయవాడ	తిరుపతి	47.60	23-02-2024 తేదిన/తరువాత
GLN2774721	గోరంట్ల నిర్మల	ఎపి	విజయవాడ	కదిరి	89.70	23-02-2024 తేదిన/తరువాత
GLN2767774	గొర్తి సత్యనారాయణ మూర్తి	ఎపి	విజయవాడ	కాకినాడ	12.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2617410	గుబ్బల నాగరాజు	ఎపి	విజయవాడ	కాకినాడ 1	154.20	23-02-2024 తేదిన/తరువాత
GLN2757656	ఇందుకూరి అరుణా భవాని	ఎపి	విజయవాడ	రాంనగర్	48.60	23-02-2024 తేదిన/తరువాత
GLN2944833	కె బాబ్జాన్	ఎపి	విజయవాడ	కదిరి	15.10	23-02-2024 తేదిన/తరువాత
GLN2965284	కె సి అంజినప్ప	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్	24.10	23-02-2024 తేదిన/తరువాత
GLN2704737	కె శేషాద్రి నాయుడు	ఎపి	విజయవాడ	రొంపిచెర్ల	98.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2967083	కదిరి వేణుగోపాల్ రెడ్డి	ఎపి	విజయవాడ	పెనుకొండ	25.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2893769	కదియాల ఉమామహేశ్వరరావు	ఎపి	విజయవాడ	నరసరావుపేట	54.40	23-02-2024 తేదిన/తరువాత
GLN2948653	కాశి రమ్య	ఎపి	విజయవాడ	[illegible]	9.90	23-02-2024 తేదిన/తరువాత
GLN2748750	[illegible]	ఎపి	విజయవాడ	ద్వారకానగర్	10.90	23-02-2024 తేదిన/తరువాత
GLN2874036	[illegible]	ఎపి	విజయవాడ	అనంతపురం	50.38	23-02-2024 తేదిన/తరువాత
GLN2952458	[illegible]	ఎపి	విజయవాడ	నరసరావుపేట	6.40	23-02-2024 తేదిన/తరువాత
GLN2810745	[illegible]	ఎపి	విజయవాడ	గొల్లపూడి	63.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2897927	కిల్లంపల్లి విల్లభరావు	ఎపి	విజయవాడ	సత్యనారాయణపురం	47.40	23-02-2024 తేదిన/తరువాత
GLN2952159	కొలిపాక వీరబాబు	ఎపి	విజయవాడ	మార్కాపురం	24.50	23-02-2024 తేదిన/తరువాత
GLN2703065	[illegible]	ఎపి	విజయవాడ	మార్కాపురం	30.10	23-02-2024 తేదిన/తరువాత
GLN2847267	[illegible]	ఎపి	విజయవాడ	ఆదోని	33.10	23-02-2024 తేదిన/తరువాత
GLN2624800	[illegible]	ఎపి	విజయవాడ	అనకాపల్లి	25.60	23-02-2024 తేదిన/తరువాత
GLN2945496	కోవూరు బాషా	ఎపి	విజయవాడ	కదిరి	82.07	23-02-2024 తేదిన/తరువాత
GLN2944591	ఎం నాగరాజ నాయక్	ఎపి	విజయవాడ	తిరుపతి	14.70	23-02-2024 తేదిన/తరువాత
GLN2944626	ఎం నాగరాజ నాయక్	ఎపి	విజయవాడ	తిరుపతి	26.70	23-02-2024 తేదిన/తరువాత
GLN2705496	[illegible]	ఎపి	విజయవాడ	[illegible]	11.70	23-02-2024 తేదిన/తరువాత
GLN2984573	[illegible]	ఎపి	విజయవాడ	ఆదోని	9.90	23-02-2024 తేదిన/తరువాత
GLN2751646	మహేష్	ఎపి	విజయవాడ	పెనుకొండ	54.60	23-02-2024 తేదిన/తరువాత
GLN2963317	[illegible]	ఎపి	విజయవాడ	తెనాలి	19.80	23-02-2024 తేదిన/తరువాత
GLN2987388	[illegible]	ఎపి	విజయవాడ	అనకాపల్లి	11.90	23-02-2024 తేదిన/తరువాత
GLN2950924	[illegible]	ఎపి	విజయవాడ	గాజువాక	35.40	23-02-2024 తేదిన/తరువాత
GLN2957264	[illegible]	ఎపి	విజయవాడ	నరసరావుపేట	28.10	23-02-2024 తేదిన/తరువాత
GLN2890693	[illegible]	ఎపి	విజయవాడ	రాంనగర్	12.30	23-02-2024 తేదిన/తరువాత
GLN2979893	[illegible]	ఎపి	విజయవాడ	[illegible]	223.90	23-02-2024 తేదిన/తరువాత
GLN2741440	ఎన్ ప్రాంజలి	ఎపి	విజయవాడ	తిరుపతి	15.40	23-02-2024 తేదిన/తరువాత
GLN2632145	[illegible]	ఎపి	విజయవాడ	అనకాపల్లి	12.10	23-02-2024 తేదిన/తరువాత
GLN2815792	[illegible]	ఎపి	విజయవాడ	అనకాపల్లి	17.40	23-02-2024 తేదిన/తరువాత
GLN2896742	[illegible]	ఎపి	విజయవాడ	అనకాపల్లి	14.90	23-02-2024 తేదిన/తరువాత
GLN2896757	[illegible]	ఎపి	విజయవాడ	అనకాపల్లి	17.50	23-02-2024 తేదిన/తరువాత
GLN2976139	[illegible]	ఎపి	విజయవాడ	అనకాపల్లి	27.40	23-02-2024 తేదిన/తరువాత
GLN2983066	[illegible]	ఎపి	విజయవాడ	వెంకోజిపాలెం	16.20	23-02-2024 తేదిన/తరువాత
GLN2987880	[illegible]	ఎపి	విజయవాడ	కాకినాడ 1	44.90	23-02-2024 తేదిన/తరువాత
GLN2787466	[illegible]	ఎపి	విజయవాడ	కాకినాడ	22.90	23-02-2024 తేదిన/తరువాత
GLN2946463	[illegible]	ఎపి	విజయవాడ	[illegible]	36.20	23-02-2024 తేదిన/తరువాత
GLN2751424	[illegible]	ఎపి	విజయవాడ	నరసరావుపేట	23.20	23-02-2024 తేదిన/తరువాత
GLN2712067	[illegible]	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్	56.10	23-02-2024 తేదిన/తరువాత
GLN2715320	[illegible]	ఎపి	విజయవాడ	సత్యనారాయణపురం	7.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2949094	[illegible]	ఎపి	విజయవాడ	పెనుకొండ	11.70	23-02-2024 తేదిన/తరువాత
GLN2823663	[illegible]	ఎపి	విజయవాడ	అనంతపురం	39.90	23-02-2024 తేదిన/తరువాత
GLN2944814	[illegible]	ఎపి	విజయవాడ	తిరుపతి	25.50	23-02-2024 తేదిన/తరువాత
GLN2983650	[illegible]	ఎపి	విజయవాడ	అనకాపల్లి	169.60	23-02-2024 తేదిన/తరువాత
GLN2973975	[illegible]	ఎపి	విజయవాడ	పాయకరావుపేట	107.80	23-02-2024 తేదిన/తరువాత
GLN2783849	[illegible]	ఎపి	విజయవాడ	పుంగనూరు	19.60	23-02-2024 తేదిన/తరువాత
GLN2881151	[illegible]	ఎపి	విజయవాడ	పలమనేరు	41.90	23-02-2024 తేదిన/తరువాత
GLN2980604	[illegible]	ఎపి	విజయవాడ	పలమనేరు	25.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2964250	సంది విక్రమ్ రాజు	ఎపి	విజయవాడ	గాయత్రినగర్	27.05	23-02-2024 తేదిన/తరువాత
GLN2795525	సయ్యద్ హారున్ బాషా	ఎపి	విజయవాడ	కదిరి	25.30	23-02-2024 తేదిన/తరువాత
GLN2707860	సీదా దేవి శివ సాయి ప్రకాష్	ఎపి	విజయవాడ	తెనాలి	53.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2817978	సీరం హేమ కుమార్	ఎపి	విజయవాడ	తణుకు	14.80	23-02-2024 తేదిన/తరువాత
GLN2564305	షేక్ రఫీయుద్దీన్	ఎపి	విజయవాడ	నరసరావుపేట	15.70	23-02-2024 తేదిన/తరువాత
GLN2720835	షేక్ యాస్మిన్	ఎపి	విజయవాడ	బేస్తవారిపేట	22.80	23-02-2024 తేదిన/తరువాత
GLN2894031	షేక్ చందు బాషా	ఎపి	విజయవాడ	అరండల్ పేట	16.70	23-02-2024 తేదిన/తరువాత
GLN2977029	షేక్ ఫయాజ్ బాషా	ఎపి	విజయవాడ	తెనాలి	25.70	23-02-2024 తేదిన/తరువాత
GLN2542269	షేక్ హుస్సేన్ బాషా	ఎపి	విజయవాడ	ఆదోని	9.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2518401	షేక్ జహంగీర్ బాషా	ఎపి	విజయవాడ	కర్నూలు	79.50	23-02-2024 తేదిన/తరువాత
GLN2888814	షేక్ నుస్రత్ అలీ	ఎపి	విజయవాడ	నందిగామ	32.30	23-02-2024 తేదిన/తరువాత
GLN2801801	సురేఖ	ఎపి	విజయవాడ	తిరుపతి	104.60	23-02-2024 తేదిన/తరువాత
GLN2820449	టి సుధా రాణి	ఎపి	విజయవాడ	పలమనేరు	38.40	23-02-2024 తేదిన/తరువాత
GLN2921801	తాడిమర్రి కృష్ణ వేణి	ఎపి	విజయవాడ	మెయిన్‌రోడ్	45.10	23-02-2024 తేదిన/తరువాత
GLN2785686	తలారి సుబ్బ రామయ్య	ఎపి	విజయవాడ	తిరుపతి	15.30	23-02-2024 తేదిన/తరువాత
GLN2838790	తల్లం మల్లికార్జున	ఎపి	విజయవాడ	మెయిన్‌రోడ్	173.20	23-02-2024 తేదిన/తరువాత
GLN2811428	తాళ్లపాక సాయి ప్రసన్న	ఎపి	విజయవాడ	నరసరావుపేట	6.70	23-02-2024 తేదిన/తరువాత
GLN2985222	తన్నీరు వెంకటేశ్వర్లు	ఎపి	విజయవాడ	నరసరావుపేట	67.60	23-02-2024 తేదిన/తరువాత
GLN2986054	తన్నీరు వెంకటేశ్వర్లు	ఎపి	విజయవాడ	నరసరావుపేట	27.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2909900	తేపల్లి బాలకృష్ణ	ఎపి	విజయవాడ	కదిరి	21.60	23-02-2024 తేదిన/తరువాత
GLN2462907	తిమ్మారెడ్డి గారి సునీత	ఎపి	విజయవాడ	కర్నూలు	46.50	23-02-2024 తేదిన/తరువాత
GLN2941401	తుట్టగుంట వెంకటరామ భాస్కరం	ఎపి	విజయవాడ	తణుకు	22.10	23-02-2024 తేదిన/తరువాత
GLN2763655	ఉమ్మడి మోహన్ కృష్ణా రెడ్డి	ఎపి	విజయవాడ	రామచంద్రపురం	47.80	23-02-2024 తేదిన/తరువాత
GLN2961594	వంగమూడి దుర్గా భువనేశ్వరి	ఎపి	విజయవాడ	కెటి రోడ్	7.80	23-02-2024 తేదిన/తరువాత
GLN2954855	వనితా దేవి బొక్క	ఎపి	విజయవాడ	కాకినాడ	8.60	23-02-2024 తేదిన/తరువాత
GLN2959994	వాసంశెట్టి రమేష్	ఎపి	విజయవాడ	కాకినాడ	35.80	23-02-2024 తేదిన/తరువాత
GLN2955002	వేగి జగదీశ్వరి	ఎపి	విజయవాడ	లలితానగర్	136.50	23-02-2024 తేదిన/తరువాత
GLN2955055	వేగి జగదీశ్వరి	ఎపి	విజయవాడ	లలితానగర్	10.91	23-02-2024 తేదిన/తరువాత
GLN2943740	వేగి శేషగిరిరావు	ఎపి	విజయవాడ	లలితానగర్	53.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2835166	వెన్నెల గణేష్	ఎపి	విజయవాడ	వెంకోజిపాలెం	14.00	23-02-2024 తేదిన/తరువాత
GLN2850712	వడుతా రాజ్ శేఖర్	ఎపి	విజయవాడ	గాజువాక	25.70	23-02-2024 తేదిన/తరువాత
GLN2987952	వై షేక్ జిలానీ బాషా	ఎపి	విజయవాడ	రామచంద్రపురం	42.50	23-02-2024 తేదిన/తరువాత
GLN2973044	యర్రు సునీత	ఎపి	విజయవాడ	పుంగనూరు	71.10	23-02-2024 తేదిన/తరువాత

వేలం తేదిన రెండు ప్రస్తుత ఫోటోగ్రాఫ్‌తో పాటు వెరిఫికేషన్ కొరకు ఒరిజినల్‌తో పాటు సంతకం మరియు చిరునామా గల వారి ఫోటో-గుర్తింపు కాపీని సమర్పించగలరని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. బిడ్డర్లకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా వేలంను రద్దు లేదా వేలం యొక్క ప్రదేశం/తేది/సమయం మార్చే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం ప్రక్రియకు అయ్యే ఖర్చు ఖాతాదారు ఖాతాకు డెబిట్ అవుతుంది. బిడ్ మొత్తం ఖాతా మొత్తం చెల్లించుటలో తక్కువైనట్లయితే ఖాతాదారుని నుండి మిగిలిన మొత్తంను వసూలు చేసే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం యొక్క షరతులు మరియు నిబంధనల సంబంధించి ఏవైనా పూర్తి వివరాల కొరకు, మీరు అవసరమైతే దిగువ తెలిపిన వ్యక్తి/లను సంప్రదించగలరు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్.
ఫోన్- 9110330228

18న గ్రూప్-2 అవగాహనా సదస్సు

పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

గ్రూప్-2 పరీక్ష రాసే అభ్యర్థుల కోసం గుంటూరు జిల్లా ఎసి కాలేజి ఆడిటోరియంలో ఈ నెల 18వ తేదీ ఉదయం పది గంటలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. స్థానిక బ్రాడీపేటలోని డివైఎఫ్ఐ కార్యాలయంలో డివైఎఫ్ఐ నాయకులతో కలిసి సదస్సు పోస్టర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష ఈ నెల 25వ తేదీన ఎపిపిఎస్‌సి నిర్వహిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో అభ్యర్థులకు ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలపై అవగాహనకు డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రిలిమినరీ, మెయిన్స్ సిలబస్, పరీక్షకి ప్రిపేర్ అయ్యే విధానం, ప్రామాణిక పుస్తకాలు తదితర అంశాలు వివరిస్తామన్నారు. హాజరైన అభ్యర్థులందరికీ 'భారత సమాజం', 'ఆంధ్రుల చరిత్ర- ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ' అనే రెండు పుస్తకాలను ఉచితంగా అందజేస్తామన్నారు. అభ్యర్థులందరూ ఈ సదస్సును వినియోగించుకోవాలని కోరారు. డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వై కృష్ణకాంత్ మాట్లాడుతూ తమ సంఘం నిరుద్యోగుల సమస్యలపై పోరాడడమే కాకుండా, వారు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ఇటువంటి సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. వివరాలకు 9490099992, 9705747318 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం కిరణ్, నాయకులు రూపస్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

అభిమానుల ప్రేమను మర్చిపోలేం : భువనేశ్వరి

మృతిచెందిన చెక్కిరయ్య కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న భువనేశ్వరి

ప్రజాశక్తి-బత్తలపల్లి

టిడిపి, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద అభిమానులు చూపిస్తున్న ప్రేమ వెలకట్టలేనిదని, ఆ ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేమని నారా భువనేశ్వరి అన్నారు. సత్యసాయి జిల్లాలో 2వ రోజు బుధవారం ఆమె పర్యటించారు. ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి, ధర్మవరం పట్టణాల్లో పర్యటించారు. బత్తలపల్లి మండలం సంజీవపురం గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్‌తో కలిసి పాల్గొన్నారు. ధర్మవరంలో చేనేత కుటుంబాలతో ముఖాముఖి నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంజీవపురం గ్రామంలో ముల్లగూరు వెంకటరాముడు, సాకే చెక్కిరయ్య ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తనవంతు సాయంగా ఒక్కొక్కరికి రూ.మూడు లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయకుమార్, టిడిపి జిల్లా అధ్యక్షుడు బికె.పార్థసారధి, బండారు శ్రావణి, సవితమ్మ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ మారే ఆలోచనే లేదు

- నెల్లూరు ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

'తాను ఎట్టి పరిస్థితుల్లోనూ వైసిపిని వీడేది లేదు. నా ప్రయాణం వైసిపితోనే కొనసాగుతుంది.' అని నెల్లూరు ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. తనపై చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆయన పై వ్యాఖ్యలు చేశారు. నెల్లూరులోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. తాను నెల్లూరు రూరల్ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఒక నూతన డ్రామాకు నాంది పలికి తనపై అసత్య ప్రచారాలను ట్రోల్ చేయడం మొదలుపెట్టారని విమర్శించారు. తాను ఇప్పటికే అనేకసార్లు పార్టీ మార్పుపై జరుగుతున్న అసత్య ప్రచారాలను ఖండించానని తెలిపారు. ఎంపిలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాగుంట శ్రీనివాసరెడ్డిని తాను కలిసిన మాట వాస్తవమేనని, వారిని పార్టీ విడవద్దని చెప్పిన మాట కూడా వాస్తవమేనని.. అయితే నిర్ణయం వారికే వదిలిపెట్టామని చెప్పారు. తమ పార్టీ అధినాయకుడిని కలిసి ఆయన నిర్ణయం మేరకు ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ వైసిపి అభ్యర్థిగానే పోటీ చేస్తానని ఇందులో ఎటువంటి అనుమానాలు, సందేహాలు అవసరం లేదని తెలిపారు.

అవినీతికి పాల్పడ్డ వారిపై న్యాయవిచారణ

శంఖారావం సభల్లో నారా లోకేష్

శంఖారావం సభల్లో మాట్లాడుతున్న నారా లోకేష్

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

వైసిపి ఐదేళ్ల పాలనలో అవినీతికి పాల్పడ్డ ప్రజాప్రతినిధులపైనా, అధికారులపైనా జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి శిక్షలు పడేలా చర్యలు చేపడతామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని పార్వతీపురం, సాలూరు, విజయనగరం జిల్లాలోని బొబ్బిలి నియోజకవర్గం బాడంగిలో బుధవారం జరిగిన శంఖారావం సభల్లో ఆయన మాట్లాడారు. రోజుకో మోసం.. పూటకో అబద్దంలా జగన్ పాలన సాగుతోందని విమర్శించారు. జగన్‌కి సినిమా పిచ్చి ఎక్కువైందని, కోట్లు ఖర్చు పెట్టి యాత్ర- 2 సినిమా తీశారని, అది కాస్తా వైసిపి నాయకులకు అంతిమయాత్ర అయిందని దుయ్యబట్టారు. ఆ సినిమా చూడటానికి ఎవరూ సిద్ధంగా లేరని, సినిమా తీసిన ప్రొడ్యూసర్‌కు నష్టం వచ్చింది, ఆదుకోండని జగన్ వద్దకు వెళ్తే హార్సిహిల్స్‌లో ఖరీదైన రెండెకరాల ప్రభుత్వ భూమి ఇచ్చారని విమర్శించారు. నియోజకవర్గానికో స్టేడియం ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు చెప్పారని, ఎక్కడైనా ఏర్పాటు చేశారా అని ప్రశ్నించారు. వైసిపి నాయకులు సామాజిక బస్సుయాత్ర చేశారని, అసలు ఆ పార్టీలోనే సామాజిక న్యాయం లేదని విమర్శించారు. బిసిలకు రావాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. జగన్‌లా హామీలిచ్చి అమలు చేయని బ్యాచ్ తమది కాదని, ప్రతిఏటా జాబ్ కేలండర్ ఇస్తామని తెలిపారు. ఇచ్చిన మాటపై నిలబడే వ్యక్తినని, రెండు నెలలు ఓపిక పడితే అందరినీ ఆదుకుంటామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటికీ ప్రచారం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. జయహో నినాదంతో బిసిలంతా జగన్‌ను గద్దె దించాలని కోరారు. సభలో ఆయా నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు బోనెల విజయ్ చంద్ర, జి సంధ్యారాణి, బేబినాయన, మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, జనసేన నాయకులు లోకం మాధవి, ఆదాడ మోహన్‌రావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ అరకు పార్లమెంటు ఇన్‌ఛార్జి కిడారి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంటైనర్ టెర్మినల్ చెన్నయ్‌కు తరలింపు దుర్మార్గం

- రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక, రైతు, ప్రజా సంఘాలు

ప్రజాశక్తి-నెల్లూరు

కృష్ణపట్నం పోర్టుకు సంబంధించిన కంటైనర్ టెర్మినల్‌ను చెన్నయ్‌కి తరలించేందుకు ప్రభుత్వ నిర్ణ యం తీసుకోవడం దుర్మార్గమని తక్షణమే ఈ ఆలోచన విరమించుకోవాలని కార్మిక, రైతు, ప్రజా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లాలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో కార్మిక, రైతు, ప్రజా సంఘాల ప్రతినిధులు బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎఐఎఫ్‌టియు (న్యూ) నాయకులు లక్ష్మిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కంటైనర్ టెర్మినల్ తరలింపుతో రాష్ట్రానికి పన్నుల రూపేణా వచ్చే ఆదాయం నష్టపోతుందని తెలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టీపట్టనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. వేలాదిమంది ఉద్యోగులకు ఉపాధినిచ్చే ఈ టెర్మినల్‌ను మూసేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని తెలిపారు. ఇప్పటికే పోర్టును మూసేస్తున్న ట్లు ఆన్‌లైన్ సందేశాలను పోర్టు యాజమాన్యం పంపించిందన్నారు. వాస్తవానికి పోర్టు మూసివేస్తున్నట్లు ఈ మెయిల్స్ పంపినది నిజం కాకపోతే ఏడాదికి సరిపడా షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పలు పరిశ్రమలు తరలిపోతున్నా, వేలదిమంది ఉద్యోగస్తులు రోడ్డున పడుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోకపోక పోతే తాము చూస్తూ ఊరకోబోమని, పోరాటాలకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తెలిపారు. కంటైనర్ టెర్మినల్ తరలించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, మొండిగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వల్ల పనిచేస్తున్న రెండు వేలమంది ఉద్యోగులు, దీనిని ఆధారంగా చేసుకొని జీవనం సాగిస్తున్న పది వేల కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. బొగ్గు, బూడిద, కంటైనర్తో నెల్లూరు, ముత్తుకూరు కాలుష్యంతో ప్రజలు శ్వాస కోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నా, వైద్య చికిత్సల కోసం ప్రయివేట్ ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నా ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న వాటిని మాత్రం ఇక్కడే ఉంచి, నిరుద్యోగ యువతకు ఉపాధి కలిగిస్తున్న, వేల కుటుంబాలకు జీవనోపాదిగా ఉన్న కంటైనర్ టెర్మినల్ మాత్రం వేరే ప్రాంతానికి తరలిస్తూ నిర్ణయం తీసుకోవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టివివి ప్రసాద్, కె.అజయ్ కుమార్, పలువురు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

- రెవెన్యూ సర్వీసుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు
- తహశీల్దార్ రమణయ్య కుటుంబ సభ్యులకు పరామర్శ

రమణయ్య కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - నందిగాం (శ్రీకాకుళం)

తహశీల్దార్ సనపల రమణయ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రెవెన్యూ సర్వీసుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం దిమిలాడలో రమణయ్య కుటుంబ సభ్యులను బుధవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్యకు పాల్పడిన వారు ఎంతటివారైనా శిక్ష పడేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. తహశీల్దార్ కుటుంబానికి రెవెన్యూ సర్వీసుల సంఘం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రయోజనాలను త్వరితగతిన వచ్చేలా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. రెవెన్యూ అసోసియేషన్ తరుపున రూ.రెండు లక్షలను కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో రెవెన్యూ అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు త్రినాథ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బివివిఎన్ రాజు, కోశాధికారి జివిఎల్ఇ శ్రీనివాసరావు, శ్రీకాకుళం, పలాస డివిజన్ల అధ్యక్షులు సనపల కిరణ్ కుమార్, ఆర్ రామారావు పాల్గొన్నారు.

సంపాదకీయం

ప్రజాస్వామిక ఆకాంక్ష

పాకిస్తాన్ ఎన్నికల ఫలితాలు ఆ దేశ ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలకు అద్దం పడుతున్నాయి. జైలులో ఉన్న ఆ దేశ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఎన్నికల ఫలితాల తరువాత అత్యంత ప్రజాదరణ ఉన్న నేతగా ఆవిర్భవించారు. ఆయనను, ఆయన పార్టీని ఎన్నికల బరిలోకి దిగకుండా చూడటానికి సైన్యం చేయని కుట్ర లేదు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడానికి చాలా ముందే 2023 మే నెల నుండే ఆయన జైలులో ఉన్నారు. రకరకాల కేసుల్లో ఆయనకు జైలు శిక్ష పడింది. ఇప్పటికీ ఆయన మీద కేసులు పెడుతూనే ఉన్నారు. ఆయన పార్టీ పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) పేరునుగానీ, గుర్తు బ్యాటును గాని వినియోగించడానికి లేదంటూ నిషేధం విధించారు. సైన్యం తీసుకునే చర్యల భయంతో ఇమ్రాన్ పార్టీలోని ముఖ్యమైన నాయకుల్లో పలువురు పరారీలో ఉన్నారు. మరికొందరు జైలులో ఉన్నారు. మరోవైపు ఒకప్పుడు సైన్యానికి శత్రువుగా ఉన్న పాకిస్తాన్ ముస్లింలీగ్-ఎన్ (పిఎంఎల్-ఎన్) నేత నవాజ్ షరీఫ్ ఇప్పుడు అదే సైన్యం మద్దతుతో ఎన్నికల బరిలోకి దిగారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎన్నికల బరిలోకి దిగడమంటేనే కత్తి మీద సాము చేయడం! ఆ పనిని జైలు నుండే ఇమ్రాన్ చేస్తే, అక్కడి ప్రజానీకం స్పందించిన తీరు అపూర్వం! ఈ నెల ఎనిమిదిన జరిగిన ఎన్నికల్లో పాకిస్తాన్ లోని మొత్తం 12 కోట్ల మంది ఓటర్లలో సగానికిపైగా ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం 265 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో స్వతంత్రులు 101 స్థానాల్లో గెలుపొందారు. వీరిలో 93 మంది ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పిటిఐ బలపరచిన వారే! పార్టీ పేరును, గుర్తును ఉపయోగించడానికి వీలులేకపోవడంతో వీరంతా స్వతంత్ర అభ్యర్థులుగా, వేరువేరు గుర్తులతో పోటీ చేశారు. అదే, ఇతర పార్టీల మాదిరి సమాన అవకాశాలు ఇమ్రాన్‌ఖాన్ పార్టీకి కూడా దక్కి ఉంటే ఏం జరిగిఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. సైన్యం మద్దతుతో ఎన్నికల బరిలోకి దిగిన పిఎంఎల్-ఎన్‌కు 75 స్థానాలు, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) 54, కరాచీకి చెందిన ముత్తాహిదా క్వామి మూవ్‌మెంట్-పాకిస్తాన్‌కు 17 స్థానాలు దక్కాయి.

పాకిస్తాన్ ప్రజలు ఇచ్చిన తీర్పు ఏమిటో, వారి ఆకాంక్ష ఏమిటో స్పష్టంగానే తెలుస్తూనే ఉన్నా దానిని వమ్ము చేసే ప్రయత్నాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. రెండు, మూడు స్థానాల్లో నిలిచిన నవాజ్ షరీఫ్, భుట్టోల పార్టీలు పరస్పరం సహకరించుకునేలా సైన్యం ఒత్తిడి తెస్తోందన్న వార్తలు వస్తున్నాయి. తాను ప్రధానమంత్రి రేసు నుండి తప్పుకుంటున్నానంటూ పిపిపి నేత బేనజీర్ భుట్టో కుమారుడు బిలావల్ ప్రకటించారు. తాను కొత్త ప్రభుత్వంలో చేరనని, వెలుపలి నుండి బలపరుస్తానని ఆయన చెప్పారు. ఈ ప్రకటన వెలువడిన తరువాత తన సోదరుడు 72 ఏళ్ళ షెహబాజ్‌ను నూతన ప్రధాని పదవికి నవాజ్ షరీఫ్ నామినేట్ చేశారు. దీంతో షెహబాజ్ షరీఫ్ పాకిస్తాన్ నూతన ప్రధానిగా బాధ్యతలు స్వీకరించడం దాదాపు ఖాయమనే అంటున్నారు. అనూహ్యంగా తీసుకున్న ఈ నిర్ణయానికి కారణలేమిటో తెలియాల్సి ఉంది. మరోవైపు ఇండిపెండెంట్ అభ్యర్థులందరినీ ఒక కూటమిగా చేసి, ఇతర పార్టీలతో పొత్తుపెట్టుకుని ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఇమ్రాన్‌ఖాన్ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. అయితే, సైన్యం కనుసన్నల్లోనే అంతా జరగాల్సి ఉండటంతో ఆ ప్రయత్నాలు ఫలించడం సందేహమే!

ఇమ్రాన్‌ఖాన్‌కు వ్యతిరేకంగా సైన్యం తీసుకున్న చర్యల వెనుక అమెరికా హస్తం ఉందని చెబుతారు. ఉక్రెయిన్ యుద్ధం విషయంలో అమెరికాతో పాటు రష్యా, చైనాలతో కూడా సామరస్యంగా వ్యవహరిస్తామంటూ తీసుకున్న వైఖరి దీనికి కారణం. ఇస్లామాబాద్‌లో కుర్చీలో ఎవరున్నా తమ చెప్పు చేతల్లో ఉండాలని అమెరికా భావిస్తుందన్నది బహిరంగ రహస్యమే! ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలు ప్రజాభీష్టాన్ని స్పష్టం చేశాయి. మిలిటరీ పెద్దలు ఈ విషయం అర్థం చేసుకోవాలి. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలి. ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలకు పట్టం కట్టేలా ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలి. అంతర్జాతీయ సమాజం కూడా ఈ దిశలో ఒత్తిడి తీసుకురావాలి.

మహనీయుల మాట

సాంస్కృతిక రంగంపై పెట్టుబడిదారీ గుత్తాధిపత్యాన్ని బద్దలుగొట్టడానికి కార్మిక వర్గం ప్రజా పోరాటం నడపాలి. మేధావుల్లో అత్యుత్తములు, నిజాయితీపరులను తమ వైపు ఆకర్షించి ఇతరులను తటస్థంగా వుంచేందుకు జరగాల్సిన పోరాటం అది.

- రాల్ఫ్ ఫాక్స్,
రచయిత, పాత్రికేయుడు.

విశ్లేషణ

అద్వానీకి భారతరత్న ఇవ్వడం వెనుక...

వి.బి. పరమేశ్వరన్

మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం...బిజెపి నేత, మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీని దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో సత్కరించింది. మండల్ రాజకీయాలను ప్రవేశపెట్టి అత్యంత వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు తీసుకొచ్చిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న లభించిన 11 రోజుల తర్వాత అద్వానీకి భారతరత్న వరించింది. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం తర్వాత ఈ రెండు భారతరత్న అవార్డులను ఊహించని విధంగా ప్రకటించారు. అసంపూర్తిగా ఉన్న ఆలయాన్ని హడావుడిగా ప్రారంభించారని శంకరాచార్య స్వామి స్వయంగా విమర్శలు గుప్పించారు. అవార్డుల ప్రకటనలోనూ అదే హడావుడి కనిపిస్తోంది. దీనికి ఒక్కటే కారణం. ఏప్రిల్, మే నెలల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల హడావిడే ఇది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలనే తపనలో భాగంగానే భారతరత్న అవార్డు ప్రకటనలు వెలువడుతున్నాయి. అద్వానీకి మోడీ అకస్మాత్తుగా భారతరత్న ప్రకటించడానికి కారణం ఏమిటి? ఈ ప్రశ్నకు సమాధానం వెతికే ముందు అద్వానీ ఎవరో తెలుసుకుందాం.

అద్వానీ 1927లో పాకిస్తాన్ వాణిజ్య రాజధాని కరాచీలో సింధీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. క్రిస్టియన్ చర్చి ఆధ్వర్యంలో నడిచే సెయింట్ పాట్రిక్స్ స్కూల్లో చదువుకునారు. పద్నాలుగేళ్ల వయసులో ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఆయన పాకిస్తాన్‌లో ఉన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నట్లు నేను వినలేదు. 1947లో అద్వానీ కుటుంబం బొంబాయికి వచ్చింది. 1951లో శ్యామా ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంలో అఖిల భారతీయ జనసంఘ్ (బిజెఎస్) స్థాపించినప్పుడు, అద్వానీ దానిలో క్రియాశీల సభ్యునిగా మారారు. మొదట రాజస్థాన్‌లో పనిచేశారు. 1960ల ప్రారంభంలో, కార్యకలాపాల కేంద్రాన్ని ఢిల్లీకి మార్చారు. ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక 'ఆర్గనైజర్' సంపాదకీయ విభాగంలో ఏడేళ్లపాటు పనిచేశారు. 1972లో జన్‌సంఘ్ అధ్యక్షుడయ్యారు. 1980లో వాజ్‌పేయి నాయకత్వంలో బిజెపి ఏర్పాటయ్యాక, ఆ పార్టీ వ్యవస్థాపక నాయకుల్లో ఆయన ఒకరిగా మారారు. మూడు సార్లు (1986-91, 1993-98, 2004-05) బిజెపి అధ్యక్ష పదవిని అలంకరించారు. లోక్‌సభకు ఏడు సార్లు, రాజ్యసభకు నాలుగు సార్లు సభ్యుడిగా ఉన్నారు. ఎమర్జెన్సీ తర్వాత అధికారంలోకి వచ్చిన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో ప్రసార శాఖ మంత్రి అయ్యారు. వాజ్‌పేయి క్యాబినెట్‌లో హోం మంత్రి (1998-2004)గాను, 2002 నుంచి 2004 వరకు ఉపప్రధానిగా పనిచేశారు. 1984లో లోక్‌సభలో కేవలం రెండు సీట్లతో కేంద్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకొచ్చిన నాయకుడు ఎవరని ప్రశ్నిస్తే... అద్వానీ తప్ప మరో సమాధానం చెప్పలేరు. సంఘ్ పరివార్ అద్వానీకి రెండవ సర్దార్ పటేల్, నయా సర్దార్ పటేల్ అనే బిరుదులను కూడా ఇచ్చింది. కానీ బిజెపి ఎదగడానికి అద్వానీ అనుసరించిన పద్ధతులు భారతదేశానికి వినాశకరమైనవి.

మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన, ఇందిరా గాంధీ ప్రభుత్వానికి సమర్పించిన, బి.పి మండల్ కమిషన్ నివేదికను 1990లో వి.పి.సింగ్ ప్రభుత్వం అమలు చేసింది. దీని ప్రకారం ఒబిసి కేటగిరీకి 27 శాతం రిజర్వేషన్లు కల్పించారు. అయితే 12 ఏళ్ల క్రితం బీహార్ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ 26 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టారు. బీహార్‌లో మహా దళితులనే అత్యంత వెనుకబడిన వర్గానికి రిజర్వేషన్లు కల్పించి నితీష్ కుమార్ కూడా విజయం సాధించారు. 'ఇండియా'తో పొత్తు నుంచి నితీష్ కుమార్‌ను బయటకు లాగేందుకు చేపట్టిన 'ఆపరేషన్ బీహార్' పథకంలో భాగంగా కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న లభించింది. బిజెపి భారతరత్నను సామాజిక న్యాయం కోసం కాక అధికారం కోసం ఆయుధంగా ఉపయోగిస్తున్నది.

సామాజిక న్యాయం అనేది ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి నినాదం కాదు. అందుకే వి.పి.సింగ్ హయాంలో మండల్ కమిషన్ రిపోర్టు అమలులోకి రాగానే అద్వానీ రథయాత్రతో ముందుకు వచ్చారు. హిందువులను ఏకతాటిపైకి తెచ్చి అధికారం చేజిక్కించుకోవాలనే బిజెపి వ్యూహానికి మండల్ కమిషన్, రిజర్వేషన్లు అడ్డంకిగా నిలిచాయి. అందుకే రాముడి పేరుతో బిజెపికి హిందూ ఓట్లు రాబట్టాలనే లక్ష్యంతో 1990 సెప్టెంబర్ 25న గుజరాత్‌లోని సోమనాథ దేవాలయం నుంచి రామరథ యాత్ర ప్రారంభమైంది. అక్టోబర్ 30న అయోధ్యలో రథయాత్ర ముగిసేలా నిర్వహించారు. ఈ యాత్రకు అద్వానీ దర్శకుడు, నిర్మాత, నటుడు. ఈ టయోటా రథయాత్ర లక్ష్యం దేశ ప్రజలను హిందువులు, ముస్లింలు అని రెండుగా విభజించి బిజెపి తో మెజారిటీ ఓట్లను పొందడమే. ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి లు తమ లక్ష్యాన్ని సాధించేందుకు జాతా సాగిన అన్ని మార్గాలోను మత అల్లర్లను సృష్టించాయి.

ఈ యాత్రలో వివిధ ప్రాంతాల్లో జరిగిన మత అల్లర్లలో 564 మంది చనిపోయారు. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 224 మంది ప్రాణాలు కోల్పోయారు. గుజరాత్‌లో 99 మంది, కర్ణాటకలో 88 మంది, రాజస్థాన్‌లో 52 మంది మరణించారు (ది వైర్ ప్రచురించింది). రామ రథ యాత్ర జనయాత్రగా మారిందని పేర్కొంటూ, అద్వానీ మందిర్ వహీ బనాయేంగే (బాబ్రీ మసీదు ఉన్న స్థలంలోనే ఆలయం నిర్మిస్తారు) కౌన్ రోకేగా, కౌన్సీ సర్కార్ రోఖ్నీ వాలీ హై (ఎవరు ఆపగలరు, ఏ ప్రభుత్వం ఆపుతుంది) అంటూ సవాల్ విసిరారు.

ఆ రోజు అయోధ్యలో లౌకిక రాజ్యం కూలిపోయింది. బాబ్రీ మసీదు కూల్చివేత కేసులో అద్వానీ నిందితుడైనప్పటికీ ఆ తర్వాత నిర్దోషిగా విడుదలయ్యారు. అయితే, రామ మందిర నిర్మాణానికి మార్గం సుగమం చేసిన 2019 నాటి సుప్రీంకోర్టు తీర్పు కూడా ...బాబ్రీ మసీదు కూల్చివేత క్రిమినల్ నేరమని నిర్ద్వంద్వంగా ప్రకటించింది. ఆ నేరపూరిత చర్యకు పాల్పడిన అద్వానీని భారతరత్నతో సత్కరిస్తున్నారు.



ఈ రథాన్ని బీహార్‌లోని సమస్తిపూర్‌లో నిలిపివేశారు. అద్వానీ అక్టోబర్ 10, 1990 తెల్లవారుజామున అరెస్ట్ అయ్యారు. ఈ రామ్‌రథాన్ని ఏ ప్రభుత్వం అడ్డుకోగలదన్న అద్వానీ ప్రశ్నకు బీహార్ లోని లాలూ ప్రసాద్ యాదవ్ ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. రథయాత్ర ఆపడానికి ముందు లాలూ ప్రసాద్ చేసిన ప్రసంగం మతవాదుల రాజకీయాలను బట్టబయలు చేసింది.

రథయాత్రను అడ్డుకున్నందుకు వి.పి.సింగ్‌కు బిజెపి మద్దతు ఉపసంహరించుకుంది. విశ్వాస పరీక్షలో బిజెపితో పాటు కాంగ్రెస్ కూడా ఓటు వేసింది. వి.పి.సింగ్ ప్రభుత్వం కూలిపోయింది. మండల్ కమిషన్ నివేదికను అమలు చేసిన నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని గద్దె దించాలనే లక్ష్యాన్ని బిజెపి, అద్వానీ సాధించారు. దీని తరువాత, 1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదు కూల్చివేయబడింది. అద్వానీ, మురళీ మనోహర్ జోషి, ఉమాభారతి అయోధ్యలో బాబ్రీ మసీదు మినార్లు కూలిపోయినప్పుడు కరసేవకులకు నాయకత్వం వహించారు. శతాబ్దాల నాటి బాబ్రీ మసీదు శిథిలాల కుప్పగా మారడంతో ఉమాభారతి జోషిని కౌగిలించుకుని ఆనందోత్సాహాలతో నృత్యం చేశారు.

ఆ రోజు అయోధ్యలో లౌకిక రాజ్యం కూలిపోయింది. బాబ్రీ మసీదు కూల్చివేత కేసులో అద్వానీ నిందితుడైనప్పటికీ ఆ తర్వాత నిర్దోషిగా విడుదలయ్యారు. అయితే, రామ మందిర నిర్మాణానికి మార్గం సుగమం చేసిన 2019 నాటి సుప్రీంకోర్టు తీర్పు కూడా బాబ్రీ మసీదు కూల్చివేత క్రిమినల్ నేరమని నిర్ద్వంద్వంగా ప్రకటించింది. ఆ నేరపూరిత చర్యకు పాల్పడిన అద్వానీని భారతరత్నతో సత్కరిస్తున్నారు.

అనంతరం అద్వానీ స్పందిస్తూ బాబ్రీ మసీదు కూల్చివేత తన జీవితంలో చీకటి రోజు అన్నారు. ఆ బ్లాక్ డే అద్వానీ స్వీయ సృష్టి. అందుకు భారతరత్నను ప్రదానం చేస్తారా?

అద్వానీ రామ రథయాత్రతో రాజకీయంగా భారీ లాభాలు ఆర్జించిన ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి లు ప్రాణప్రతిష్ట వేడుకలో పాల్గొనకుండా అద్వానీని అగౌరవపరచడం కూడా దేశం చూసింది. అద్వానీ, మురళీ మనోహర్ జోషిల ఉనికిని ఆలయ ట్రస్టు కోరుకోవడం లేదని మోడీకి అత్యంత విశ్వసనీయుడైన చంపత్రాయ్ తొలిసారిగా స్పష్టం చేశారు. ఇది వివాదాస్పదంగా మారడంతో విశ్వహిందూ పరిషత్ నేతలు అద్వానీ, జోషిలను ఆహ్వానించినా వారు కార్యక్రమానికి హాజరు కాలేదు.

శంకరాచార్య స్వామి, అద్వానీ, జోషిలను ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నుంచి తప్పించడంపై యు.పి లోని బ్రాహ్మణులు కలత చెందారు. ఇది ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతుందని బిజెపి ఆందోళన చెందుతోంది. ఇది కూడా అద్వానీకి భారతరత్న ఇవ్వాలని మోడీని ప్రేరేపించి ఉండవచ్చు.

అద్వానీకి భారతరత్న ఇవ్వడాన్ని సమర్థించడంలో మోడీకి వ్యక్తిగతంగా, పార్టీ అధినేతగా ఎలాంటి ఇబ్బంది లేదు. వాస్తవానికి గుజరాత్‌లో ముఖ్యమంత్రి పీఠాన్ని చేజార్చుకోబోతున్న సమయంలో మోడీకి కుర్చీని కట్టబెట్టింది అద్వానీ. 2002లో గోద్రా ఘటన నేపథ్యంలో 2000 మందికి పైగా ముస్లింలను చంపిన అల్లర్ల సమయంలో నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు. అప్పుడు వాజ్‌పేయి రాజధర్మాన్ని పాటించాలని మోడీని కోరారు. అదే ఏడాది గోవాలో జరిగిన బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశంలో వాజ్‌పేయి మోడీకి రాజధర్మాన్ని గుర్తు చేశారు.

ఆ రోజు మోడీని కాపాడింది బిజెపికి ఉక్కు మనిషి, అతివాది అని పేరు తెచ్చుకున్న అద్వానీ. వాజ్‌పేయి ఎత్తుగడ గురించి ముందే తెలుసుకున్న అద్వానీ... మోడీ వల్లే రాజీనామా చేస్తున్నట్లు స్వయంగా చెప్పుకున్నారు. 'హిందూ హృదయ చక్రవర్తి'గా భావించే మోడీని మార్చడం సరికాదన్న ప్రచారానికి బలం చేకూరుస్తూ అద్వానీ తెరపైకి వచ్చారు. నేషనల్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌లో మెజారిటీ ఇటువైపు ఉండటంతో మోడీని తొలగించాలనే అభిప్రాయాన్ని వాజ్‌పేయి విరమించుకున్నారని 'ది హిందూ'లో రిపోర్టర్ నీనా వ్యాస్ రాశారు. దీన్నిబట్టి 2002లో మోడీ ముఖ్యమంత్రి పదవిని కాపాడింది అద్వానీ అని స్పష్టమవుతోంది. కానీ ఆ అద్వానీని తిరస్కరించి 2014లో మోడీ ప్రధాని అభ్యర్థిగా మారారు.

వాజ్‌పేయి 2004లో 'భారతదేశం వెలిగిపోతోంది' అంటూ ఎన్నికల బరిలోకి దిగారు. బిజెపి ఘోరంగా విఫలమైన తర్వాత వాజ్‌పేయి శకం ముగిసింది. 2009 ఎన్నికల్లో అద్వానీని హైలైట్ చేస్తూ బిజెపి ఎన్నికలను ఎదుర్కొంది. అంతకన్నా దారుణమైన ఓటమితో బిజెపిలో అద్వానీ శకానికి తెర పడింది. కానీ నాయకత్వ స్థానం నుంచి తప్పుకునేందుకు అద్వానీ సిద్ధంగా లేరు. ఆర్‌ఎస్‌ఎస్ తన ప్రచారకర్త మోడీని ముందుంచి 2014 లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కొనేందుకు మార్గం సుగమం చేసినప్పటికీ అద్వానీ ఆశలు వదులుకోవడానికి సిద్ధంగా లేరు. 2013లో గోవాలో జరిగిన బిజెపి జాతీయ కార్యవర్గంలో మోడీని ప్రధాని అభ్యర్థిగా అధికారికంగా ప్రచారం చేశారు. ఆ సమావేశానికి అద్వానీ హాజరు కానప్పటికీ, గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేశారు. సొంతంగా మెజారిటీ సాధించి మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటయ్యాక... అద్వానీ స్థానం కనీవినీ ఎరుగని విధంగా సలహా మండలిలో కనిపించింది. అద్వానీకి వెనక్కి తగ్గడం తప్ప మరో మార్గం లేదు.

అద్వానీ పాలకుడిగా కూడా పూర్తిగా విఫలమయ్యాడు. ఆయన కాలంలోనే భారత పార్లమెంటుపై చరిత్రలో తొలిసారిగా ఉగ్రదాడి జరిగింది. 2021 డిసెంబర్ 13న దాడి జరిగినప్పుడు పార్లమెంటు భవనంలోని పాత్రికేయులలో ఈ రచయిత ఒకరు. 22 ఏళ్ల తర్వాత బిజెపి అగ్రనేత అమిత్ షా హోంమంత్రిగా ఉన్నప్పుడు పార్లమెంటులో మరోసారి దాడికి పాల్పడ్డారు. కార్గిల్ యుద్ధం (మే-జులై 1999) కూడా అద్వానీ హయాంలోనే జరిగింది. లాహోర్ బస్సు యాత్ర తర్వాత పాకిస్తాన్ సైన్యం కార్గిల్‌లోకి ప్రవేశించింది. అద్వానీ ఆధ్వర్యంలోని ఇంటెలిజెన్స్ దీనిని ముందుగానే పసిగట్టలేకపోయింది. ఇది చరిత్రలో అతి పెద్ద ఇంటెలిజెన్స్ వైఫల్యాలలో ఒకటి. అదే విధంగా దేశం అవమాన భారంతో తలవంచాల్సిన కాందహార్ ఘటన కూడా అద్వానీ హోంమంత్రి అయ్యాక జరిగింది. ఆఫ్ఘనిస్థాన్‌కు ప్రత్యేక విమానంలో మసూద్ అన్సార్ సహా ఉగ్రవాదులను రక్షించిన ఘటన లోహ్ పురుష్ అద్వానీ ప్రతిష్ఠకు మచ్చ. ముంబై ఉగ్రదాడి వెనుక వున్నది...బిజెపి ప్రభుత్వం అప్పట్లో రక్షించిన ఉగ్రవాదులే. అలాంటి పాలకుడికి దేశ అత్యున్నత పౌర పురస్కారం ఇచ్చి గౌరవించడం ఏమిటి?

చివరిగా ఇంకొక్క విషయం ప్రస్తావించుకుందాం. సంఘ్ పరివార్‌లు విభజన రాజకీయాల వాదులు. దేశంలో విభజన రాజకీయాలకు మొదట బీజం వేసింది సావర్కర్, హిందుత్వ రాజకీయ నాయకులు. కానీ ముస్లిం లీగ్, దాని నాయకుడు మహమ్మద్ అలీ జిన్నా విభజనకు బీజాలు వేశారని వారు ప్రచారం చేస్తారు. అయితే ఈ జిన్నాను గొప్ప నాయకుడని, సెక్యులర్ నేతగా అభివర్ణించింది అద్వానీయే. జిన్నా ప్రస్తావన సాధారణంగా వాజ్‌పేయి కంటే సాధారణ ప్రజలకు మరింత ఆమోదయోగ్యమైనదిగా మారడానికి, మితవాదిగా అతని ఇమేజ్‌ను మార్చడానికి అద్వానీ ఉద్దేశపూర్వక ప్రయత్నంలో భాగంగా పరిగణించబడుతుంది. 2004లో లోక్‌సభ ఎన్నికల్లో వాజ్‌పేయి పూర్తిగా ఓడిపోయినప్పుడు అద్వానీ చేసిన వ్యాఖ్యలు ఈ అంచనాను నొక్కి చెబుతున్నాయి. 2005లో పాక్ పర్యటన సందర్భంగా అద్వానీ ఈ వ్యాఖ్య చేశారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు ఆగ్రా సమ్మిట్ విజయవంతం కాకుండా అడ్డుకోవడానికి అద్వానీ (నీనా వ్యాస్ 'ది వైర్'కి వెల్లడించినట్లు), జిన్నాను ప్రశంసించిన సంగతి కూడా గుర్తుంచుకోండి. అంటే విభజన రాజకీయాలకు కారకులైన వినాయక్ దామోదర్ సావర్కర్, మహమ్మద్ ఆలీ జిన్నా ఇద్దరినీ ఆరాధించే అద్వానీకి భారతరత్న ఇవ్వడం ఎంతవరకు సమంజసం? చరిత్రలో మోడీని నిలదీసే సమయం వస్తుందని ఆశిద్దాం.

('పేట్రియాట్ వీక్లీ' నుండి)

వ్యాఖ్య

లక్షాధికారి అక్కలా...!

శారద

ఎన్నికల వేళ ఓట్ల కోసం మహిళలను మునగ చెట్టు ఎక్కించేస్తుంటారు పాలకులు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంగా మీడియాను ఉద్దేశించి (పత్రికా గోష్ఠి కాదు) ప్రధాని మోడీ మాట్లాడుతూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ బ్రహ్మాండమైన నారీ శక్తి (మహిళా సాధికారత) అవుతుందని చెప్పారు. నిజానికి ఆమె ప్రవేశపెట్టింది ఓట్ ఆన్ అకౌంట్ తప్ప బడ్జెట్ కాదు. ఎనభై మూడు లక్షల స్వయం సహాయక బందాలలో తొమ్మిది కోట్ల మంది ఉన్నారని, వారిలో కోటి మంది ఎంతో మందికి స్ఫూర్తినిస్తూ చిన్న చిన్న వ్యాపారాలతో లక్షాధికారి అక్కలు (లక్‌పతి దీదీ)గా మారినట్లు, మూడు కోట్ల మందిని లక్‌పతి దీదీలుగా మార్చనున్నట్లు తాత్కాలిక బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ చెప్పారు. దీనికి పండగ చేసుకోవాలని ప్రధాని మోడీ గారు ముక్తాయింపు ఇస్తున్నారు.

ఏ దేశంలోనైనా ఎందరు మహిళలు శ్రామికశక్తిలో ఉన్నారన్నది ఒక గీటురాయిగా చూస్తారు. దేశంలో 2022-23లో నియమిత కాల కార్మిక శక్తి సర్వే ప్రకారం మహిళలు అంతకు ముందుతో పోలిస్తే 4.2 శాతం పెరిగి యూజువల్ స్టేటస్ లెక్కింపు అవగాహన ప్రకారం 37 శాతానికి చేరినట్లు కేంద్ర ప్రభుత్వం గతేడాది అక్టోబరు తొమ్మిదిన ప్రకటించింది. ఈ పదానికి అర్థం ఏమిటి ? ఉదాహరణకు సర్వే చేసినపుడు అతడు/ఆమె సదరు ఏడాదిలో తాను ఏడు నెలల పాటు పని చేసినట్లు లేదా పనికోసం అందుబాటులో ఉన్నట్లు గానీ, పని కావాలని కోరినట్లయితే శ్రామికశక్తిలో ఉన్నట్లు లెక్కవేస్తారు. అందుకే ఇది అంకెల గారడీ అని చెప్పాల్సి వస్తోంది. ఒక్కసారిగా ఇంత పెరుగుదల ఎలా సాధ్యమైంది అంటే నరేంద్రమోడీ అమలు జరుపుతున్న నైపుణ్యవృద్ధి, మహిళా అనుకూల విధానాలు, మహిళల నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి ఫలితమని రకీమని చెబుతారు.

ప్రభుత్వం ప్రకటించిన సమాచారాన్ని విశ్లేషించిన పరిశోధకులు చెబుతున్న అంకెలకు వీటికి పొంతన కుదరటం లేదు. అందుకే ప్రభుత్వ ప్రకటనలను జుమ్లా (అవసరానికి ఏదో చెబుతుంటాం) అనాల్సి వస్తోంది. ఇండియా టుడే వెబ్‌సైట్ 2023 జూన్ పదకొండున రోషిణీ చక్రవర్తి రాసిన విశ్లేషణకు 'భారత్‌లో తగ్గుతున్న మహిళా శ్రామికులు, ఎందుకు పని చేయటం లేదు?' అనే శీర్షిక పెట్టింది. భారత్‌లో వేతనాలు చెల్లించే ఉపాధిలో

మహిళలు ఇరవై శాతానికి లోపుగానే ఉన్నట్లు ప్రపంచ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) నివేదికను దానిలో ఉటంకించారు. ఐఎల్‌ఓ నివేదిక ప్రకారం ఉపాధిలో కేవలం 19.2 శాతం మంది మాత్రమే మహిళలు ఉండగా పురుషుల్లో 70.1 శాతం ఉన్నారు. ప్రపంచ ఆర్థిక వేదిక లింగ అసమానతల నివేదిక 2022 ప్రకారం 146 దేశాల జాబితాలో 135వ స్థానంలో భారత్ ఉంది. ప్రపంచ శ్రామిక శక్తిలో లింగ సమానత్వం రావాలంటే 132 సంవత్సరాలు పడుతుందని ఆ నివేదిక పేర్కొన్నది. అట్టడుగున్న ఉన్న మన దేశానికి ఇంకా ఎక్కువ వ్యవధి పడుతుందని వేరే చెప్పనవసరం లేదు.

అరబ్బు, ఇస్లామిక్ దేశాల్లో ప్రముఖ మీడియా సంస్థ అల్ జజీరా. అది 2023 ఏప్రిల్ పదిన ఒక విశ్లేషణ ప్రచురించింది. 'జనాభాలో భారత్ దూసుకుపోతున్నా శ్రామిక శక్తిలో తగ్గుతున్న మహిళలు' అని పేరు పెట్టింది. ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ ఉన్న భారత్ మహిళా శ్రామిక శక్తిలో ప్రపంచంలోని అతి తక్కువ 20 దేశాల్లో ఒకటిగా ఉందని, గత కొద్ది సంవత్సరాలుగా తగ్గుతున్నట్లు పేర్కొన్నది. పెరుగుతున్న జనాభాకు ప్రత్యేకించి మహిళలకు ఉపాధిని చూపటంలో విఫలమైతే భారత్‌కు అది గుదిబండగా మారుతుంది. అధికారిక సమాచారాన్ని విశ్లేషించినపుడు 2004లో గరిష్ఠంగా 35 శాతం మంది మహిళలు ఉపాధి పొందగా 2022 నాటికి అది 25 శాతానికి తగ్గినట్లు అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయానికి చెందిన ఆర్థికవేత్త రోజా అబ్రహం చెప్పిన అంశాన్ని అల్ జజీరా ఉటంకించింది. సిఎంఐఇ ఉపాధి నిర్వచనం ప్రకారం 2022లో పని చేసే వయస్సులో ఉన్నవారిలో కేవలం పదిశాతం మంది మాత్రమే (3.9 కోట్ల మంది మహిళలు మాత్రమే) పని చేస్తూ ఉండటం లేదా పని కోసం ఎదురు చూస్తున్నవారున్నారని, అదే పురుషుల విషయానికి వస్తే 36.1 కోట్ల మంది ఉన్నట్లు పేర్కొన్నది. పని చేయగలిగిన వయస్సు వారి పెరుగుదలకు అనుగుణంగా ఉపాధి పెరగటం లేదని, గత దశాబ్దిలో మంచి ఉద్యోగాలు గణనీయంగా తగ్గినట్లు, మహిళలు తక్కువ వేతనాలతో పని చేయటం కంటే ఇంటి దగ్గర ఉండి ఇల్లు, పిల్లలను చూసుకోవటం మరింత లాభదాయకమని వారి కుటుంబాలు భావిస్తున్నాయని సిఎంఐఇ డైరెక్టర్ మహేష్ వ్యాస్ చెప్పిన మాటలను ఉటంకించింది.

ఇక లక్షాధికారి అక్క (లక్‌పతి దీదీ) పథకం గురించి చూద్దాం. రెండు కోట్ల మంది లక్షాధికారులైనట్లు నిర్మలమ్మ చెప్పారు. ఈ పథకాన్ని పర్యవేక్షిస్తున్న గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ వెబ్‌సైట్‌లో ఫిబ్రవరి రెండవ తేదీన ఉన్న సమాచారం ప్రకారం స్వయం సహాయక బృందాలలో ఉన్న మహిళలు 9 కోట్ల 17 లక్షల రెండు వేల 245 మంది. వీరిలో ఏడాదికి పాతిక వేల కంటే తక్కువ ఆదాయం వచ్చిన వారు 44,72,431 (ఐదు శాతం) మంది, ఇరవై అయిదు నుంచి 60 వేలకు వరకు వచ్చిన వారు 3,99,16,213 (48శాతం) మంది, అరవై ఒకటి నుంచి లక్ష వరకు రాబడి వచ్చిన వారు 2,43,09,855 (29 శాతం) మంది, లక్షకు పైగా వచ్చిన లక్షాధికారి అక్కల సంఖ్య 1,42,53,969 (17 శాతం)గా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2023 ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లో ఉన్నాయని చెబుతున్న కనీస వేతనాల ప్రకారం నైపుణ్యం లేని వారికి నెలకు రూ.12,344, నైపుణ్యం కలిగిన వారికి రూ.13,844, అధిక నైపుణ్యం కలిగిన వారికి రూ.14,844 కంటే తక్కువ చెల్లించటానికి లేదు. వీరిలో స్వయం సహాయక బృందాల మహిళలను ఏ తరగతిలో చేరిస్తే ఆ మేరకు ఏడాదికి వారికి రావాల్సిన కనీస వేతనాల రాబడి వరుసగా రూ.1,48,128, రూ.1,66,128, రూ.1,78,128గా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో లక్షాధికారి అక్కల పరిస్థితి చూస్తే 89,56,262 మందిలో ఏడాదికి రూ.పాతికవేల కంటే తక్కువ వచ్చే వారు ఎనిమిది శాతం, పాతిక నుంచి అరవై వేల మధ్య వారు 39, అరవై నుంచి లక్ష వచ్చే వారు 37, అంతకు మించి వస్తున్నట్లు చెబుతున్నవారు 17 శాతం (దేశ సగటుతో సమానం) ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అంగన్‌వాడీలను జగన్ సర్కార్ అధిక నైపుణ్యం కలిగిన వారిగా పరిగణించి, తాము ప్రకటించిన కనీస వేతనాలు అమలు జరిపి ఉంటే నలభై రోజులకు పైగా వారు సమ్మె చేసి ఉండే వారు కాదు, లక్షలాది మంది పిల్లలు, పోషకాహారం అందాల్సిన మహిళలను ఇబ్బంది పెట్టి ఉండేవారు కాదు (అంగన్‌వాడీలకు నైపుణ్యం లేకపోతే ఆ బాధ్యతల్లో నియమించరు.).

ఆంధ్రప్రదేశ్‌లో సర్వే చేసిన యాంకర్ పరిశోధన సంస్థ 2022 డిసెంబరులో నివేదించిన ప్రకారం ప్రకాశం జిల్లా గ్రామీణ ప్రాంతాలలో గౌరవ ప్రదమైన జీవనంలో ఒక భోజనానికి అయ్యే ఖర్చును రూ.81.89గా లెక్కించింది. కుటుంబంలో నలుగురు ఉంటే స్కూల్లో ఉన్న పిల్లలకు ఉచిత భోజనం ఉన్నందున ఆ మేరకు తగ్గిస్తే రూ.79.16కు తగ్గుతుంది.ఈ లెక్కన ఒక మనిషికి నెలకు రూ.2,408, కుటుంబానికి రూ.9,632 అవుతుంది. ఇవిగాక బట్టలు, ఇతర అవసరాలను లెక్కిస్తే అవి అదనం. ఆ సంస్థ వేసిన అంచనా ప్రకారం ప్రకాశం జిల్లాలో ఒక కుటుంబానికి గౌరవ ప్రదమైన జీవన రాబడి నెలకు రూ.25,269 ఉండాలని, జీవన వేతనం రూ.16,077 ఉండాలని పేర్కొన్నది.

పైన పేర్కొన్న వివరాల ప్రకారం లక్షాధికారి అక్కతో పాటు కుటుంబంలో మరొక సంపాదన వ్యక్తి ఉన్నప్పటికీ వచ్చే రాబడి సరిపోతుందా ? గౌరవ ప్రదమైన జీవనానికి అవసరమైన రాబడి లేదు గనుకనే పోషకాహార లోపంతో పిల్లలు, మహిళలు ఉన్నారు. దానికి పక్కా నిదర్శనం రక్తహీనత ముక్త భారత్‌గా రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం పిలుపు ఇవ్వటమే. జాతీయ ఆరోగ్య సర్వే 2019-21లో సేకరించిన సమాచారంతో అంతకు ముందు సర్వే వివరాలతో పోలిస్తే దేశంలో ఆర్లే లోపు పిల్లలు, 15-49 సంవత్సరాల మధ్య ఉన్న గర్భిణులు, మొత్తం మహిళల్లో రక్తహీనత పెరిగింది. ఓట్ల కోసం మహిళలను మునగ చెట్టు ఎక్కించాలని చూస్తారు. స్వయం సహాయక బృందాల ద్వారా లక్షాధికారి అక్కలు తయారైతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ఏలుబడిలోనే మొత్తం పరిస్థితి మారిపోయి ఉండేది. అందువలన తుపాకి రాముడి మాటలను నమ్మితే మరోసారి మోసపోవటమే!

★

కవిత్వం

కదిలింది పల్లె జీవితం!!

మట్టిని చెరబట్టే
చట్టాలను నిలదీస్తూ..
మూగ నేల గొంతయి
నిలదీస్తూ, నినదిస్తూ
దిక్కులన్ని పిక్కటిల్ల
ఢిల్లీ గుండె దద్దరిల్ల
రగిలింది రైతు భారతం
కదిలింది పల్లె జీవితం
భూమి.. పంట.. రైతు బంధాన్ని తెంచేసి..
జై కిసాన్ నినాదాన్ని భవితలో చెరిపేసి..
దేశానికి వెన్నెముక రైతే అంటూ..
ఆ వెన్నెముకను విరిచేసే
చట్టాలివి అంటూ..
రగిలింది రైతు భారతం
కదిలింది పల్లె జీవితం!
కౌలుదారు.. పాలేరుగా
రైతు మారిపోవాలా?
అన్నదాత అన్న పేరు
రైతు మరచిపోవాలా?
కార్పొరేట్ల చుట్టాలుగా
తెచ్చిన ఈ చట్టాలు
మోడీ సర్కారు
బిగించిన చట్రాలేనని
రగిలింది రైతు భారతం
కదిలింది పల్లె జీవితం!
పొగ మంచు, చలిగాలులు
అడుగడుగున బారికేడ్లు!
జల ఫిరంగులు, లాఠీలు,
భాష్పవాయు గోళాలు!
దాడులెన్ని చేస్తున్నా
దారులే మూసేస్తున్నా!
రగిలింది రైతు భారతం
కదిలింది పల్లె జీవితం!!

- నల్లి ధర్మారావు,
సెల్ : 76609 67313

ఇసుక అక్రమ మైనింగ్ వాస్తవమే

- హైకోర్టుకు తెలిపిన కేంద్ర అటవీశాఖ

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలో ఇసుక అక్రమంగా మైనింగ్ జరుగుతోందని కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖ (ఎంఒఇఎఫ్) బుధవారం హైకోర్టుకు నివేదించింది. జెసికెసి ప్రాజెక్ట్ అండ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ భారీ మిషన్లతో ఇసుక అక్రమ మైనింగ్ చేస్తోందని ఎంఒఇఎఫ్, కేంద్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిర్ధారించింది. వారి అధికారులు చెన్నై ఎన్‌జిటి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఇసుక రీచ్‌లను పరిశీలించిందని చెప్పింది. దీనికి సంబంధించిన ఫొటోలు, నకిలీ బిల్ పుస్తకాల ఆధారాలను సేకరించిందని తెలిపింది. ఈ మేరకు నివేదికను ఎన్‌జిటికి అందజేస్తున్నట్లు హైకోర్టుకు కేంద్రం తరపు అడ్వకేట్ జూపూడి యజ్ఞదత్ చెప్పారు. దీనిపై హైకోర్టు, ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేయాలని, అదే మాదిరి ఎన్‌జిటికి ఇవ్వనున్న నివేదికను కూడా అఫిడవిట్ సమర్పించాలని ఆదేశించింది. ఇసుక రీచ్ నుంచి ఎలా రవాణా చేస్తున్నదీ వివరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలోని రీచ్‌లలో ఇసుక అక్రమ మైనింగ్ నిలువరించాలని అధికారులను ఆదేశించింది.

ఇసుక అక్రమ మైనింగ్ లేదని, గతంలో తవ్విన ఇసుక నిల్వలనే రవాణా చేస్తున్నామని రాష్ట్రం చెప్పింది. తవ్విన ఇసుక అక్రమప్రాప్తిలో ఉందా? అని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్ రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం బుధవారం ప్రశ్నించింది. అమరావతి మండలం, ముత్తాయపాలెం గ్రామ పరిధిలో జయప్రకాశ్ వెంచర్స్ సంస్థ ఇసుకను అక్రమంగా తవ్వేస్తున్నారంటూ జివిఎస్ ప్రసాద్ ఇతరులు దాఖలు చేసిన వ్యాజ్యంపై తదుపరి విచారణను ఈ నెల 21కి వాయిదా వేసింది.

వైఫల్యం చెందితే అధికారులపై చర్యలు

అక్రమ మైనింగ్ కట్టడిలో ప్రభుత్వం వైఫల్యం చెందితే అందుకు అధికారులపై చర్యలు ఉంటాయని హైకోర్టు హెచ్చరించింది. చిత్తూరు జిల్లా, అనంతపురం గ్రామ పంచాయతీలోని నీవా నదిలో ఇసుక అక్రమ తవ్వకాలపై దాఖలైన పిల్‌ను చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ జరిపింది. ప్రతివాదులైన రెవెన్యూ, మైనింగ్‌శాఖ అధికారులు అక్రమ మైనింగ్ కట్టడికి చర్యలు తీసుకోవాలని, ఇతర ప్రతివాదులైన జయప్రకాశ్ వెంచర్స్, ప్రతిమ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థలకు నోటీసులు జారీ చేసింది. విచారణను మార్చి 13కు వాయిదా వేసింది. గ్రామ సర్పంచ్ స్వామినాథన్ దాఖలు చేసిన పిల్‌పై కౌంటర్ వేయాలని ఆదేశించింది. అక్రమ మైనింగ్ నివారణ చర్యలు తీసుకుని వాటిని వివరించాలంది.

మైనింగ్ డైరెక్టరుగా వెంకటరెడ్డి నియామకంపై పిల్

ప్రజాశక్తి-అమరావతి

గనులశాఖ సంచాలకులు విజి వెంకటరెడ్డి నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిల్‌లో ఆయనతోపాటు రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులిచ్చింది. డైరెక్టర్ పోస్టులో ఆయనను ఎలా నియమించారో వివరిస్తూ కౌంటర్లు దాఖలు చేయాలంది. ప్రతివాదులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, గనులశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీతోపాటు గనులశాఖ డైరెక్టర్ వెంకటరెడ్డికి నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా వెంకటరెడ్డిని సంచాలకుడిగా నియమిస్తూ జీవో ఇచ్చారంటూ టి గంగాధర్ అనే వ్యక్తి పిల్ తరపున న్యాయవాది చక్రపల్లి భానుప్రసాద్ వాదించారు. ఇండియన్ కోస్ట్ గార్డులో సివిలియన్ స్టాఫ్ ఆఫీసర్‌గా చేసే వెంకటరెడ్డిని పాలకుల విధ్యాంశాలతో తెచ్చి తర్వాత మైనింగ్ సంచాలకులుగా నియమించడం చట్ట వ్యతిరేకమన్నారు. గనులశాఖలో అసిస్టెంట్ డైరెక్టరు కనీసం రెండేళ్లు చేయాలన్న నిబంధనను వ్యతిరేకమన్నారు. వాదనల తర్వాత ప్రతివాదులకు నోటీసులిచ్చిన హైకోర్టు విచారణను మార్చి 27కు వాయిదా వేసింది.

మిమ్స్ ఉద్యోగులకు అండగా ఉంటాం

కార్మిక, ప్రజా సంఘాల రౌండ్ సమావేశంలో తీర్మానం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

మిమ్స్ ఉద్యోగుల న్యాయమైన పోరాటం వెనుక తాము ఉన్నామని, న్యాయం జరిగే వరకు పోరాటానికి అండగా ఉంటామని పలువురు ప్రజాసంఘాలు, కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. మిమ్స్ ఉద్యోగుల పోరాటానికి మద్దతుగా 19న జిల్లా వ్యాప్తంగా రాస్తారోకోలు చేపట్టాలని నిర్ణయించారు. బుధవారం స్థానిక ఎన్ పి అర్ భవనంలో సిఐటియు నగర కార్యదర్శి బి.రమణ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ ప్రజా సంఘాల, కార్మిక సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ముందుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ యాజమాన్యం ఉద్యోగులకు సంఘం లేకుండా చేసి గత మూడేళ్లగా ఎటువంటి సౌకర్యాలూ కల్పించకుండా నిరంకుశంగా చూసిందన్నారు. ఏడు డిఎలు ఇవ్వకుండా ఉద్యోగులకు అన్యాయం చేసిందన్నారు. అడిగిన ఉద్యోగులను సస్పెండ్ చేయడం, బెదిరించడం వంటి చర్యలకు యాజమాన్యం పాల్పడుతోందన్నారు.

షావోమి నుంచి రెడ్‌మీ ఎ3 స్మార్ట్‌ఫోన్

న్యూఢిల్లీ : షావోమి కొత్తగా రెడ్‌మీ ఎ3 స్మార్ట్‌ఫోన్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. 3జిబి ర్యామ్, 64జిబి స్టోరేజ్ కలిగిన ఈ ఫోన్ ధరను రూ.7,299గా నిర్ణయించింది. 6జిబి, 128 జిబి వేరియంట్ ధర రూ.9,299గా ఉంది. 8-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, సెకండరీ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 5-మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా, 5000 ఎంఎహెచ్ బ్యాటరీతో దీన్ని ఆవిష్కరించింది.

సి-డాక్‌తో నార్డెన్ కమ్యూనికేషన్ జట్టు

న్యూఢిల్లీ : భద్రతా ఎజెన్సీల అవసరాలు, ఇతర పారిశ్రామిక వినియోగాల కోసం ఎఐ ఆధారిత సాధారణ ప్రయోజన థర్మల్ కెమెరాలను అభివృద్ధి చేయడానికి సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సి-డాక్)తో ఒప్పందం చేసుకున్నట్లు నార్డెన్ కమ్యూనికేషన్ వెల్లడించింది. నిఘా సాంకేతికతను అభివృద్ధి చేయడానికి ఒక అవకాశంగా నిలుస్తుందని నార్డెన్ కమ్యూనికేషన్ ఇండియా డైరెక్టర్ ప్రశాంత్ ఒబెరాయ్ పేర్కొన్నారు. సి-డాక్‌తో నార్డెన్ కమ్యూనికేషన్ భాగస్వామ్యం థర్మల్ కెమెరాల ఉత్పత్తిలో ఒక అద్భుతమైన ముందడుగును సూచిస్తుందన్నారు.

వస్త్ర రంగంలో టిసిజి రూ.1,250 కోట్ల పెట్టుబడులు

న్యూఢిల్లీ : పూర్ణెందు ఛటర్జీకి చెందిన టిసిజి గ్రూపు వస్త్ర రంగంలో రూ.1,250 కోట్ల పెట్టుబడులను ప్రకటించింది. గార్డెన్ సిల్క్ మిల్స్ ప్రయివేటు లిమిటెడ్ (జిఎస్‌ఎంపిఎల్)ను విస్తరించనున్నట్లు పేర్కొంది. కాగా.. జిఎస్‌ఎంపిఎల్‌ను రెండేళ్ల క్రితం టిసిజి స్వాధీనం చేసుకుంది. గుజరాత్‌లోని జోల్వాలో ఉన్న అత్యాధునిక తయారీ ప్లాంట్‌లో అధిక నాణ్యత గల పాలిస్టర్ చిప్స్, ప్రత్యేక దారాలను, పలు బ్రాండ్లపై చీరలు, డ్రెస్ మెటీరియల్‌ను ఉత్పత్తి చేయనున్నట్లు ఆ సంస్థ ఛైర్మన్ పూర్ణెందు ఛటర్జీ పేర్కొన్నారు. రాబోయే సంవత్సరాల్లో నిరంతర విలువ జోడింపుల ద్వారా వ్యాపారంలోని వివిధ విభాగాలలో తమ ఉనికిని విస్తరించడం ద్వారా టిసిజి అసాధారణ వృద్ధిని నమోదు చేయనుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

సోడియన్ ఎనర్జీ నుంచి సోడియం అయాన్ బ్యాటరీలు

హైదరాబాద్ : దేశంలో తొలిసారి శక్తివంతమైన సోడియం అయాన్ బ్యాటరీలను అందుబాటులోకి తెచ్చామని సోడియన్ ఎనర్జీ కో ఫౌండర్ బాల పాచాయప్ప తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో యుపిఎస్, స్టార్టర్ బ్యాటరీ, బ్యాటరీ ప్యాక్ వంటి సోడియం అయాన్ బ్యాటరీల ఉత్పత్తులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లీతియం అయాన్ బ్యాటరీలతో పోల్చితే.. తక్కువ ధరకే లభించడంతో పాటు మరింత కాలం మన్నికను కలిగి ఉన్నాయని తెలిపారు. భద్రత, నాణ్యత, వేగవంతమైన ఛార్జింగ్ సదుపాయాలు ఉన్నాయన్నారు. తమ స్వయం సాంకేతికతతో సోడియం అయాన్ బ్యాటరీలను అభివృద్ధి చేశామన్నారు. 2026 నాటికి విద్యుత్ నిల్వల అవసరం ఐదు రెట్లు పెరుగనుందని బాల అంచనా వేశారు. పర్యావరణానికి మేలు చేసేలా ఈ బ్యాటరీలు రీసైక్లింగ్‌కు అనుకూలంగా ఉంటాయన్నారు.

టి20 ప్రపంచకప్ సారథిగా రోహిత్

బిసిసిఐ కార్యదర్శి జై షా

రాజ్‌కోట్: ఈ ఏడాది అమెరికా-వెస్టిండీస్ వేదికలుగా జరిగే టి20 ప్రపంచకప్‌కు భారత్ సారథిగా రోహిత్ శర్మ ఎంపికయ్యాడు. ఈమేరకు బిసిసిఐ కార్యదర్శి జై షా బుధవారం కీలక ప్రకటన చేశాడు. టి20 ప్రపంచకప్ టోర్నీలో రోహిత్ శర్మ సారథ్యంలోనే భారత జట్టు బరిలో దిగుతుందని వెల్లడించాడు. ఈసారి టీమిండియా కచ్చితంగా ప్రపంచ కప్ సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. 2023 వన్డే ప్రపంచకప్‌లో 10 విజయాలు సాధించిన టీమిండియా అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్స్‌లో ఓడినప్పటికీ క్రీడాభిమానుల మనసు గెలుచుకుందన్నారు. ఈ క్రమంలో 2024 జూన్‌లో జరగబోయే టి20 ప్రపంచకప్ ఫైనల్స్‌లో రోహిత్ శర్మ కెప్టెన్సీలో భారత్ జెండా రెపరెపలాడుతుందని విశ్వాసం వ్యక్తం చేశాడు.

శ్రీలంక క్లీన్‌స్వీప్

మూడో వన్డేలోనూ ఆఫ్ఘన్‌పై గెలుపు

పల్లెకెలె: ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మూడో, చివరి వన్డేలోనూ శ్రీలంక జట్టు గెలిచి క్లీన్‌స్వీప్ చేసింది. తొలి రెండు వన్డేలను గెలిచి ఇప్పటికే సిరీస్‌ను చేజిక్కించుకున్న శ్రీలంక.. బుధవారం జరిగిన చివరి వన్డేలో 7వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘనిస్తాన్ జట్టు 48.2ఓవర్లలో 266పరుగులకు ఆలౌటైంది. రామత్ షా(65), అజ్మతుల్లా(54) అర్ధసెంచరీలతో రాణించగా.. ఓపెనర్ గుర్బాజ్(48) తృటిలో అర్ధసెంచరీని మిస్ చేసుకున్నాడు. శ్రీలంక బౌలర్లు మధుశంకకు మూడు, ఫెర్నాండో, వెల్లలగే, ధనుంజకకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ లక్ష్యాన్ని శ్రీలంక జట్టు 35.2ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి 267పరుగులు చేసి విజయం సాధించింది. ఓపెనర్ నిస్సంక(118) సెంచరీకి తోడు మరో ఓపెనర్ ఫెర్నాండో(91) సెంచరీని మిస్ చేసుకున్నారు. వీరిద్దరూ కలిసి తొలి వికెట్‌కు 173పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి విజయతీరాలకు చేర్చారు. ఆఫ్ఘన్ బౌలర్లు అహ్మద్‌కు రెండు, నబికి ఒక వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్ నిస్సంకకు లభించాయి. ఇరుజట్ల మధ్య మూడు టి20ల సిరీస్ శనివారం నుంచి ప్రారంభం కానుంది.

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ — డిమాండ్ నోటీసు

...రూల్స్ యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ తేదీ నాటి వివరణాత్మక డిమాండ్ నోటీసు జారీచేసి, చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద, ఇందు దిగువ జాబితాలోని రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు(అందరు విడివిడిగా లేదా కలిసి "బాధ్యులుగా")/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం, సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా సదరు డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. సదరు నోటీసుల కాపీలు రిజిస్టర్డు పోస్టు అక్నాలెడ్జిమెంట్ ద్యూతో పంపబడినవి మరియు క్రింది సంతకందారు వద్ద అందుబాటులో ఉంటాయి. మరియు సదరు బాధ్యులు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు అవసరమనుకొంటే దానిని క్రింది సంతకందారు నుండి ఏదేని పనిదినమున ఆఫీసు పనివేళల్లో స్వీకరించవచ్చును. పైదానితో సంబంధించి, ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు బాధ్యులచేత నిర్వహించబడిన ఏవేని రుణ ఒప్పందాలు మరియు ఇతర పత్రాలు/వ్రాతలతో చదువబడుతూ, సదరు నోటీసుల తేదీ నుండి 60 రోజుల్లోగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించవలసిందిగా మరోసారి సదరు బాధ్యులు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు ను కాలం (డి)లో దిగువ పేర్కొనబడిన సదరు తేదీల నుండి చెల్లించు వరకు దిగువ వివరించినట్లు తదుపరి వడ్డీతోపాటు వారి సదరు పేర్లకు ఎదురుగా ఇందు దిగువ గుర్తించిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడుచున్నది. రుణంను తిరిగి చెల్లించుటలో హామీగా, దిగువ సెక్యూర్డ్ అసెట్స్‌ను సదరు బాధ్యులుచేత టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు తాకట్టుపెట్టబడినవి.

క్ర.సం.	రుణ ఖాతా నం.	బాధ్యులు/చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధుల పేరు	దిగువ తేదీ నాటికి పూర్తి బకాయి మొత్తాలు (రూ)	డిమాండ్ నోటీసు తేది మరియు ఎన్‌పిఏ తేది
1.	9870408	శ్రీ వేంకటేశ్వర రావు మొంద్రు (రుణగ్రహీత), మొంద్రు సునీతా (సహ-రుణగ్రహీత)	05.02.2024 నాటికి రూ.13,39,605/- (రూపాయలు పదమూడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల ఐదు మాత్రమే)	05.02.2024 & 07.01.2024

రిజిస్టర్డు సేల్ డీడ్ నం.896/2017 ఆధారంగా, శ్రీమతి మొంద్రు సునీతా పేరున ఉన్న, కృష్ణా జిల్లా, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, గుడివాడ మండలం మరియు గుడివాడ మున్సిపల్ ఏరియా, నాగవరప్పాడు గ్రామం వద్దగల ఆర్.ఎస్.నం.193/2 లో 145.2చ.గ.ల విస్తీర్ణంల సైటు యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: 42.6చ.అ.ల గంట నిర్మల కుమారికు చెందిన సైటు, దక్షిణం: 29.6చ.అ.ల అరికిపాటి యేసుమ్మకు చెందిన ఇల్లు& సైటు, పడమర: 45.0చ.అ.ల మున్సిపల్ రోడ్, ఉత్తరం: 30.0చ.అ.ల మాలిరెడ్డి విజయ రామి రెడ్డి & నాయుడుకు చెందిన సైటు. ఈ సరిహద్దుల్లో విస్తీర్ణం 145.2చ.గ.లు ఖాళీ సైటు 121.40చ.మీ.లు.

పై పేర్కొన్న సదరు డిమాండ్ నోటీసుల తేదీలలో మరింత స్పష్టంగా చూపినట్లుగా సదరు తేదీ నుండి చెల్లించు తేదీ వరకు వెచ్చించిన ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితో తదుపరి వడ్డీ, అదనపు వడ్డీ రేటుతో చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, ఒకవేళ సదరు బాధ్యులు పై చెప్పినట్లు టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించుటలో విఫలం చెందినట్లైతే, టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ అనునది సదరు బాధ్యులు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధుల పూర్తి బాధ్యత పైననే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు వర్తించబడు రూల్స్ క్రింద పై సెక్యూర్డ్ అసెట్స్/స్థిరాస్తి(లు)పై చర్యలు తీసుకొంటుంది. సదరు బాధ్యులు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు, టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా పై చెప్పిన సెక్యూర్డ్ అసెట్స్‌ను/స్థిరాస్తులను బదిలీచేయుట నుండి సదరు చట్టం క్రింద నిషేధింపబడినారు. ఎవరైనా వ్యక్తి చట్టం లేదా దాని క్రింద రూపొందించిన నియమాల ను ఉల్లంఘించినట్లైతే చట్టం క్రింద జైలు శిక్ష మరియు/లేదా జరిమానాకు బాధ్యులగుదురు.

తేది: 15.02.2024, ప్రదేశం: విజయవాడ. సం/- అధీకృత అధికారి, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
Piramal Capital & Housing Finance
రిజిష్టర్డు ఆఫీసు: యూనిట్ నం.601, 6వ అంతస్తు, పిరమల్ అమితి బిల్డింగ్, అగస్త్యా కార్పొరేట్ పార్కు, కామని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్ల (వెస్ట్) ముంబయి-400070
సిఐఎన్: ఎల్65910ఎంహెచ్1984పిఎల్‌సి032639, వెబ్ సైట్: www.piramalfinance.com
బ్రాంచి చిరునామా: ధీరజ్ బాగ్, బిల్డింగ్ "ఎ" గ్రౌండ్ & 1వ అంతస్తు, యాక్సిస్‌బ్యాంక్ ప్రక్కన, మొనాలిస బిల్డింగ్ ఎదురుగా, ఆగ్రా రోడ్డు, హరి నివాస్ సర్కిల్, నౌపాడ, థాణె (వెస్టు)-400 602.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్సుమెంటు) రూల్సు, 2002 యొక్క రూలు 3(1)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్సుమెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షను 13(2) క్రింద. దిగువ సంతకందారు పిరమల్ క్యాపిటల్& హౌసింగు ఫైనాన్స్ లిమిటెడ్ (పిసిహెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధీకృత అధికారి డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద, దిగువ రుణగ్రహీతలు (సదరు "రుణగ్రహీతలు")ను సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. పై దానితో అనుసరించి, ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా పిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు దిగువ పేర్కొన్న మొత్తాలను, సదరు రుణగ్రహీతులచే నిర్వహించిన ఏవేని, ఇతర పత్రాలు/వ్రాతలతో చదువబడే రుణ ఒప్పందం క్రింద దిగువ పేర్కొన్న తేదీ నుండి చెల్లించు/ రియలైజేషన్ తేదీ వరకు వర్తించు తదుపరి వడ్డీతోపాటు, తిరిగి చెల్లించాల్సిందిగా ఇందుమూలంగా మరోసారి సదరు రుణగ్రహీతలను కోరబడుచున్నది. రుణంను తిరిగి చెల్లించుటలో హామీగా, దిగువ ఆస్తులు వరుసగా సదరు రుణగ్రహీతలచేత పిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు తాకట్టుపెట్టబడినవి.

రుణగ్రహీతల/ హామీదారుల పేరు	ఎన్‌పిఏ తేదీతో డిమాండ్ నోటీసు తేది& మొత్తాలు	సెక్యూర్డ్ అసెట్ వివరణ (స్థిరాస్తి)
(ఎల్‌సి నం. ఎం0133524 ఆఫ్ గుంటూరు శాఖ) బచ్చు లక్ష్మి (రుణగ్రహీత), బచ్చు సందీప్ (సహ-రుణగ్రహీత-1) సంజయ్ బచ్చు (సహ-రుణగ్రహీత-2) నితిన్ బచ్చు (సహ-రుణగ్రహీత-3).	03.01.2024/రూ.10,72,142/- (రూపాయలు పది లక్షల డెబ్బై రెండు వేల నూటా నలభై రెండు మాత్రమే) ఎన్‌పిఏ(04.11.2023)	డోర్ నం. 9-24-39 దగ్గర, టిఎస్ నం.482/2, ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన వీధి, బెటస్ట ప్రేయర్ హాల్ దగ్గర, ఎల్‌బిఎస్ నగర్ మెయిన్ రోడ్, చీరాల, బాపట్ల జిల్లా చీరాల, ఆం.ప్ర.-523155.
(ఎల్‌సి నం. హెచ్‌ఎల్‌ఎస్ఎ00000ఎఫ్ఎ2 ఆఫ్ వరంగల్ శాఖ) రాజశేఖర్ ముద్రబోయిన (రుణగ్రహీత), సుకన్య ముద్రబోయిన (సహ-రుణగ్రహీత-1)	22.01.2024/రూ.10,89,134/- (రూపాయలు పది లక్షల ఎనభై తొమ్మిది వేల నూటా ముప్పై నాలుగు మాత్రమే) ఎన్‌పిఏ(05.12.2023)	ఆంధ్రప్రదేశ్, తెనాలి, చినరవూర్ ఏరియా-522002 చివరణ పివిపి మహల్ అపార్టుమెంట్ ప్రక్కన, చినరవూర్ తోట& రైల్వే స్టేషన్ దగ్గర డోర్ నం.25-4-4/సి ప్రక్కన ప్లాటు.

ఒకవేళ సదరు రుణగ్రహీతలు పై చెప్పినట్లుగా పిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించుటలో విఫలం చెందియున్నందున, రుణగ్రహీతల పూర్తి బాధ్యత పైననే, అన్ని ఖర్చులు& వ్యయాలతో చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించు రూల్స్ క్రింద పై సెక్యూర్డ్ అసెట్స్ పై పిసిహెచ్‌ఎఫ్‌ఎల్ చర్యలు తీసుకొనుటకు ముందుకుసాగుతుంది. పిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతర విధానాలద్వారా, పై చెప్పిన ఆస్తులను బదలాయింపుచేయుట నుండి చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు నిషేధింపబడినారు. సదరు చట్టం యొక్క నియమాలు లేదా రూల్స్‌ను ఉల్లంఘించిన ఎవరైనా చట్టం క్రింద నిషేధింపబడినట్లుగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానాకు బాధ్యులగుదురు.

తేది: 15.02.2024 సం/- (అధీకృత అధికారి)
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES — హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీసు: # 76-8-10/1, ఎఫ్.నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లభవానిపురం, విజయవాడ-520012.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/ సాధారణ ప్రజానీకానికి)
(SARFAESI చట్టం, 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

దిగువ సంతకందారు హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది, దిగువ పేర్కొన్న లోను ఖాతాకు సంబంధించి "ఏది ఎక్కడ ఉన్నదో & అక్కడ అలాగే ప్రాతిపదికన" వాటిని విక్రయించే హక్కు కలదు.

దరఖాస్తుదారు& సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1) వందన పెయింటింగ్ వర్క్స్, డోర్ నెం.51-2-20, విఎంసి కమ్యూనిటీ హాల్ దగ్గర, హరిజనవాడ, గుణదల, విజయవాడ-521108, ఆంధ్రప్రదేశ్, 2) తలుపూరి దుర్గారావు, డోర్ నెం.6-130/3, ఫ్లాట్ నెం.టిఎఫ్2, జిఎన్ఆర్ రెసిడెన్సీ, బిఎంపిఎస్ రోడ్, ప్రసాదంపాడు, విజయవాడ-521108, ఆంధ్రప్రదేశ్, 3) తలుపూరి వెంకట లక్ష్మి, డోర్ నెం.6-130/3, ఫ్లాట్ నెం.టిఎఫ్2, జిఎన్ఆర్ రెసిడెన్సీ, బిఎంపిఎస్ రోడ్, ప్రసాదంపాడు, విజయవాడ-521108, ఆంధ్రప్రదేశ్, 4) తలుపూరి దుర్గారావు, పాత నెం.10-134, కొత్త డోర్ నెం.6-130/3, ఫ్లాట్ నెం.టిఎఫ్2, జిఎన్ఆర్ రెసిడెన్సీ, బిఎంపిఎస్ రోడ్, ప్రసాదంపాడు, విజయవాడ-521108, ఆంధ్రప్రదేశ్, 5) తలుపూరి వెంకట లక్ష్మి, పాత నెం.10-134, కొత్త డోర్ నెం.6-130/3, ఫ్లాట్ నెం.టిఎఫ్2, జిఎన్ఆర్ రెసిడెన్సీ, బిఎంపిఎస్ రోడ్, ప్రసాదంపాడు, విజయవాడ-521108, ఆంధ్రప్రదేశ్. ఖాతా నెం: 6029910-13277234. పూర్తి బాకీపడిన మొత్తం: 14.02.2024 నాటికి రూ.35,77,416/- (రూపాయలు ముప్పైఐదులక్షల డెబ్బైఏడువేల నాలుగువందల పదహారు మాత్రమే), పూర్తిగా చెల్లింపుచేయు తేది నాటికి తదుపరి వడ్డీ/ఇన్సిడెంటల్ వ్యయాల/ ఖర్చులతో.
రుణ భారాల వివరాలు, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినవి:- నిల్

స్థిరాస్తుల వివరాలు 1:
జిఎన్ఆర్ రెసిడెన్సీ, 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.టి-2, బిఎంపిఎస్ రోడ్, ప్రసాదంపాడు, విజయవాడ, క్రిష్ణ జిల్లా-521108లోగల 158.0చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను సైట్ యొక్క 20.00చ.గ.ల విస్తీర్ణపు ఆర్.ఎస్.నెం.69/10లోగల ఆస్తి మొత్తం, ఇకమీదట "సదరు ఆస్తులు"గా పేర్కొనబడును. మరింత స్పష్టంగా ఈ డీడ్‌లోని షెడ్యూల్‌లో వివరించబడినది. ఆస్తి యజమాని శ్రీ.తలుపూరి దుర్గరావు తండ్రి వెంకట్‌రావు తాకట్టుదారులు. సరిహద్దులు: ఉత్తరం:జిఎన్ఆర్ టవర్స్, దక్షిణం: 30.00 చ.అ.ల.వెడల్పు పంచాయతీ రోడ్, తూర్పు:12.00అ.ల వెడల్పు బజార్, పడమర: గాయత్రి టవర్స్ యొక్క ప్రహారి గోడ.
ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఒపెన్ టు స్కై.

రిజర్వ్ ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం	వేలం& తేది సమయం	ఈఎండి చివరి తేదీ & సమయం
Rs.25,93,037 /-	Rs.2,59,304/-	Rs.100000/-	13-03-2024న ఉ.11 గం.ల నుండి మ.12 గం.ల వరకు	12-03-2024న సా.06:00 గం.ల వరకు

టెండర్-కమ్-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:
1) 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్: https://www.vehicleduniya.com ద్వారా వేలం అమ్మకం అనునది "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును.
...
ప్రదేశం: విజయవాడ. తేది: 14-02-2024 సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.

HDB FINANCIAL SERVICES — హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీసు: # 76-8-10/1, ఎఫ్.నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లభవానిపురం, విజయవాడ-520012.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/ సాధారణ ప్రజానీకానికి)
(SARFAESI చట్టం, 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

దిగువ సంతకందారు హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది, దిగువ పేర్కొన్న లోను ఖాతాకు సంబంధించి "ఏది ఎక్కడ ఉన్నదో & అక్కడ అలాగే ప్రాతిపదికన" వాటిని విక్రయించే హక్కు కలదు.

దరఖాస్తుదారు& సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1) సన ట్రేడర్స్, డోర్.నెం.27-18-117/1, గ్రౌండ్ ఫ్లోర్, వెంకటేశ్వర కంపీల్ కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ-520002. 2) చెన్ను వెంకటకుమారి, (మరణించారు చట్టబద్ధమైన వారసుడు ద్వారా) (ఎ) సిహెచ్ఎస్ కిరణ్ కుమార్ (చట్టబద్ధ వారసుడు), డోర్ నెం.4-134/3, నేతాజీనగర్, గొల్లపూడి, విజయవాడ-521225. 3) సిహెచ్ఎస్ కిరణ్ కుమార్, డోర్.నెం.4-134/3, నేతాజీనగర్, గొల్లపూడి, విజయవాడ-521225. రుణ ఖాతా నెం:8507105, పూర్తి బాకీపడిన మొత్తం: 14.02.2024 నాటికి రూ.1,35,22,228/- (రూపాయలు ఒకకోటి ముప్పైఐదు లక్షల ఇరవైరెండువేల రెండువందల ఇరవైఎనిమిది మాత్రమే)
రుణ భారాల వివరాలు, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినవి:-నిల్

స్థిరాస్తుల వివరాలు:
సెక్యూరిటిల షెడ్యూల్-1: గొల్లపూడి గ్రామం, విజయవాడ రూరల్ మండలం, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రీ, క్రిష్ణ జిల్లాలోని ప్లాట్ నెం.39లోని ఆర్.ఎస్.నెం.559/1లో గల దగ్గరలోని డోర్ నెం.3-115 ఆధారంగా నిర్మించిన జి+ 3 ఆర్‌సిసి బిల్డింగ్‌లోగల సైట్ యొక్క 200చ.గ.లు లేదా 167.226చ.మీ.ల విస్తీర్ణం. సరిహద్దులు:
ఉత్తరం: ప్లాట్ నెం.40 ఎఫ్ 54.0, దక్షిణం: ప్లాట్ నెం.38 ఎఫ్ 53.0, తూర్పు: ప్లాట్ నెం.22 ఎఫ్ 34.0, పడమర: ప్లాట్ నెం.40 ఎఫ్ 34.0,

రిజర్వ్ ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం	వేలం& తేది సమయం	ఈఎండి చివరి తేదీ & సమయం
Rs.1,11,53,700/-	Rs.11,15,370/-	Rs.1,00,000/-	20-03-2024న ఉ.11 గం.ల నుండి మ.12 గం.ల వరకు	19-03-2024న సా.06:00 గం.ల వరకు

టెండర్-కమ్-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:
1) 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్: https://www.bankeauctions.com ద్వారా వేలం అమ్మకం అనునది "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును.
2) ఆసక్తిగల బిడ్డరుదారులు తమ ధరావత్తును వెబ్ పోర్టల్ ద్వారా సమర్పించాలి: https://www.bankeauctions.com (యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌ను https://www.bankeauctions.com లో లాగిన్ ఐడి &పాస్‌వర్డ్ ద్వారా పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చు. రిజర్వ్ ధరలో 10% ధరావత్తు కోసం పైన పేర్కొన్న "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్" వారి పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ధరావత్తును చెల్లించాలి. బిడ్డరుదారుచే రిజిస్ట్రేషన్ తరువాత (వన్ టైమ్) వెబ్ పోర్టల్‌లో, బిడ్ పత్రాలను సమర్పించే చివరి తేదీ &సమయానికి ముందు వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన కింది పత్రాల కాపీలను పొందాలని నిర్ణీత బిడ్డర్/కొనుగోలుదారులకు అవసరం. i) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ యొక్క కాపీ, ii) పాన్ కార్డు కాపీ; iii) గుర్తింపు/చిరునామా ప్రూఫ్ (కెవైసి) యొక్క రుజువు. ఓటరు ఐడి కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైన వాటి యొక్క స్వీయ-ధృవీకరించబడిన కాపీ; ఇది లేకుంటే బిడ్ తిరస్కరించబడుతుంది. అనుబంధం-II & III యొక్క స్కాన్ చేసిన కాపీని అప్‌లోడ్ చేస్తోంది...
...
11) విజయవంతమైన కొనుగోలుదారుడు చట్టం ప్రకారం వర్తించే విధంగా స్టాంప్, రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైన కన్వేయన్స్‌కు చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులను భరించాలి.
12) విజయవంతమైన బిడ్డరుదారు ప్రభుత్వ, ప్రభుత్వ సంస్థలు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధ ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జీఎస్టీ ఏదైనా చెల్లించాలి.
13) టెండర్ లేదా బిడ్ ఏదైనా లేదా అన్ని ఆఫర్లను ఆమోదించు లేదా తిరస్కరించు మరియు ఏ కారణాలను తెలుపకుండానే వేలంను నిలిపివేయు/వాయిదా వేయు/రద్దుచేయు మరియు అమ్మకపు ఏదైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి అధీకృత అధికారికి సంపూర్ణ హక్కు ఉంది మరియు ముందస్తు నోటీసు లేకుండా అమ్మకంలోని ఏదైనా నిబంధనలు మరియు షరతులు మార్చుటకు అధికారం కూడా ఉంది.

ప్రదేశం: విజయవాడ. తేది: 14-02-2024 సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.

HDB FINANCIAL SERVICES — హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీసు: # 76-8-10/1, ఎఫ్.నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లభవానిపురం, విజయవాడ-520012.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/ సాధారణ ప్రజానీకానికి)
(SARFAESI చట్టం, 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

దిగువ సంతకందారు హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది, దిగువ పేర్కొన్న లోను ఖాతాకు సంబంధించి "ఏది ఎక్కడ ఉన్నదో & అక్కడ అలాగే ప్రాతిపదికన" వాటిని విక్రయించే హక్కు కలదు.

దరఖాస్తుదారు& సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1) కారుమూరి బాలకోటి రెడ్డి, డి.నెం.8-6-28/29, నెహ్రూ నగర్, 5వ లైన్, కొత్తపేట, గుంటూరు-522001, ఆంధ్రప్రదేశ్, 2) నంబూర్ డెంటల్ హాస్పిటల్, 1వ అంతస్తు, డాక్టర్స్ ప్లాజా, కొత్తపేట, గుంటూరు-522001, ఆంధ్రప్రదేశ్. 3) కారుమూరి సునీత, డి.నెం.8-6-28/29, నెహ్రూ నగర్, 5వ లైన్, కొత్తపేట, గుంటూరు-522001, ఆంధ్రప్రదేశ్. 4) కారుమూరి విజయ లక్ష్మి డోర్ నెం.8-6-28/29, నెహ్రూ నగర్, 5వ లైన్, కొత్తపేటగుంటూర్-522001, ఆంధ్రప్రదేశ్. 5) రాధిక కేసరి, డోర్‌నెం.1-2-24/1, 4వ లైన్ ఎక్స్‌టెన్షన్, ఎస్.వి.ఎస్.కాలనీ, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్. 6) చిర్రా నిర్మలాద్, నం.8-6-83, 5వ లైన్, నెహ్రూ నగర్, గుంటూరు-522001, ఆంధ్రప్రదేశ్. రుణ ఖాతా నెం: 3066214.
పూర్తి బాకీపడిన మొత్తం: 14.02.2024 నాటికి రూ.4,76,75,620/- (రూపాయలు నాలుగుకోట్ల డెబ్బైఆరులక్షల డెబ్బైఐదువేల ఆరువందల ఇరవై మాత్రమే)
రుణ భారాల వివరాలు, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినవి:-నిల్

స్థిరా కమర్షియల్ ఆస్తి వివరాలు:
సెక్యూరిటిల షెడ్యూల్-1: గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గూటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గుంటూరు సిటి, కొత్తపేట, నెహ్రూ నగర్ లిమిట్స్‌లోపు టిఎస్ నెం.921, బ్లాక్ నెం.6, కొత్తవార్డ్ నెం.8, పాత వార్డునెం.5, డోర్‌నెం.12-25-168 మరియు పాత అసిస్ట్ నెం.18181లోగ స్థిరాస్తి మొత్తం భాగం, జి.వి.డాక్టర్స్ ప్లాజా యొక్క అన్ని ఈస్‌మెంట్స్ మరియు అనుబంధపుతోసహా సైట్ యొక్క 1745 చ.గ.లు లేదా 1459.05చ.మీ.ల విస్తీర్ణంలోంది. సరిహద్దులు: ఉత్తరం: యెడవల్లివారి స్ట్రీట్-48గ.లు, దక్షిణం: గడియంవారి స్ట్రీట్-6గ.లు-50గజాలు 2అ.లు, తూర్పు : గడియారం వెంకప్పయ్య ఆస్తి-35గజాలు 1అ.లు, పడమర: క్రిష్ణ పిక్చర్ ప్యాలెస్‌రోడ్-35.1/2 గజాలు.
సెక్యూరిటిల షెడ్యూల్-2: పైన పేర్కొన్న "ఏ" షెడ్యూల్‌కుగాను 66.33 చ.గ.లు లేదా 55.46 చ.మీ.ల విస్తీర్ణంలో పేర్కొనబడని మరియు విడదీయలేని వాటా మరియు మూడు షాపులు 11, 12 మరియు 13 మొదటి అంతస్తులో అనగా సదరు జి.వి.డాక్టర్స్ ప్లాజా బేస్‌మెంట్ సెల్లర్ మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంది మరియు పేర్కొన్న సదరు జి.వి.డాక్టర్స్ ప్లాజా యొక్క సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటుగా ఈజ్‌మెంట్ ఉపకరణాల హక్కులు మొదలైన వాటితో పాటు పైన పేర్కొన్న సైట్ వాటా కోసం నిర్మిస్తున్నారు. సరిహద్దులు: ఉత్తరం: ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఉమ్మడి కారిడార్, తూర్పు: ఉమ్మడిమెట్లు, పడమర: ఉమ్మడి కారిడార్.

రిజర్వ్ ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం	వేలం& తేది సమయం	ఈఎండి చివరి తేదీ & సమయం
Rs.1,19,96,600/-	Rs.11,99,660/-	Rs.1,00,000/-	20-03-2024న ఉ.11 గం.ల నుండి మ.12 గం.ల వరకు	19-03-2024న సా.06:00 గం.ల వరకు

టెండర్-కమ్-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:
1) 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్: https://www.bankeauctions.com ద్వారా వేలం అమ్మకం అనునది "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును.
2) ఆసక్తిగల బిడ్డరుదారులు తమ ధరావత్తును వెబ్ పోర్టల్ ద్వారా సమర్పించాలి: https://www.bankeauctions.com (యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌ను https://www.bankeauctions.com లో లాగిన్ ఐడి &పాస్‌వర్డ్ ద్వారా పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చు. రిజర్వ్ ధరలో 10% ధరావత్తు కోసం పైన పేర్కొన్న "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్" వారి పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ధరావత్తును చెల్లించాలి. బిడ్డరుదారుచే రిజిస్ట్రేషన్ తరువాత (వన్ టైమ్) వెబ్ పోర్టల్‌లో, బిడ్ పత్రాలను సమర్పించే చివరి తేదీ &సమయానికి ముందు వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన కింది పత్రాల కాపీలను పొందాలని నిర్ణీత బిడ్డర్/కొనుగోలుదారులకు అవసరం. i) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ యొక్క కాపీ, ii) పాన్ కార్డు కాపీ; iii) గుర్తింపు/చిరునామా ప్రూఫ్ (కెవైసి) యొక్క రుజువు...
...
ప్రదేశం: విజయవాడ. తేది: 14-02-2024 సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి

- రాష్ట్ర సమాచార కమిషనరు టి విజయకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఇహెచ్‌ఎస్)లో భాగంగా ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యుల కోసం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలశాఖ కమిషనరు తుమ్మా విజయకుమార్‌రెడ్డి తెలిపారు. సమాచారశాఖ కమిషనర్ కాన్ఫరెన్స్‌హాల్‌లో ఒకరోజు ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. డాక్టర్ సంజయ్ కృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రియాంక టీమ్‌తో ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సమాచారశాఖకు చెందిన దాదాపు 110 మంది ఉద్యోగులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకుని పలు ఆరోగ్య సమస్యలపై అవసరమైన వైద్య పరీక్షలతోపాటు వైద్యసాయం పొందారు. దంత సమస్యలను డాక్టర్ ప్రియాంక, కంటి జబ్బులకు డాక్టర్ భూషణం తదితరులు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక నిపుణులు రాజశేఖర్‌రెడ్డి, కాశీరాజు, రాజేష్ సేవలు అందించారు. కంటి పరీక్షల అనంతరం తక్కువ ధరకు కళ్లద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాచారశాఖ అదనపు సంచాలకులు ఎల్ స్వర్ణలత, సంయుక్త సంచాలకులు కిరణ్ కుమార్, కస్తూరిభాయి తేళ్ల తదితరులు పాల్గొన్నారు.

టిడిపిది అబద్ధపు ప్రచారం : సజ్జల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తన కుటుంబ సభ్యుల ఓట్ల చేరికపై టిడిపి అబద్ధాలను ప్రచారం చేస్తోందని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కళ్లముందు ఆధారాలు స్పష్టంగా ఉన్నాసరే వాస్తవాలను కప్పిపుచ్చి, అబద్ధాలను నిజాలుగా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అక్టోబరులో తన కుటుంబ సభ్యులు పొన్నూరు నియోజకవర్గంలో ఓటర్లుగా నమోదు కోసం దరఖాస్తు చేశామని తెలిపారు. రెయిన్‌ట్రీ సముదాయంలోని అపార్ట్‌మెంట్ల భాగం పొన్నూరులోకి, మేం నివాసం ఉంటున్న రోడ్డుకు ఇటువైపున ఉన్న విల్లాల విభాగం మంగళగిరి నియోజకవర్గంలోకి వస్తుందని సంబంధిత సిబ్బంది ద్వారా తెలిసిందన్నారు. ఇది తెలిసిన వెంటనే అక్టోబరులో మరోసారి మంగళగిరి నియోజకవర్గంలో మళ్లీ ఓట్ల చేరిక కోసం దరఖాస్తు చేశామన్నారు. మొదట తాము చేసిన దరఖాస్తుకు సంబంధించి ప్రక్రియ నడుస్తున్న సమయంలో దాన్ని ఉపసంహరించుకునేందుకు ఎలాంటి ఆస్కారం లేదని తెలిపారు. పొన్నూరు నియోజకవర్గం జాబితా నుంచి తమ పేర్లను తొలగించాలని జనవరి 31, 2024న దరఖాస్తు కూడా చేశామన్నారు. ఎన్నికల అధికారులు తమ దరఖాస్తును పరిశీలించి వాటిని తొలగించారన్నారు.

విశాఖలో ఆర్‌టిసి ప్రాంతీయ ఆస్పత్రి

- ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉత్తరాంధ్ర ప్రాంత జిల్లాల్లోని ఆర్‌టిసి ఉద్యోగులకు వైద్యసేవలు అందించేందుకు గానూ విశాఖపట్నంలో 25 పడకల ప్రాంతీయ ఆర్‌టిసి ఆస్పత్రిని నిర్మించాలని ఎపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం ఎపిఎస్ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుకు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పలిశెట్టి దామోదరరావు, జివి నరసయ్య వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రంలోని ఆర్‌టిసి ఉద్యోగులకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ఉద్యోగుల వేతనాల నుంచి నెలకు రూ.100 చొప్పున రికవరీ చేసి విద్యాధరపురంలో 50 పడకల సెంట్రల్ ఆస్పత్రిని నిర్మించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న డిస్పెన్సరీలను బలోపేతం చేయాలని కోరారు.

ఎరియర్స్ చెల్లించాలి : ఎన్ఎంయుఎ

ఎపిఎస్ఆర్‌టిసిలో ఇపిఎఫ్ హయ్యర్ పెన్షన్ ఆప్షన్ తీసుకున్న ఉద్యోగులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు తక్షణం 2017 నుంచి ఉద్యోగులకు రావాల్సిన అన్ని రకాల బకాయిలు చెల్లించాలని ఎపిపిటిడి ఎన్ఎంయుఎ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎన్ఎంయుఎ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి రమణారెడ్డి, వై శ్రీనివాసరావు ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుకు వినతిపత్రం అందజేశారు.

ముందంజలో రక్షణ మంత్రి ప్రబౌ

- ఇండోనేషియా అధ్యక్ష ఎన్నికలు

జకార్తా : ఇండోనేషియాలో బుధవారం అధ్యక్ష, ఉపాధ్యక్ష, పీపుల్స్ కన్సల్టేటివ్ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇందులో ప్రతినిధుల సభ, సెనెట్, ప్రావిన్షియల్, సిటీ, రీజెన్సీ స్థాయిలో స్థానిక లెజిస్లేటివ్ సంస్థల సభ్యులున్నారు. 1998లో నియంతృత్వ పాలన ముగిసిన తర్వాత జరుగుతున్న ఐదవ ఎన్నికలు ఇవి. ప్రపంచంలోనే మూడువ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన ఇండోనేషియాలో మొత్తంగా ఎన్నికలు జరిగే 20,600 పదవులకు గానూ దాదాపు 2,59,000మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. భారీ వర్షాలు, వరదలతో పోలింగ్‌కు అంతరాయాలు ఏర్పడ్డాయి. అయినా ఓటర్లు అత్యుత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. సుమారు 20 కోట్ల మంది ఓటర్లు దేశంలోఉన్నారు. కాగా, అధ్యక్షుడు జోకో విడొడొ వారసుడిగా ఎవరు వస్తారనే అంశంపైనే అందరి దృష్టి వుంది. ఎన్నికల ఫలితాల్లో రక్షణ మంత్రి ప్రబౌ సుబియాంటో తన ప్రత్యర్థుల కన్నా ఆధిక్యతలో కొనసాగుతున్నారు. తానే విజయం సాధించినట్లు ఆయన చెప్పుకుంటున్నా ప్రత్యర్థులు ఇరువురు మాత్రం ఓటమిని అంగీకరించడం లేదు. అధికారికంగా ఫలితాలు వచ్చే వరకు వేచి చూడాలంటున్నారు. అత్యంత సంక్లిష్టమైన ఇండోనేషియా పోలింగ్ ప్రక్రియలో ఓట్ల ఫలితాలు అధికారికంగా రావడానికి అనేక వారాలు పడుతుంది.

ఏడాదిలో 18,413 ప్రమాదాలు

- టూవీలర్ ప్రమాదాలే 6,370 • మొత్తం 7,977 మంది మృతి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రయ్.. రయ్ మంటూ అత్యంత వేగంగా దూసుకుపోయే కొత్త తరహా మోటారు సైకిళ్లు వచ్చిన తరువాత ప్రమాదాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయి. ఏటా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో బైకు ప్రమాదాలే అధికంగా ఉంటున్నాయి. తరువాత స్థానంలో లైట్ మోటారు వాహనాలు (కార్లు, జీపులు వంటివి) ఉన్నాయి. జాతీయ రహదారిపై ఎక్కువగా ప్రయాణించే లారీలు కూడా అధికంగానే ప్రమాదాల బారిన పడుతున్నట్లు తేలింది. వాహనాలను అదుపుతప్పించే వేగం, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి వల్లనే ఈ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు రహదారి భద్రతా విభాగం తేల్చింది.

2023లో జరిగిన ప్రమాదాల వివరాలు

ప్రమాదాలు	18,413
మృతులు	7,977
గాయపడ్డవారు	20,332
బైకు ప్రమాదాలు	6,370
కారు ప్రమాదాలు	4,462
లారీలు	2,761
ఆర్‌టిసి బస్సులు	805
ప్రైవేటు బస్సులు	318
ఇతర వాహనాలు	1,828

2023లో జనవరి నుంచి డిసెంబరు వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 18,413 రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఈ ప్రమాదాల్లో 7,977 మంది మరణించగా, 20 వేల మందికిపైగా గాయాలపాలయ్యారు. మొత్తం ప్రమాదాల్లో అత్యధికంగా ఎన్‌టిఆర్ జిల్లాలోనే జరగ్గా, విశాఖపట్నం, తిరుపతి జిల్లాలు రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. మృతుల సంఖ్యలో తిరుపతి జిల్లా ప్రథమ స్థానంలో ఉండగా, నెల్లూరు జిల్లా రెండో స్థానంలో ఉన్నట్లు తేలింది. రోడ్డు ప్రమాదాల వివరాలను పరిశీలిస్తే.. ద్విచక్ర వాహనాల ప్రమాదాలే 6,370గా ఉన్నట్లు తేలింది. కార్లు, జీపుల వంటి లైట్ మోటారు వెహికల్స్ వంటివి ఏడాది కాలంలో 4,462 ప్రమాదాలకు గురికాగా, లారీలు 2,761 ప్రమాదాల బారినపడ్డాయి. ఆటోల సంఖ్య కూడా ఎక్కువగానే నమోదైంది. మొత్తం 1,869 ఆటోలు ప్రమాదాల బారిన పడినట్లు అధికారులు లెక్కలు తేల్చారు.

బస్సుల నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో...

అధికారులు తేల్చిన లెక్కల్లో.. 2023లో 318 ప్రైవేటు బస్సులు ప్రమాదాలకు గురికాగా, ఆర్‌టిసి బస్సులు 805 వరకు ప్రమాదాల బారిన పడినట్లు లెక్కలు తేల్చారు. అయితే బస్సుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, పాత బస్సులు కావడం వంటి కారణాల వల్లనే ఆర్‌టిసి బస్సుల ప్రమాదాలు ఎక్కువగా ఉన్నట్లు భావిస్తున్నారు.

కళారూపాలతో శాస్త్రీయ అవగాహన

- జెవివి రాష్ట్ర విజ్ఞాన కళాయాత్ర ప్రదర్శనలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

మూఢవిశ్వాసాల వల్ల జరిగే అనర్థాలను పాటలు, నృత్యాలు, చిరు నాటిక రూపాల ద్వారా కళాకారులు ప్రదర్శించి, శాస్త్రీయ అవగాహన కల్పించారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి ఐదున శ్రీకాకుళంలో ప్రారంభమైన రాష్ట్ర విజ్ఞాన కళాయాత్ర బుధవారం తిరుపతికి చేరుకుంది. నగరంలోని ముత్యాలరెడ్డిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శాస్త్రీయ అవగాహన, పర్యావరణ రక్షణ, అందరికీ సమాన విద్యావకాశం తదితర సమస్యలపై చక్కని కళారూపాలు ప్రదర్శించారు.

దొంగ స్వాముల బండారం బట్టబయలు చేసే శ్రీ రాములు మేజిక్ ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విజ్ఞాన వేదిక అధ్యక్షులు మురళీధరన్, త్రిమూర్తులు, జిల్లా అధ్యక్షులు చెంగయ్య, రఫీ, ఎంఇఒ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులు, ప్రసంశ పత్రాలను అందజేశారు.

టిడిపికి టచ్‌లో వైసిపి ముఖ్య నేతలు

- అందరినీ తీసుకోలేమని పార్టీ నేతలకు చంద్రబాబు స్పష్టీకరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి ముఖ్య నేతలు టిడిపికి టచ్‌లోకి వస్తున్న మాట నిజమేనని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ నేతలకు స్పష్టం చేశారు. అందరినీ పార్టీలోకి తీసుకోలేమని, అన్నీ ఆలోచించిన తర్వాతే నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నట్లు సమాచారం. ఉండవల్లిలోని ఆయన నివాసంలో బుధవారం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, కంభంపాటి రామ్మోహన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పొత్తులు, కొత్త చేరికల వల్ల పార్టీలో ఎప్పటి నుంచో కష్టపడిన నేతల రాజకీయ భవిష్యత్తుకు నష్టం జరగకుండా చూడటానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చంద్రబాబు అన్నట్లు సమాచారం. వైసిపి నేతలు తమకు కూడా టచ్‌లోకి వస్తున్నారని చంద్రబాబు దృష్టికి నేతలు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఎన్నికలకు కేవలం 56 రోజులు మాత్రమే ఉందని, పార్టీ నేతలు పూర్తిగా ఎలక్షన్ మూడ్‌లోకి రావాలన్నారు. రా.. కదలిరా సభలు, లోకేష్ శంఖారావం మీటింగ్‌తో పాటు వివిధ రాజకీయ అంశాలపై చర్చించారు. రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచన లేదని నేతలకు చంద్రబాబు స్పష్టం చేసినట్లు సమాచారం.

పేరుకుపోయిన ఫైళ్లు..!

- అనంతపురం కార్పొరేషన్‌లో విచిత్ర పరిస్థితి
- బోగస్ ఫైళ్లూ ఉన్నాయనే సందేహాలు
- సంతకాలు చేయడంలో నూతన కమిషనర్ సందిగ్ధం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులకు సంబంధించి ఫైళ్ల క్లియరెన్స్ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా నిలుస్తోంది. పనులు చేయకుండానే ఫైళ్లను పంపుతున్నారా అనే వాదన కూడా ఉంది. కార్పొరేషన్‌లో పనిచేసే కొందరు అధికారులు బోగస్ ఫైళ్లను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. కొందరు ఆపరేటర్లు ఇలాంటి వ్యవహారాలకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన మేఘ స్వరూప్ ఇటీవల ఐఎఎస్ శిక్షణ పూర్తి చేసుకుని అనంతపురం కార్పొరేషన్ విధులకు కొత్తగా వచ్చారు. ఆయన విధులుకు కొత్త కావడంతో పాలనాపరమైన అంశాలను అవగాహన చేసుకునే పనిలో పడ్డారు. ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో ఉన్న ఫైళ్లపై ఆయన సంతకం చేసేందుకు తటపటాయిస్తున్నారు. పూర్తిగా వాటిని చూడనిదే సంతకం చేస్తే ఎలాంటి సమస్య వస్తుందో అన్న భావనలో ఆయన ఉన్నట్లు సమాచారం. ఒక వేళ కమిషనర్ అన్ని ఫైళ్లను పరిశీలిస్తే బోగస్ ఫైళ్ల వ్యవహారం వెలుగులోకి వచ్చే అవకాశం కన్పిస్తోంది. నకిలీ ఫైళ్ల వ్యవహారం బయటకు వస్తే ఎవరి కొంప మునుగుతుందో అన్న భయం అటు అధికారులు, ఇటు కొందరు గుత్తేదారుల్లో కన్పిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో నూతన కమిషనర్ పెండింగ్ ఫైళ్లను పూర్తి స్థాయిలో పరిశీలించి బోగస్ బహిర్గతమయ్యేలా చర్యలు చేపడతారా.? లేక ఒత్తిళ్లకు జడిసి గత అధికారుల మాదిరే మౌనంగా ఉంటారా అన్న సందేహాన్ని గుత్తేదారులు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఫైళ్ల వ్యవహారంలో వాస్తవాలను బయటకు తీయాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు.

కొలిక్కిరాని కంప్యూటర్ల సమస్య

కార్పొరేషన్‌లో కంప్యూటర్ల సమస్య కొలిక్కి రావడం లేదు. కంప్యూటర్ల కొనుగోలులో కొటేషన్లను తగ్గించి రెండు దపాలుగా టెండర్లు నిర్వహించినా ఒక్క గుత్తేదారు కూడా ముందుకు రాలేదు. నూతన కమిషనర్ మేఘస్వరూప్ బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే రెండోసారి కంప్యూటర్ల కొనుగోలుకు మరో టెండర్ నోటీసు ఇచ్చారు. కంపెనీ రేట్లు తగ్గించి నిర్వహించిన టెండర్లలో పాల్గొని నష్టపోవటం ఇష్టం లేక కాంట్రాక్టర్లు ముఖం చాటేశారు. అధికారుల నిర్వాకంతో ఇంజినీరింగ్ అధికారులు కంప్యూటర్లు లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ ప్రభావం నగరంలో అభివృద్ధి పనులపై పడుతోంది. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నిర్వాకంతో నాలుగు నెలలుగా మున్సిపల్ కార్పొరేషన్‌లో కంప్యూటర్ సామగ్రి టెండర్ల ప్రక్రియ ఒక అడుగు కూడా ముందుకు పడడం లేదు. ఈ సమస్యపై సకాలంలో అటు పాత కమిషనర్ భాగ్యలక్ష్మి గానీ, నూతన కమిషనర్ మేఘ స్వరూప్ గానీ పూర్తి స్థాయిలో స్పందించలేదన్న విమర్శలు ఉన్నాయి.

ఎపి నిట్‌ను ప్రగతిపథంలో నిలుపుతా

- ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ బిఎస్.మూర్తి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం (పశ్చిమగోదావరి జిల్లా)

ఎపి నిట్‌ను సిబ్బంది సహకారంతో ప్రగతిపథంలో నిలిపేందుకు కృషి చేస్తానని ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ బిఎస్.మూర్తి తెలిపారు. హైదరాబాద్ ఐఐటి డైరెక్టర్‌గా విధుల్లో ఉన్న ఈయనకు కేంద్రప్రభుత్వం ఎపి నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మూర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు నాగపూర్ ఎన్ఐటి డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే నిట్ ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా బిఎస్.మూర్తి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ దేశ ప్రగతిలో విద్యార్థుల భాగస్వామ్యం అత్యంత కీలకమైందన్నారు. ప్రజలకు మేలు చేసే విభిన్న పరిశోధనలు, ప్రాజెక్టులపై దృష్టి సారించాలని తెలిపారు. దేశంలో 31వ నిట్‌గా అవతరించిన ఎపి నిట్‌ను టాప్-10లోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనను అందించేలా చర్యలు తీసుకోవడంతోపాటు వారికి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. తన దృష్టికి తీసుకొచ్చే ఏ సమస్యనైనా పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానని వివరించారు. డీన్‌లు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందితో వివిధ అంశాలపై చర్చించి వారికి పలు సూచనలిచ్చారు. ప్రాంగణంలోని భవన సముదాయాలను పరిశీలించారు. ముందుగా రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్‌శంకర్‌రెడ్డి మూర్తికి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు డాక్టర్ జిఆర్‌కె.శాస్త్రి, డాక్టర్ టి.కురుమయ్య, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ జిబి.వీరేష్‌కుమార్, డాక్టర్ కార్తీక్ శేషాద్రి, ఆచార్యులు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

మునికూడలిలో ఇసుక దొంగలు

- అనుమతులు లేకుండానే తరలింపు
- రూ.కోట్ల విలువైన ఇసుక దోపిడీ

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం మండలం మునికూడలి ఇసుక దొంగలు పడ్డారు. ఎలాంటి అనుమతులు లేకుండా అనధికారికంగా ర్యాంపులు నిర్వహిస్తున్నారు. రాత్రిపగలు తేడా లేకుండా రూ.కోట్లాది విలువైన ఇసుకను తరలించేస్తున్నారు. ఇదంతా కళ్లముందే జరుగుతున్నా పట్టనట్టు వ్యవహరిస్తున్న అధికారుల వైఖరిపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక తవ్వి, రవాణా చేయడానికి ప్రతిమా ఇన్‌ఫ్రాస్ట్రకర్చర్ అనే ప్రయివేటు సంస్థ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ప్రభుత్వ అదేశాల మేరకు అనుమతులన్న ర్యాంపుల నుంచి సంస్థ ఇసుకను సేకరించి సరఫరా చేస్తుంది. కాని సీతానగరం మండలంలో ఎలాంటి అనుమతులు లేకపోయిన ప్రయివేటు వ్యక్తులు అనధికార ర్యాంపులను నిర్వహిస్తూ ఇసుకను తవ్వేసుకుంటున్నారు. మునికూడలి, కాటవరం, బొబ్బిల్లంక ర్యాంపులకు ఇప్పటి వరకూ ఎన్‌జిటి నుంచి సంబంధిత సంస్థకు ఎలాంటి అనుమతులు రాలేదు. జనవరి 25న జరిగిన రాష్ట్ర స్థాయి మినిట్ సమావేశంలోనూ సీతానగరం మండలానికి సంబంధించి ఏ ర్యాంపునకూ అనుమతుల ప్రస్తావనే లేదు.

కాని మునికూడలి ఇసుక ర్యాంపు నుంచి మూడు నెలలుగా భారీ యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. ప్రతి రోజూ వందల లారీల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. సంబంధిత అధికారులకు పట్టించుకున్న దాఖలాలు లేవు. అటు ప్రభుత్వం కాని, ప్రభుత్వం నుంచి లీజుకు తీసుకున్న సదరు గుత్తెదారు సంస్థ సైతం దీనిపై నోరు మెదపటంలేదు. ప్రక్కిలంక ర్యాంపునకూ పర్యావరణ అనుమతులు ఇంకా రాలేదు. రెండున్నర నెలలు నుంచి ఇక్కడ నుంచీ లక్షల టన్నుల ఇసుక తరలిపోతుంది. అటు భూగర్భ మరియు గనులశాఖ అధికారులుగాని, ఇటు రెవెన్యూ, ఇరిగేషన్, రవాణా, ఎస్ఇబి, టాస్క్‌ఫోర్స్, గ్రౌండ్ వాటర్ అధికారులు గానీ ఈ అక్రమ తవ్వకాలపై కనీసం నోరు కూడా మెదపట్లేదు. నెలకు రూ.20 కోట్ల నుంచి రూ.25 కోట్ల విలువచేసే ఇసుక తరలిపోయినట్టు సమచారం. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇప్పటికే లక్షల టన్నుల ఇసుకను దోచుకుపోయారు. రైతుల పట్టాభూములు, ప్రభుత్వానికి సంబంధించిన భూమి అనే తేడా లేకుండా ప్రభుత్వానికి సీనరేజీ పన్ను కట్టకుండా ఇసుకను తవ్వేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ అక్రమ ఇసుక దందాపై ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు పలుమార్లు అందోళనలు నిర్వహించినా చర్యలు శూన్యం.

ప్రశ్నిస్తే బెదిరింపులు, దాడులు

ఇసుక అక్రమ తవ్వకాలను ప్రశ్నించినవారిపై మాఫియా దాడులకు సైతం దిగుతోంది. దళిత యువకుని శిరోముండనం ఈ కోవలో జరిగినదే. వార్తా సేకరణకు వెళ్తున్న విలేకరులను సైతం అక్రమార్కులు బెదిరింపులకు దిగుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, విచారణ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ ఇసుక తవ్వకాలు జరుపుతున్న ప్రాంతాల్లో సర్వే చేసి, ఎంత మేరకు నష్టం వాటిల్లిందో చట్టప్రకారం ప్రభుత్వానికి పన్ను రూపంలో చెల్లించాల్సిన ధనాన్ని రికవరీ చేయాలని కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుపుతున్న భారీ యంత్రాలు, రవాణా చేస్తున్న లారీలను సీజ్ చేయాలని కోరుతున్నారు.

అనుమతులు లేవు

-ఎడి, జిల్లా భూగర్భ, గనులశాఖ

సీతానగరం మండలంలో ఏ ఇసుక ర్యాంపునకు పర్యావరణ అనుమతులు లేవు. కొత్తగా అనుమతులు రావాల్సి ఉంది. ఓపెన్ ఇసుక రీచ్‌లకూ అనుమతులు లేవు.

పాఠశాల విద్యాశాఖ కమిషనరు కార్యాలయం ఆత్మకూరుకు మార్పు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పాఠశాల విద్యాశాఖ కమిషనరు నూతన కార్యాలయ భవనాన్ని మంగళగిరి మండలం ఆత్మకూరులో ఆ శాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. ఇప్పటి వరకు పాఠశాల విద్యాశాఖ కమిషనరేట్ ఇబ్రహీంపట్నంలో ఉండగా, తాజాగా గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఆత్మకూరులోని వెంకటాద్రి టవర్స్, డోర్ నెంబరు398/3 చిరునామాలోకి మార్చామన్నారు. నూతన కార్యాలయ భవనంలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యాలయ ప్రారంభోత్సవంలో పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రయివేటీకరణను విరమించుకోవాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ విరమించుకోకుంటే తగిన బుద్ధి చెబుతామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 1098వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ ఎల్ఎంఎం, ఎస్‌బిఎం విభాగానికి చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ నాయకులు సత్యనారాయణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల సమయంలో ప్రభుత్వ రంగానికి నష్టం కలిగిస్తున్న పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కును ప్రయివేటీకరించడం లేదని ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు
నిట్ నెం.46-47/2023-24/ఇఇ(ఆర్ అండ్ బి) ఒంగోలు, తేది : 09.02.2024
2 పనుల కొరకు రూ.28.54 లక్షల విలువతో ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్లను ఆహ్వానించమైనది. టెండర్ రసీదు చివరి తేది : 28.02.2024, మ.3.30 గం. వరకు విధిగా నిర్ణయించారు. తదుపరి వివరాలను ఇ మార్కెట్ ప్లేస్ అనగా.. www.apeprocurement.gov.in వద్ద చూడగలరు.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ఆర్ అండ్ బి) డివిజన్, ఒంగోలు
DIPRNo.12984/CL/ADVT/1/1/2021-22

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు
నెం.13/టి.ఓ/2023-24, తేది : 13.02.2024
ర.భ శాఖ మైలవరం డివిజను పరిధిలో గల అత్యవసర రోడ్డు మరమ్మత్తులు (3) పనులకు గాను ఆన్‌లైన్ టెండర్లు కోరడమైనది. 3 పనుల అంచనా విలువ : రూ.45.32 లక్షలు. టెండర్లు స్వీకరించు తేదీలు : 16.02.2024, రాత్రి 10 గం. నుండి. టెండర్లు స్వీకరించుటకు ఆఖరు తేది : 20.02.2024 మ.3 గం.ల వరకు. ఇతర వివరములకు ఫోన్ : 9440818058 లో సంప్రదించగలరు.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, మైలవరం
DIPRNo.12989/CL/ADVT/1/1/2021-22

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
గణపవరం బ్రాంచ్
గణపవరం, నాదెండ్ల మండలం, పల్నాడు జిల్లా, ఆంప్ర-522619.
వాహనం వేలం ప్రకటన (సంక్షిప్త పద్ధతిలో)
ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీత బకాయి మొత్తము చెల్లింపులో విఫలమైనందున, బ్యాంక్ వారిచే 'ఋణగ్రహీత చే అమలు చేయబడిన తనఖా ఒప్పందము' క్రింద సంక్రమించిన అధికారారములను వినియోగించుకుంటూ ఈ దిగువ చెప్పిన తిరిగి స్వాధీనము/జప్తు చేసిన వాహనమును "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే' & "అక్కడ ఏమి ఉన్నదో అదే" పద్ధతి పై వేలం వేయబడును.

ఋణగ్రహీతలు పేర్లు & చిరునామా	తనఖాలో ఉన్న వాహనం వివరములు	రిజర్వు ధర, ధరావత్తు & బిడ్ పెంపుదల
శ్రీ పొదిలి రామారావు (లేటు) మరియు శ్రీమతి పొదిలి వరలక్ష్మి, (ఋణగ్రహీత) ఖాతా నెం. 98470600002374	Vehicle No: AP27BY7220 Year: 05/2018 KUV 100 NXT K8 6S D (Diesel)	రిజర్వు ధర రూ. 2,80,000/- (రిజర్వు ధర మరియు అమ్మకం మొత్తంపై వర్తింపచేయు జిఎస్‌టి) ధరావత్తు రూ.28,000/-
మొత్తం బకాయి : తేది: 10.02.2024 నాటికి రూ.8,53,471.25 పై. + తేది.11.02.2024 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.		బిడ్ పెంపుదల రూ.10,000/-

అకౌంట్ పేరు : కొత్త మధ్యవర్తి ఖాతా నెం.98470015181219, IFSC code: BARB0EXTNAD (ఐదవ అక్షరం-జీరో), బ్రాంచ్ పేరు : బ్యాంక్ ఆఫ్ బరోడా: గణపవరం బ్రాంచ్.
ఆన్‌లైన్ పద్ధతి ద్వారా వాహన వేలం https://bob.auctiontiger.net/తేది/రోజు/ ఇ-వేలం యొక్క సమయం : 06.03.2024, బుధవారం మ॥12.00 గం.ల నుండి సా॥04.00 గం.ల వరకు, బిడ్ సమర్పించుటకు చివరి తేది.05.03.2024, మంగళవారం, సా॥ 04.00 గం.ల లోపు, ఉద్దేశించిన కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనాన్ని 02.03.2024న ఉ॥11.00 గం.ల నుండి సా॥04.00 గం.లలోపు తనిఖీ చేయవచ్చు. (శ్రీ స్టార్ పార్కింగ్ సెంటర్, ప్లాటు నెం.28, ఫేజ్ 1 & 2, విశ్వనాథ హోటల్ వెనుక వైపు, ఆటో నగర్, గుంటూరు, మరియు ఆన్‌లైన్ వేలం ప్రక్రియ కోసం దయచేసి అధీకృత అధికారిని ఫోన్‌లో సంప్రదించండి.నెం.9885054327
ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు :
1. బ్యాంక్ ఆఫ్ బరోడా ఎటువంటి కారణం తెలుపకనే స్వీకరించిన ఆఫర్(లు) లేదా బిడ్ (లు) ఏదైనా లేదా అన్నింటిని తిరస్కరించే హక్కు ఉంటుంది. 2. బ్యాంక్ ఆఫ్ బరోడా సంబంధిత ఈ-వేలాన్ని ఎటువంటి కారణం తెలియకుండా అంగీకరించే/తిరస్కరించే/వాయిదా వేసే /రద్దు చేసే హక్కు ఉంటుంది. 3. అధీకృత అధికారికి తెలిపిన సమాచారం మేరకు, వాహనంపై ఎటువంటి ఋణభారం లేదు. ఏది ఏమైనప్పటికి ఆసక్తి గల బిడ్డర్లు తమకు తాముగా వాహనం తనిఖీ చేయడం మరియు సంతృప్తి చెందడం గురించి వారి స్వంత/స్వతంత్ర విచారణలు చేసుకోవచ్చు. (పూర్తి నియమ నిబంధనలకు https://bob.auctiontiger.net/ ను చూడగలరు).
తేది : 14-02-2024, ప్రదేశం : గణపవరం సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
జవ్వార్‌పేట బ్రాంచి (02721)
మెయిన్ రోడ్, జవ్వార్‌పేట, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, ఎపి
ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జవ్వార్‌పేట బ్రాంచి (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తమును కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జవ్వార్‌పేట (02721) బ్రాంచి (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. 14-03-2024న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది ఈ-ఆక్షన్‌కి ముందు వరకు
1) ఋణగ్రహీత / హామీదారుల వివరములు : 1) శ్రీమతి కురిచేటి లక్ష్మి భారతి, భర్త : కురిచేటి ఛాయ శ్రీనివాస గుప్త, 7-353, గొడుగుపేట, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. పిన్‌కోడ్ -521001. 2) శ్రీ కురిచేటి ఛాయ శ్రీనివాస గుప్త, తండ్రి : కె. వెంకటేశ్వరరావు, 7-353, గొడుగుపేట, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. పిన్‌కోడ్ -521001.
బకాయి మొత్తం : డిమాండ్ నోటీసు తేది 03-06-2019 నాటికి రూ. 7,76,809.00/- (అక్షరాలా ఏడు లక్షల డెబ్భై ఆరు వేల ఎనిమిది వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) ఇప్పటి వరకు వచ్చిన వడ్డీ, ఖర్చులు ఛార్జీలతో పాటు.
ఆస్తి వివరములు : శ్రీమతి కురిచేటి లక్ష్మి భారతి గారి పేరిట ఎ.పి. కృష్ణా జిల్లా, మచిలీపట్నం, సుల్తాన్‌నగరం గ్రామ పంచాయితీ, ఎస్.ఎన్. గొల్లపాలెం (గ్రా), డి.నెం. 1/1, ఆర్.ఎస్.నెం. 414/1 వద్ద 500 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి మరియు బిల్డింగ్ - అందలి సుమారు 500 చ॥అ॥ల విస్తీర్ణంలోని స్థలంలో నిర్మించిన ఫ్యాక్టరీ - ఎసి షీట్ రూఫ్ షెడ్. హద్దులు : తూర్పు : కురిచేటి రామచంద్రరావు గారి భూమి, దక్షిణం : మంచినీటి కాలువ, పంట కాలువ, పడమర : ఘంటా వెంకటేశ్వరరావు గారి భూమి, ఉత్తరం : బందర్ నుండి విజయవాడ వెళ్ళు రోడ్డు.
రిజర్వు ధర : రూ. 25,50,000/- ధరావత్తు : రూ. 2,55,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 25,500/-
వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : www.unionbankofindia.co.in నందు చూడగలరు. అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తులపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం బ్రాంచి హెడ్ మొబైల్ నెం. 7416117270. Mail ID : ubin0802727@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.
చట్టబద్ధమైన ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చట్టం 8(6) రూలు / 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.
తేది : 07-02-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : మచిలీపట్నం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జవ్వార్‌పేట (02721) బ్రాంచి

యుపిఎస్‌సి సివిల్స్ నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ: ఇండియన్ సివిల్ సర్వీసుల్లో 1,056 పోస్టుల భర్తీకి సివిల్ సర్వీస్ ఎగ్జామినేషన్ పరీక్షకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. బుధవారం నుంచి వచ్చే నెల మార్చి 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ప్రిలిమినరీ పరీక్ష మే 26న, మెయిన్స్ అక్టోబర్ 19న జరుగనున్నది. దాంతో పాటు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లో 150 పోస్టు భర్తీకి సైతం ప్రత్యేకంగా నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ పోస్టుల కోసం అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన విద్యాసంస్థల నుంచి బ్యాచిలర్ డిగ్రీ లేదా తత్సమాన కోర్సులో ఉత్తీర్ణత కలిగి ఉండాలి. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 21-32 సంవత్సరాల మధ్య ఉండాలి. అయితే, రిజర్వేషన్ల ఆధారంగా మినహాయింపు సైతం ఉంటుంది. ఓబీసీ, ఇతర అభ్యర్థులు ఫీజు రూ.100 చెల్లించాలి. మహిళలు, ఎస్‌సి, ఎస్‌టి, వికలాంగులకు ఫీజు నుంచి మినహాయింపు ఉంటుంది.

బిల్కిస్ బానో కేసు సుప్రీంకోర్టులో గుజరాత్ ప్రభుత్వం రివ్యూ పిటిషన్

న్యూఢిల్లీ : బిల్కిస్ బానో సామూహిక లైంగికదాడి కేసులో గతనెల 8 నాటి సుప్రీంకోర్టు తీర్పుపై గుజరాత్ ప్రభుత్వం స్పందించింది. ఈ కేసులో సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్‌ను దాఖలు చేసింది. నాటి తీర్పులో న్యాయస్థానం రాష్ట్రంపై చేసిన వ్యాఖ్యలు 'అత్యంత అసమంజకరం' అని గుజరాత్ ప్రభుత్వం పేర్కొన్నది. వాటిని తొలగించాలని కోరింది. 2002లో రాష్ట్రంలో జరిగిన మతపరమైన అల్లర్లలో బిల్కిస్ బానోపై సామూహిక లైంగికదాడి చేసి ఆమె కుటుంబానికి చెందిన 14 మందిని హత్య చేసిన కేసులో దోషులుగా తేలి, యావజ్జీవ కారాగార శిక్ష పడిన 11 మందికి గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేయటంపై సర్వోన్నత న్యాయస్థానం గతనెల 8న తీర్పులో అభ్యంతరం వ్యక్తం చేసింది. రెమిషన్ మంజూరు చేసిన గుజరాత్ ప్రభుత్వ ఉత్తర్వును సైతం కొట్టిపారేసింది. గుజరాత్ ప్రభుత్వం "నిందితులతో సామరస్యపూర్వకంగా వ్యవహరించి, సహకరించింది" అని అత్యున్నత న్యాయస్థానం చేసిన పరిశీలన రాష్ట్రానికి తీవ్ర నష్టం కలిగించిందని తన రివ్యూ పిటిషన్‌లో వాదించింది. 2022, మేలో నాటి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారమే తాము పని చేశామని పేర్కొన్నది. రాష్ట్రానికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలను తొలగించాలని పిటిషన్‌లో బీజేపీ ప్రభుత్వం కోరింది.

దళిత వరుడికి అవమానం

గాంధీనగర్ : బీజేపీ పాలిత గుజరాత్ రాష్ట్రంలో దళితులకు రక్షణ కరువైంది. తాజాగా గాంధీనగర్‌లోని చదసానా గ్రామంలో నలుగురు వ్యక్తులు దళిత వరుడిని గుర్రం నుంచి బలవంతంగా దించి, దుర్భాషలాడారు. వీరిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

వరుడు తన బారాత్‌లో భాగంగా మధ్యాహ్నం 1 గంటల సమయంలో గుర్రపు స్వారీ చేస్తూ గ్రామం గుండా వెళుతుండగా, మోటారు సైకిల్‌పై వచ్చిన వ్యక్తి వరుడిని బెదిరించాడు. బలవంతంగా గుర్రంపై నుంచి దించాడు. కుల దూషణలకు పాల్పడ్డాడు. "నా సోదరుడిని గుర్రం నుంచి బలవంతంగా దించిన తర్వాత, మా కుటుంబ సభ్యులు ఆ వ్యక్తితో సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించారు.

గుజరాత్ నుంచి జెపి నడ్డా

- బిజెపి రాజ్యసభ అభ్యర్థులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి రాజ్యసభకు ఏడుగురు అభ్యర్థుల పేర్లను బిజెపి ప్రకటించింది. ఇందులో గుజరాత్ నుంచి నలుగురు, మహారాష్ట్ర నుంచి ముగ్గురిని ఎంపిక చేసినట్లు బుధవారం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో గుజరాత్ నుంచి పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, సీనియర్ నేతలు గోవింద్ భాయ్, మయాన్ భాయ్ నాయక్, జశ్వంత్ సిన్హ్ సలామ్ సిన్హ్ పార్మర్ లు నామినేషన్ దాఖలు చేయనున్నారు. అలాగే మహారాష్ట్ర నుంచి మాజీ సిఎం అశోక్ చౌవాన్, మేధా కులకర్ణి, డాక్టర్ అజిత్ గోప్చాడేలు పెద్దల సభకు పోటీ చేయనున్నారు.

1 లోక్‌సభ, 9 అసెంబ్లీ స్థానాల్లో సిపిఎం పోటీ

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల అన్నారని చెప్పారు. అంటే అంటే, దొడ్డిదారిన ఉక్కు అమ్మకానికి టిడిపి మద్దతిస్తున్నట్టే కదా? అని శ్రీనివాసరావు ప్రశ్నించారు.

వైసిపి రాజధాని డ్రామాలు

రాష్ట్ర రాజధాని విషయంలో వైసిపి ఇంతవరకూ మూడు అని చెప్పి, నేడు ఉమ్మడి రాజధాని హైదరాబాద్ అంటూ తెరపైకి కొత్త వివాదం తేవడంపై శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రను ఉద్ధరించడానికే విశాఖ రాజధాని అని చెప్పి తాజాగా ఉమ్మడి రాజధాని కోసం పోరాడతాం అంటే ప్రజలను మోసగించడం కాదా? అని, ఎపి-తెలంగాణ ప్రజల మధ్య చిచ్చుపెట్టడం కాదా? అని ప్రశ్నించారు. అమరావతిలో భవనాలు ఉన్నాయని. రైతులూ పోరాడుతున్నారని, ఈ నేపథ్యంలో నాలుగో రాజధాని అనడం చూసి ప్రజలు నవ్వుతున్నారని తెలిపారు. విశాఖ రైల్వే జోన్ విషయంలో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి నాటకాలు ఆపాలని డిమాండ్ చేశారు. భూములు ఉన్నాయని జిల్లా కలెక్టర్ స్పష్టంగా చెప్పినా రైల్వే జోన్ కోసం బిజెపి వాళ్లు విశాఖలో ధర్నాలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు.

దశాబ్దం నుంచి దగా

- మోడీ హామీలు నీటి మీద రాతలే....!
- రెట్టింపు కాని అన్నదాతల ఆదాయం
- ఇది రాష్ట్రాలకు సంబంధించిన అంశమంటూ బుకాయింపు

న్యూఢిల్లీ : అది 2016వ సంవత్సరం ఫిబ్రవరి నెల. పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సిద్ధమవుతున్న తరుణం. ఆ సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. 2022 నాటికి దేశంలో అన్నదాతల ఆదాయం రెట్టింపు చేస్తానని అందులో సగర్వంగా ప్రకటించారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తామని 2019లో విడుదల చేసిన ఎన్నికల ప్రణాళికలో కూడా బిజెపి నమ్మబలికింది. ఇందుకోసం సంస్థాగత సంస్కరణల నిమిత్తం నగదు బదిలీ సహా పలు చర్యలను ఏకరువు పెట్టింది. ఐదు సంవత్సరాలు గడిచిపోయాయి. ఆ హామీ అలాగే మిగిలిపోయింది. పైగా బిజెపి హయాంలో రైతన్నల ఆదాయం మరింత పడిపోయింది.

ఇవీ వాస్తవాలు...

2022-23 సంవత్సరపు లెక్కలు ఇంకా అందుబాటులోకి రాలేదు. 2021లో విడుదల చేసిన సర్వే నివేదిక ప్రకారం 2015-16లో రూ.96,703గా ఉన్న రైతు కుటుంబాల సగటు వార్షిక ఆదాయం 2018-19 నాటికి రూ.1,22,616కి పెరిగింది. దీనిని బట్టి అర్థమయింది ఏమిటంటే రైతుల ఆదాయం కేవలం నామమాత్రంగా 2.98% మాత్రమే పెరిగింది. 2002-03 నుండి 2012-13 మధ్య కాలం వరకూ రైతు కుటుంబాల సగటు వార్షిక ఆదాయం 3% మేర పెరగగా తాజాగా ఆ స్థాయిలో కూడా పెరుగుదల లేకపోవడం గమనార్హం. 2003-2013 మధ్య దశాబ్ద కాలం దేశాన్ని కాంగ్రెస్ నేతృతత్వంలోని యూడీఎఫ్ పరిపాలించింది. ఇక్కడ గమనించాల్సిన ముఖ్యమైన విషయమేమంటే 2015-16 నుండి పంటల సాగు ద్వారా వచ్చిన ఆదాయం ఏటా 1.5% మేర తగ్గుతూ వస్తోంది.

రాష్ట్రాల పైకి నెట్టేసిన కేంద్రం

రైతుల ఆదాయం తగ్గుతున్నప్పటికీ దేశీయ వ్యవసాయ రంగం గత దశాబ్ద కాలంలో 3.8% వృద్ధి నమోదు చేసింది. అంతకుముందు దశాబ్ద కాలంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ హయాంలో ఈ వృద్ధి 3.5%గా నమోదైంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీ అమలులో పురోగతిపై గత సంవత్సరం డిసెంబరులో అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ సమాధానమిస్తూ 'వ్యవసాయం రాష్ట్రానికి సంబంధించిన అంశం. రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి, రైతుల సంక్షేమానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలే అవసరమైన చర్యలు తీసుకుంటాయి' అని చెప్పి తప్పించుకున్నారు. రాష్ట్రాల ప్రయత్నాలకు కేంద్రం విధానపరమైన చర్యలు, బడ్జెటరీ మద్దతు, వివిధ పథకాలు-కార్యక్రమాల ద్వారా మద్దతు మాత్రం అందిస్తుందని చెప్పుకొచ్చారు.

భూమి లేని రైతులకు అందని పథకం

వ్యవసాయ రంగం కోసం మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి. దీనిని పీఎం కిసాన్ అని పిలుస్తున్నారు. ఈ నగదు బదిలీ పథకాన్ని 2019లో ప్రారంభించారు.

గత సంవత్సరం డిసెంబరులో పార్లమెంటుకు ప్రభుత్వం అందజేసిన సమాచారం ప్రకారం ఈ పథకం ద్వారా ఇప్పటి వరకూ 11 కోట్ల మంది రైతులు లబ్ది పొందారు. అయితే దేశంలోని వ్యవసాయ కార్మికుల్లో కనీసం 55%గా ఉన్న భూమిలేని రైతులు ఈ పథకం పరిధిలోకి రావడం లేదు.

అమలుకు నోచని జాతీయ కమిషన్ సిఫార్సులు

రైతులపై ఏర్పాటు చేసిన జాతీయ కమిషన్ చేసిన సిఫార్సులకు 2018-19 బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. పంటల కనీస మద్దతు ధరలు సగటు ఉత్పత్తి వ్యయం కంటే కనీసం యాభై శాతం అదనంగా ఉండాలన్న సిఫార్సును ఆమోదించింది. దీనికి కట్టుబడి ఉంటామని 2022 డిసెంబరులో వ్యవసాయ మంత్రి పార్లమెంటుకు తెలియజేశారు. అయితే గత దశాబ్ద కాలంలో కనీస మద్దతు ధరల పెంపు యూపీఏ హయాంతో పోలిస్తే కనిష్ట స్థాయిలోనే ఉన్నదని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి.

ఇవీ అంచనాలు...

లక్ష్య సాధన కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు 2016లోనే ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 2012-13లో జాతీయ శాంపిల్ సర్వే కార్యాలయం అందించిన సమాచారాన్ని ఉపయోగించుకుంటూ 2015-16లో భారతీయ రైతుల జాతీయ సగటు వార్షిక ఆదాయం రూ.96,703 ఉంటుందని అంచనా వేసింది. దీని ఆధారంగానే 2022 నాటికి రైతుల ఆదాయం రూ.1,92,694 (2015-16 ధరల ప్రకారం) ఉండాలని లక్ష్యంగా నిర్దేశించింది. 2022-23 ధరల ప్రకారమైతే అన్నదాతల వార్షిక సగటు ఆదాయం రూ.2,71,378 ఉండాలని కూడా తెలిపింది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే ఏడు సంవత్సరాల పాటు వ్యవసాయ ఆదాయం ఏటా 10.4% వృద్ధి సాధించాల్సి ఉంటుందని లెక్కలు వేసింది.

వ్యవసాయ చట్టాలపై వెనక్కి

ఇక 2020లో మోడీ ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ చట్టాల ద్వారా వ్యవసాయ వాణిజ్యం పెరుగుతుందని, రైతులు ఎలాంటి ఆంక్షలు లేకుండా తమ ఉత్పత్తులను ప్రైవేటు కంపెనీలకు అమ్ముకోవచ్చునని తెలిపింది. అయితే ఈ చట్టాలు వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరించేందుకు ఉద్దేశించినవేనని రైతులు ఆందోళనకు దిగారు. ఈ చట్టాలపై తీవ్ర నిరసనలు వ్యక్తం కావడం, అన్నదాతలు దీర్ఘకాలం ఉద్యమించడంతో 2021లో వాటిని కేంద్రం వెనక్కి తీసుకోక తప్పలేదు.

సర్కార్‌కు గుణపాఠం తప్పదు!

- చలో ఢిల్లీ కార్యక్రమంలో రైతులపై అణచివేత చర్యలను ఖండించిన సిఐటియు, ఎఐకెఎస్
- 16న గ్రామీణ బంద్ జయప్రదానికి పిలుపు

రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్న పోలీసులు

న్యూఢిల్లీ : కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీని కల్పించడంతో సహా తమ డిమాండ్ల సాధన కోసం చలో ఢిల్లీకి వెళుతున్న రైతులపై పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో హర్యానా పోలీసులు దారుణంగా హింసాత్మక, అణచివేత చర్యలకు పాల్పడడాన్ని సిఐటియు, ఎఐకెఎస్‌లు తీవ్రంగా ఖండించాయి. రైతులపై బాష్పవాయు గోళాల ప్రయోగానికి డ్రోన్‌లను ఉపయోగించడం చూస్తుంటే ఈ దేశ రైతాంగంపై బిజెపి ప్రభుత్వం ఎంత కక్షతో, ప్రతీకారంతో వుందో అర్థమవుతోందని విమర్శించాయి. ఈ మేరకు సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్, ఎఐకెఎస్ అధ్యక్ష కార్యదర్శులు అశోక్ ధావలె, విజూ కృష్ణన్‌లు వేర్వేరుగా ప్రకటనలు జారీ చేశారు.

నిరసన తెలియచేసే ప్రజాస్వామిక హక్కుపై ఇటువంటి దాడులకు పాల్పడితే పరిస్థితులు తీవ్రంగా మారతాయని హెచ్చరించారు. సంయుక్త కిసాన్ మోర్చా, ఇతర కేంద్ర కార్మిక సంఘాలతో కలిసి ఎఐకెఎస్ ఇటువంటి అణచివేత చర్యలను ప్రతిఘటిస్తుందని నేతలు హెచ్చరించారు. తక్షణమే అరెస్టు చేసిన నేతలందరినీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సరిహద్దుల్లో రెండు పాయింట్ల వద్ద మంగళవారం రైతులపై దాడి జరిగింది. వారిపై లాఠీచార్జి చేయడంతో పాటూ బాష్పవాయు గోళాలను ప్రయోగించారు.

రైతులతో అనేక దఫాలుగా చర్చలు జరిపిన తర్వాత కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ కల్పించడం సాధ్యం కాదని కేంద్ర వ్యవసాయ మంత్రి అర్జున్ ముండా స్పష్టం చేశారు. కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీతో పాటూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా నిరసిస్తూ ఎస్‌కెఎం, సిటియులు నిరంతరంగా పోరాటాలు జరుపుతునే వున్నాయని సిఐటియు పేర్కొంది. అన్ని రంగాల్లో మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజాస్వామ్యంపై, భార రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను, విషపూరితమైన మతోన్మాద దాడులను ప్రతిఘటించాల్సిందిగా సమాజంలోని అన్ని వర్గాలకు పిలుపిచ్చారు. గతేడాది ఆగస్టు 24న ఎస్‌కెఎం-సిటియుల సంయుక్త సదస్సులో రూపొందించిన 21 డిమాండ్ల పత్రాన్ని ఆధారంగా చేసుకుని ఈ నెల 16న దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రగతిశీల కార్యాచరణ చేపట్టనున్నట్లు సిఐటియు, ఎఐకెఎస్, ఎస్‌కెఎంలు ప్రకటించాయి. 16న జరిగే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌లను జయప్రదం చేసేందుకు కార్మికులు, కర్షకులు, ఇతర ప్రజాస్వామ్య శక్తులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని నేతలు పిలుపిచ్చారు. భారతదేశాన్ని కాపాడేందుకు జరుగుతున్న పోరాటం ఇదని, ఈ పోరాటాన్ని మనందరం ఐక్యంగా సాగించాలని కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠాన్ని చెప్పాలన్నారు.

కేజ్రీవాల్‌కు ఆరోసారి ఇడి సమన్లు

- 19న విచారణకు హాజరుకావాలని ఆదేశం

న్యూఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఇడి మరోసారి సమన్లు జారీ చేసింది. బుధవారం సాయంత్రం జారీ చేసిన ఈ సమన్లలో ఈ నెల 19న విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. కేజ్రీవాల్‌కు ఇడి సమన్లు జారీ చేయడం ఇది ఆరోసారి కావడం విశేషం. ఇప్పటికే కేజ్రీవాల్‌కు ఐదుసార్లు ఈడీ నోటీసులు ఇచ్చింది. కానీ ఆయన ఇప్పటి వరకు విచారణకు హాజరుకాలేదు. దీంతో ఇడి అధికారులు కోర్టును ఆశ్రయించగా విచారణకు కేజ్రీవాల్ సహకరించాలని తెలిపింది. దీంతో లిక్కర్ పాలసీ కేసులో మరోసారి కేజ్రీవాల్‌కు ఈడీ నోటీసులు ఇచ్చింది. ఇంతకుముందు 2023 నవంబర్ 2, డిసెంబర్ 21, 2024 జనవరి 3, జనవరి 18, ఫిబ్రవరి 2 తేదీల్లో ఇడి కేజ్రీవాల్‌కు సమన్లు పంపింది. మరోవైపు సార్వత్రిక ఎన్నికల ముందు ఇడి నోటీసులు ఇవ్వడాన్ని ఆప్ తప్పుపడుతోంది. ఉద్దేశ పూర్వకంగానే ఇడిని బిజెపి అడ్డంపెట్టుకుని వేధిస్తోందని ఆప్ ఆరోపిస్తోంది. తాజా నోటీసుపై కేజ్రీవాల్ ఎలా స్పందిస్తారో చూడాలి. ఆరోసారి కూడా విచారణకు కేజ్రీవాల్ డుమ్మా కొడతారా? లేదంటే హాజరవుతారా? అన్నది వేచి తెలియాల్సి ఉంది. ఈ కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా కొన్ని నెలల నుంచి తీహార్ జైల్లో ఉంటున్నారు.

అమెరికాను వణికిస్తున్న మంచుతుపాను

వాషింగ్టన్ : అమెరికా ఈశాన్య ప్రాంతాన్ని తీవ్ర మంచు తుపాను వణికిస్తోంది. దీంతో అక్కడి జనజీవనం స్తంభిస్తోంది. తీవ్ర మంచు తుపాను కారణంగా రోడ్లన్నీ దాదాపు అడుగుమేర మంచుతో కప్పబడి మూసుకుపోయాయి. ప్రయాణాలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. దీంతో పాఠశాలలు మూతపడ్డాయి. న్యూయార్క్, మస్సాచుసెట్స్, పెన్సిల్వేనియా ప్రాంతాల్లో కేవలం ఆన్‌లైన్ క్లాసులు మాత్రమే నిర్వహిస్తున్నారు. ఈ తుపాను కారణంగా పెన్సిల్వేనియాలో ఒక స్నోమొబైలర్ మృతి చెందారు. ఇదే రాష్ట్రంలో సుమారు 1,50,000 ఇళ్లకు కరెంటు సరఫరా ఆగిపోయింది. గత రెండేళ్లలో ఇలాంటి మంచు తుపాన్‌ను చూడలేదని అధికారులు చెబుతున్నారు.

న్యూయార్క్, బోస్టన్‌లలో దాదాపు 1,200 విమానాలు రద్దు...

పెన్సిల్వేనియా నుంచి మస్సాచుసెట్స్ వరకు ఉన్న పట్టణాల్లో మంగళవారం ఉదయం నుంచే మంచు భారీగా కురవడం ప్రారంభమైంది. దాదాపు ఐదు కోట్ల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. కనెక్టికట్‌లోని ఫర్మింగ్టన్ పట్టణంలో దాదాపు 15.5 అంగుళాల మేర మంచు కురిసింది. ఈశాన్య అమెరికాలోని కొన్ని రాష్ట్రాల్లో భారీ వాహనాలు రోడ్లపై ప్రయాణించడాన్ని అధికారులు నిషేధించారు. న్యూయార్క్, బోస్టన్‌లలో దాదాపు 1,200 విమానాలు రద్దయ్యాయి. మరో 2,700 విమాన సర్వీసుల్లో జాప్యం ఏర్పడింది. న్యూయార్క్ నగరంలో 744 రోజుల తర్వాత మంచు కురిసింది. ఇక్కడ 2.5 అంగుళాల మేర హిమపాతం నమోదైంది.

అమెరికా మంత్రిపై అభిశంసన

వాషింగ్టన్: అమెరికా హోమ్‌ల్యాండ్ రక్షణ మంత్రి అలెజాండ్రో మయోర్కాస్‌పై ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానం మంగళవారం అక్కడి ప్రతినిధుల సభలో నెగ్గింది. ఒక మంత్రిపై ఇలా జరగడం అమెరికాలో దాదాపు 150 ఏళ్లలో ఇదే తొలిసారి. అమెరికా- మెక్సికో సరిహద్దుల్లో అక్రమ వలసలను నివారించటంలో అలెజాండ్రో విఫలమయ్యారని ఆరోపిస్తూ రిపబ్లికన్లు ఈ తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే రిపబ్లికన్ పార్టీకి పట్టున్న ప్రతినిధుల సభలో అతి స్వల్ప మెజారిటీతో (214-213) వారు పైచేయి సాధించారు. ఈ అంశం ఇప్పుడు డెమోక్రాట్ల ఆధిక్యం ఉన్న సెనెట్‌కు చేరుతుంది. అక్కడ నెగ్గితేనే మయోర్కాస్ అభిశంసన అమల్లోకి వస్తుంది. ఆయనకు మద్దతుగా ఓటు వేసిన వారిలో ముగ్గురు రిపబ్లికన్ సభ్యులూ ఉన్నారు. మోపిన అభియోగాలు అభిశంసన స్థాయివి కాదని.. దీని వల్ల రాజ్యాంగ విలువలు దెబ్బతింటాయని వారు చెప్పారు. పైగా దీని వల్ల అక్రమ వలసల సమస్య పరిష్కారం కాదని వివరించారు. మయోర్కాస్‌పై ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానంపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్రంగా మండిపడ్డారు. దీన్ని రాజ్యాంగ విరుద్ధ చర్యగా అభివర్ణించారు. రిపబ్లికన్లది రాజకీయ కుట్ర అన్నారు. మయోర్కాస్ గౌరవప్రదమైన పబ్లిక్ సర్వెంట్ అని కొనియాడారు. శరణార్థిగా కుటుంబంతో అమెరికాకు వచ్చిన ఆయన రెండు దశాబ్దాలుగా ప్రజా సేవలో ఉన్నారని తెలిపారు. చట్టాన్ని నిబద్ధతతో అమలు చేశారన్నారు. అయితే మరోవైపు దేశ సరిహద్దులను రక్షించటంలో మయోర్కాస్ విఫలమయ్యారని రిపబ్లికన్లు ఆరోపించారు. ఆ పార్టీకి చెందిన స్పీకర్ మైక్ జాన్సన్ సైతం అభిశంసనను సమర్థించారు.

అన్నదాతలపై డ్రోన్లతో దాడి

(మొదటిపేజీ తరువాయి)

రైతులు తాగేందుకు తీసుకొచ్చుకున్న నీళ్ల బాటిళ్లతో దుస్తులు తడిగా ఉంచుకుంటున్నారు.

రైతన్నలపై ఇంతటి అణిచివేత ఎప్పుడూ లేదు : ఏచూరి

రైతులపై పోలీసు చర్యను సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఖండించారు. ఈ నెల 16న జరగనున్న రైతుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. రైతులపై డ్రోన్లను వినియోగించి మరీ భాష్పవాయు గోళాలు ప్రయోగించి అణిచివేత చర్యలకు పాల్పడటం దుర్మార్గమని ఆయన అన్నారు. ఇంతటి తీవ్రస్థాయిలో రైతులపై అణిచివేత చర్యలు ఎప్పుడూ చూడలేదని ఆయన పేర్కొన్నారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలను గౌరవించడం ప్రభుత్వాల బాధ్యత అని, అణిచివేత చర్యలకు తక్షణమే ముగింపు పలకాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, రైతులకు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని శిరోమణి అకాలీదళ్ బుధవారం డిమాండ్ చేసింది. టియర్ గ్యాస్ ప్రయోగించేందుకు డ్రోన్లను ఉపయోగించవద్దని పంజాబ్ ప్రభుత్వం హర్యానా పోలీసులను కోరింది.

రైతులను నేరస్థులు కారు : మధుర స్వామినాథన్

శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులను నేరస్థులుగా పరిగణించలేమని, వారు దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు అని ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ కుమార్తె మధుర స్వామినాథన్ అన్నారు. రైతులపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఆమె ఖండించారు. తన తండ్రి ఎంఎస్‌కు మరణానంతరం భారతరత్న పురస్కార ప్రదానం సందర్భంగా ఢిల్లీలోని పూసాలో ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్‌ఐ) ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. పంజాబ్ రైతులు పాదయాత్ర చేస్తున్నారని, అయితే వారి కోసం హర్యానాలో జైళ్లు సిద్ధం చేస్తున్నారని ఆమె వాపోయారు. ఢిల్లీలోకి ప్రవేశించకుండా బారికేడ్లు నిర్మించడం ..వారి శాంతియుత ఆందోళనను అడ్డుకోవడమేనన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతనలు నేరస్థులు కాదన్న విషయాన్ని అయినా పాలకులు గుర్తుంచుకోవాలని కోరారు. అణిచివేత ప్రయత్నాలు విరమించి తక్షణమే రైతులతో చర్చలు ద్వారా పరిష్కార మార్గాలు వెతకాలని కోరారు.

చర్చలకు సిద్ధంగా ఉన్నాం : అర్జున్ ముండా

రైతులతో చర్చలకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా వెల్లడించారు. సాధారణ జనజీవనం భగ్నం కాకుండా చూడాలని తాను రైతు సంఘాలను కోరుతున్నానని, అలాగే, రైతు నాయకులతో నిర్మాణాత్మక చర్చలకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం తన నిర్బంధ చర్యలను విడనాడి, చర్చలకు సహృద్భావ వాతావరణం కల్పించాలని పంజాబ్ కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ జనరల్ సెక్రటరీ సర్వన్ సింగ్ పంధేర్ బుధవారం అభ్యర్థించారు. పాదయాత్ర చేస్తున్న రైతులను చెదరగొట్టేందుకు పోలీసులు సెల్ఫ్‌లోడింగ్ రైఫిల్ (ఎస్-ఎల్ఆర్)ను ప్లాస్టిక్, రబ్బరు బుల్లెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్నారని ఆయన విమర్శించారు.

పేటియం తలుపు తట్టిన ఇడి..!

- మనీలాండరింగ్‌పై విచారణ
- ఇప్పటికే ఆర్‌బిఐ చర్యలు
- మరో 10 శాతం షేర్ పతనం
- ఇన్వెస్టర్లలో సొమ్ము ఆవిరి

న్యూఢిల్లీ : పేటియం పేమెంట్ బ్యాంక్‌పై నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలో ఆ సంస్థపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రాథమిక దర్యాప్తును ప్రారంభించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆంక్షలతో ఇప్పటికే తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న పేటియం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ తాజాగా ఇడి విచారణ రిపోర్టులతో బెంబేలెత్తుతోంది. మరోవైపు పేటియం షేర్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడికి గురైతున్నాయి. ఆర్‌బిఐ సమాచారం మేరకు ఇడి రంగంలోకి దిగిందని తెలుస్తోంది. మనీలాండరింగ్‌కు తోడు విదేశీ నిధుల ఉల్లంఘనలపై ఇడి దర్యాప్తు చేస్తోందని రిపోర్టులు వస్తోన్నాయి. నిధుల దారి మళ్లింపు జరిగినట్లు ఆరోపణలు వస్తే ఇడి దర్యాప్తు చేస్తుందని ఇటీవల కేంద్ర రెవెన్యూ శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా పేర్కొన్న విషయం తెలిసిందే.

బుధవారం సెషన్‌లోనూ బిఎస్‌ఇలో వన్97 కమ్యూనికేషన్స్ షేర్ 10 శాతం పతనమై రూ.342.15 వద్ద ముగిసింది. ఇది జీవిత కాల కనిష్ట స్థాయి కావడం గమనార్హం. 2023 అక్టోబర్‌లో ఆల్ టైం గరిష్ట స్థాయి రూ.998 వద్ద నమోదయిన విలువతో పోల్చితే బుధవారం నాటికి 65 శాతం పతనమైంది. జనవరి 31 నుంచి ఇప్పటి వరకు 53 శాతం క్షీణించింది. గత నెల 31 నుంచి ఇప్పటి వరకు పది సెషన్లలో పేటియం మార్కెట్ కాపిటలైజేషన్ రూ.26 వేల కోట్లు ఆవిరయ్యింది. అంటే ఆ మొత్తం మదుపర్లు నష్టపోయారు. ఇప్పటికే తీవ్ర ఒడిదొడుకుల్లో ఉన్న పేటియం షేర్ రూ.275కి పడిపోయే అవకాశాలు ఉన్నాయని గ్లోబల్ బ్రోకింగ్ ఏజెన్సీ మాక్వైర్ అంచనా వేయడంతో ఆ సూచీపై మరింత ఒత్తిడి చోటు చేసుకుంది. పేటియం పేమెంట్ బ్యాంక్‌పై చర్యలు కొనసాగుతాయని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇటీవల స్పష్టం చేశారు. పేటియంపై ఆర్‌బిఐ నియంత్రణ చర్యల్ని సమీక్షించేది లేదని శనివారం పేర్కొన్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి 29 నుంచి పేటియం పేమెంట్ బ్యాంక్ లిమిటెడ్ (పిపిబిఎల్) డిపాజిట్లు సేకరించకూడదని, రుణాలు జారీ చేయరాదని ఆర్‌బిఐ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. వినియోగదారుల ఖాతాలు, ప్రీ పెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్టాట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ (ఎన్‌సిఎంసి) కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు చేయకూడాదని స్పష్టం చేసింది. ఈ దెబ్బతో పేటియం షేర్లు పాతాలానికి పడిపోతున్నాయి. మరోవైపు పేటియం ఖాతాదారులు సగానికి పైగా జారి పోయారు. ఇతర చెల్లింపు వేదికలను ఆశ్రయిస్తున్నారు.

ఆధునిక ప్రపంచానికి స్మార్ట్ ప్రభుత్వాలు అవసరం : ప్రధాని మోడీ

దుబాయ్: ఆధునిక ప్రపంచానికి సాంకేతిక ఆధారిత స్మార్ట్ ప్రభుత్వాలు అవసరమని ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలిపారు. దుబాయ్ వేదికగా జరుగుతున్న వరల్డ్ గవర్నమెంట్ సమ్మిట్-2024లో ఆయన ప్రసంగించారు. గత పదేళ్లుగా మినిమమ్ గవర్నమెంట్, మాగ్జిమమ్ గవర్నెన్స్ (కనిష్ఠ ప్రభుత్వం, గరిష్ఠ పాలన) నినాదంతో భారత ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. యుఎఇ అధ్యక్షులు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ విజన్ ఉన్న నాయకుడని, ఆయన నాయకత్వంలో దుబాయ్ ప్రపంచ ఆర్థిక, సాంకేతిక కేంద్రంగా మారుతోందని ప్రశంసించారు. 'మినిమమ్ గవర్నమెంట్.. మాగ్జిమమ్ గవర్నెన్స్ నినాదంతో పని చేస్తున్నాం. 50 కోట్ల మంది ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానించాం. ఆధునికతవైపు దూసుకుపోతున్న ప్రపంచానికి దశాబ్దాలుగా ఉగ్రవాదం, వాతావరణ మార్పులు, ఆరోగ్యం, ఇంధనం, నీరు, ఆహార భద్రత రూపంలో అనేక సవాళ్లు ఎదురవుతూనే ఉన్నాయి. మరోవైపు సాంకేతికత మనిషిని అభివృద్ధివైపు నడిపిస్తూనే.. అంతరాయాలను సృష్టిస్తోంది" అని ప్రధాని మోడీ తెలిపారు. కాగా, రెండు రోజుల పర్యటనలో భాగంగా మోడీ మంగళవారం యుఎఇకి చేరుకున్న సంగతి తెలిసిందే. వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫిన్‌టెక్ తదితర రంగాలకు సంబంధించి ఇరు దేశాల మధ్య 8 ఒప్పందాల మార్పిడి జరిగింది. బుధవారం వరల్డ్ గవర్నమెంట్ సమ్మిట్‌లో పాల్గొన్న అనంతరం యూఏఈలోని తొలి హిందూ దేవాలయాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు.

బెంగాల్ పోలీసుల దాష్టీకాన్ని ఖండించిన సిఐటియు, ఎఐకెఎస్

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లో మంగళవారం నాడు శాంతియుతంగా ప్రజా ఆందోళనలో పాల్గొంటున్న కామ్రేడ్ అనరుల్ ఇస్లాంను కాల్చి చంపిన పశ్చిమ బెంగాల్ పోలీసుల దారుణ చర్యలను సిఐటియు, ఎఐకెఎస్‌లు తీవ్రంగా ఖండించాయి. ఇస్లాం మృతికి కారకులైన వారిని గుర్తించి, వారిపై సత్వరమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్, ఎఐకెఎస్ అధ్యక్ష కార్యదర్శులు అశోక్ ధావలె, విజూ కృష్ణమూర్తిలు వేర్వేరుగా ప్రకటనలు జారీ చేశారు. ఈ నెల 16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌నకు ఎస్‌కెఎం-సిటియులు సంయుక్తంగా పిలుపిచ్చాయి. అయితే బెంగాల్ హయ్యర్ సెకండరీ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని ఆ పోరాటాన్ని బెంగాల్‌లో 13నే నిర్వహించారు. ఆ కార్యక్రమంలో భాగంగా శాంతియుతంగా పౌర ఉల్లంఘన కార్యాచరణలో పాల్గొంటున్న వ్యవసాయ కార్మికుడు, ఎఐఎడబ్ల్యుయు కార్యకర్త అనరుల్ ఇస్లామ్ (53)ను పోలీసులు కాల్చి చంపడాన్ని నేతలు ఖండించారు. ఆ అమరవీరునికి అరుణాంజలి ఘటించారు. ఇలాంటి చర్యలతో ప్రజా పోరాటాలు ఆగవని, మరింత ఉధృతంగా ముందుకు సాగుతాయని వారు స్పష్టం చేశారు.

ఎలాంటి కవ్వింపు చర్యలు లేనప్పటికీ ఇంత ఆటవికంగా కాల్చి చంపడంలో తృణమూల్ ప్రభుత్వ నిరంకుశాధికారం ప్రదర్శితమవుతోందని అన్నారు. పోలీసుల పాశవిక చర్యలను, బెంగాల్ ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని సిఐటియు, ఎఐకెఎస్‌లు తీవ్రంగా ఖండిస్తున్నాయని వారు ఆ ప్రకటనల్లో పేర్కొన్నారు. అనరుల్ ఇస్లామ్ మరణం వృధా కానివ్వబోమని చెప్పారు. కార్పొరేట్ అనుకూల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున, మరింత ఉధృతంగా ఈ ప్రజా పోరాటాలు కొనసాగుతాయని అన్నారు. 16న జరిగే బంద్‌ను మరింతగా జయప్రదం చేసేందుకు కంకణబద్ధులు కావాలని అన్ని వర్గాలకు పిలుపిచ్చారు.

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

- తెలంగాణ సిఎం రేవంత్
- కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'నిరుద్యోగులారా అధైర్యపడకండి .. మీ సమస్యలు పరిష్కరిస్తాం' అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. కొత్తగా ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులకు బుధవారం ఎల్‌బి స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాలను ఆయన అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 13,444 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణ కోసం పోరాడిన యువత ఉద్యోగాలు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిఎంగా ప్రమాణం చేసినప్పుడు తనకు ఎంత ఆనందం కలిగిందో.. ఉద్యోగ నియామక పత్రాలు ఇస్తున్నప్పుడు అంతే సంతోషం కలుగుతోందన్నారు. ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుంచి యువతను గట్టెక్కిస్తామని చెప్పారు. స్వరాష్ట్రం వచ్చాక బాధలు తీరుతాయని నిరుద్యోగులు ఆశించినా గత ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయలేదని తెలిపారు. అధికారులతో సమీక్షించి అన్ని ఆటంకాలు తొలగించామన్నారు. 'ఉద్యోగాలు పొందిన మీ కళ్లలో ఆనందం చూస్తూనే నాకు నిద్ర పడుతుంది. మీరంతా మా తమ్ముళ్లు.. మీ ఆనందాన్ని మేమూ పంచుకుంటాం' అని అన్నారు. రాష్ట్రాన్ని సాధించుకున్న నిరుద్యోగ యువకుల కోసం పనిచేయడానికి, వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పదేళ్లు ఈ బాధ్యతలోనే ఉండి యువత కోసం 24గంటలూ కష్టపడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు ఆశీర్వదిస్తే మరో పదేళ్లు ఇందిరమ్మ రాజ్యం ఉంటుంది, కెసిఆర్ మళ్లీ ఎలా అధికారంలోకి వస్తారో చూస్తా అని రేవంత్ సవాల్ విసిరారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సిఎస్ శాంతి కుమారి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మీ కోసం

అల్లం, వెల్లుల్లి ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే కాగితంలో చుట్టి ఫ్రిజ్‌లో పెట్టాలి.

జీవన సౌరభం

మనిషి సాధించిన విజయాలు సమాజ అభివృద్ధికి ఉపయోగపడితే అవి నిజమైన విజయాలు.

విజ్ఞాన-శాస్త్ర పితామహుడు గెలీలియో



పిల్లలూ,

ఈ రోజు విజ్ఞాన శాస్త్ర పితామహుడు గెలీలియో పుట్టినరోజు. ఆయన ఇటలీకి చెందిన భౌతిక శాస్త్రవేత్త, గణితజ్ఞుడు, భౌగోళిక శాస్త్రజ్ఞుడు, తత్వవేత్త. టెలిస్కోపు (దూరదర్శిని)ను వాడుకలోకి తెచ్చాడు. గెలీలియో ఇటలీలోని పీసా నగరంలో 1564 ఫిబ్రవరి 15న జన్మించారు. చిన్న వయసులో తండ్రి వద్ద విద్యాభ్యాసం చేశాడు. ఆయనకు కవిత్వం, సంగీతం, కళా విమర్శపై కూడా ఆసక్తి ఉండేది.

పీసా విశ్వవిద్యాలయంలో వైద్య విద్యార్థిగా ఉన్న గెలీలియో గణితశాస్త్రంపై మక్కువతో గణిత శాస్త్రాన్ని అధ్యయనం చేశాడు. ఆ తరువాత అక్కడే గణిత శాస్త్ర అధ్యాపకుడిగా చేరాడు. అప్పటికి మతం, ఫిలాసఫీ, సైన్స్ మూడూ ఒకటే అనే తీరులో సాగేవి. గెలీలియో మతం నుంచి సైన్సును వేరుచేశాడు. ఫిలాసఫీ నుంచి సైన్సును పరిపుష్టం చేశాడు. గణితాన్ని విజ్ఞాన శాస్త్రంలో ప్రవేశపెట్టాడు. గణితం రాకతో విజ్ఞాన శాస్త్రానికి కచ్చితత్వం ఏర్పడింది.

గెలీలియోతోనే ఆధునిక విజ్ఞానం మొదలైందని, కాబట్టి ఆయన్ని ఆధునిక వైజ్ఞానిక పితామహుడిగా పరిగణించాలని ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్ వంటి వారు పేర్కొన్నారు. కాల గణన గడియారాలు లేని సమయంలో వ్రేలాడుతున్న చర్చి దీపాల కదలికలతో డోలనా కాలాలను గణించి సమయాన్ని అంచనా వేశాడు గెలీలియో. ఈ పరిశీలన ఆధారంగానే 'పల్స్ మీటరు' రూపొందించాడు.

గణితశాస్త్ర ప్రధానాచార్యునిగా ఉన్నప్పుడే యాంత్రిక శాస్త్రం రచించాడు. ఇది కప్పీలు, తులాదండాలు, వాలుతలాల ద్వారా బరువులు సులభంగా ఎత్తడాన్ని సూత్రీకరించింది. ఆ సమయంలోనే వాయు థర్మామీటర్‌ను, నీటిని ఎత్తుకు తరలించే యంత్రాన్ని, గణితంలో వర్గాలు, వర్గమూలాలు కనుగొనే కంపాస్ పరికరాన్ని కనుగొన్నారు.

టెలిస్కోప్ గెలీలియో పరిశోధనలో ముఖ్యమైనది. కటకాలను ఉపయోగించి దూరపు వస్తువులను తలకిందులుగా చూడగలుగుతున్నారని తెలిసి, ఆరు నెలల స్వల్ప కాలవ్యవధిలో టెలిస్కోపును ఆవిష్కరించిన గొప్ప శాస్త్రవేత్త. దీనిద్వారా ఎన్నో విశ్వ రహస్యాలను ఛేదించడం సాధ్యమైంది. గెలీలియో కోపర్నికస్ సూర్య కేంద్రక సిద్ధాంతాన్ని బలపరిచాడు. సూర్యుని చుట్టే భూమి తిరుగుతుందని ప్రకటించాడు.

అప్పటికే ప్రాచుర్యంలో ఉన్న భూకేంద్రక సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తున్నందుకు కొందరు మతాధికారులు కోపర్నికస్ సిద్ధాంతాన్ని నిషేధించి, అతడి ప్రయోగాలు మత వ్యతిరేకమైనవని తీర్మానించారు. ప్రయోగ ఫలితాలు వెల్లడి చేయకూడదని ఆంక్షలు పెట్టారు. అయినా గెలీలియో తన వాదాన్ని విడవకుండా, పుస్తక రూపంలో వెలువరించాడు. అదే 1632లో వెలువడిన ఈ 'డైలాగ్స్ కన్సర్నింగ్ ది టూ ఛీఫ్ వరల్డ్ సిస్టమ్స్' అనే గ్రంథం.

అయితే, మతాధికారులు దీని ప్రచురణను నిలిపివేయడమే కాకుండా గెలీలియోకు యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. శిక్ష అనుభవిస్తున్న కాలంలోనే ఆయన కంటిచూపు కోల్పోయారు. అత్యంత దీనస్థితిలో 1642 జనవరి 8న ఆయన కన్ను మూశారు. సత్యాన్ని చాటటంలో ఎన్ని అవరోధాలూ కష్టాలూ ఎదురైనా ఆయన వెనకడుగు వేయలేదు.

నేను గీసిన బొమ్మ



ఎం.అక్షయ,
ఎనిమిదో తరగతి
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
హవేలి ఘనాపూర్,
మెదక్ జిల్లా

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

తాజా పండ్లతో సదా ఆరోగ్యం

శీతాకాల ప్రభావం తగ్గుముఖం పట్టి పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ క్రమంలో తినే ఆహారం, మంచినీరు కూడా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. ఎక్కువగా నీటిశాతాన్ని, ఖనిజ లవణాలూ ఉన్న పండ్లను ఎక్కువగా తీసుకోవాలి. ఏ సీజన్లో శరీరానికి ఏమి అవసరమో అవే పండ్లను అందుబాట్లో ఉంచటం ప్రకృతి ధర్మం. పుచ్చకాయలు, కర్బూజాలు, తాటికాయలు, మామిడిపండ్లు ... వేసవి మనకిచ్చే కానుకలు. వాటిని అవసరానికి తగ్గట్టు తీసుకుంటే- ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

మనం తినే ఆహారం మంచిగా ఉంటే ఆరోగ్యం మన సొంతమవుతుంది. కలుషిత, కల్తీ ఆహార పదార్థాల జోలికి వెళ్లకుండా ఉండటమే శ్రేయస్కరం. అయితే ఏది మంచి ఆహారం? ఏది కల్తీ ఆహారం? అనే విషయాలపై కాస్త అవగాహన ఉండటం మేలు. తాజాగా వండిన ఆహార పదార్థాలు ఎంతో మేలు. అలాగే తాజాగా ఉండే కూరగాయలు, ఆకుకూరలు వంటివి వండి తింటే మంచిగా ఆరోగ్యంగా ఉండొచ్చు.

బయటి తిండి వద్దు : ఎప్పుడైనా ఒకటి రెండు సార్లు మినహా పదే పదే స్ట్రీట్ ఫుడ్స్ తీసుకోవటం మంచిది కాదు. ఏదోక కారణంగా ఇంట్లో వంట చేయనప్పుడు, ఇతర ప్రాంతాలకు పనుల నిమిత్తం వెళ్లినప్పుడూ బయటి తిండి తప్పకపోవొచ్చు. కానీ, అదేపనిగా బయట తింటే అనారోగ్యాన్ని చేజేతులా కొని తెచ్చుకున్నట్లే. చాలామంది ఆకలేసినప్పుడు కడుపునింపుకోవటానికి కనబడిన స్నాక్స్‌ను లాగించేస్తుంటారు. ప్రాసెసింగ్ చేసిన ఆహారాన్ని, వేపుళ్లను (ఫ్రెంచ్ ఫ్రైస్, నూడీల్స్) తింటుంటారు. ఇలాంటి ఆహారాల్లో ఉప్పు, చక్కెర ఎక్కువగా వాడేస్తుంటారు. అవి శరీరానికి కీడు చేస్తాయి. వీటికి ప్రత్యామ్నాయంగా తాజాపండ్లు తీసుకోవటం ఆరోగ్యానికి ఎంతో మేలు. స్నాక్స్ తినాలని భావించినప్పుడు ఏదో ఒక పండును తీసుకోవడం మంచిది. చిప్స్, కేకులు, మిర్చి బజ్జీలు, ఉప్పు కలిపిన పదార్థాలు లాంటివి నివారించటం చాలా అవసరం. వాటికి బదులుగా పండ్లు, బాదంపప్పు, పిస్తా పప్పు, జీడిపప్పు, వాల్‌నట్స్ లాంటివి తీసుకుంటే శరీరానికి ప్రొటీన్లు, మంచి కొవ్వులు లభించి అదనపు శక్తినిస్తాయి.

ఆకుకూరలు, కూరగాయలు : పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, ధాన్యాలు, పప్పులతోపాటుగా బాదం, జీడిపప్పు వంటి గింజపప్పులు (నట్స్), ఖర్జూరం, కిస్‌మిస్, అంజీరా వంటి ఎండు ఫలాల్లోనూ పోషకాహారం ఉంటుంది. మేలిరకం కొవ్వులు, విటమిన్లతోపాటు ఫాస్ఫరస్, రాగి, ఇనుము, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఎండుపండ్లలో దండిగా ఉంటాయి. ఇవన్నీ కీలకమైన అవయవాలు సరిగా పనిచేసేలా కాపాడతాయి. రకరకాల జబ్బుల బారినపడకుండా కాపాడతాయి.

పోషకాలు, విటమిన్లు : ప్రతిఒక్కరూ తమ శరీరానికి రోగాల నుంచి కాపాడుకునే శక్తిని పెంపొందించుకోవాలి. దానికి అవసరమైన పండ్లను గుర్తించి తినటం ఎంతో మేలు. తాజా పండ్లలో రకరకాల పోషకాలు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా లభిస్తాయి. బొప్పాయి, అరటి, మామిడి, జామ, సీతాఫలం, లేత పసుపు రంగు గల పండ్లలో విటమిన్ ఎ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవటం ద్వారా రోగ నిరోధక శక్తి బలోపేతమవుతుంది. బత్తాయి, నారింజ వంటి పండ్లను తీసుకుంటే జలుబు చేస్తుందనే భావన చాలామందిలో ఉంటుంది. కానీ అది నిజం కాదని వైద్య నిపుణులు ఎప్పుడో ధృవీకరించారు.

మొలకెత్తిన విత్తనాలు : వివిధ పండ్లతోపాటుగా మొలకెత్తిన గింజలు తిన్నా శరీరానికి అదనపు శక్తి చేకూరుతుంది. శాకాహారం తినేవారిలో బి12 లోపం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల వారు ఉసిరి, క్యారెట్, ఖర్జూరం వంటి డ్రైఫ్రూట్‌ను తీసుకుంటే అనేక రకాల పోషకాలు శరీరానికి లభిస్తాయి. వాటిని జ్యూస్ రూపంలో కూడా తీసుకోవచ్చు.

ఫైబర్, ప్రొటీన్లు : శరీరానికి శక్తి కావాలంటే నిర్దిష్ట మొత్తంలో కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ప్రస్తుత జీవనశైలి ప్రకారం ప్రతిరోజూ 1600 నుంచి 1800 కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకుంటే సరిపోతుంది. డ్రైఫ్రూట్స్, పెరుగు పదార్థాలను తీసుకుంటే శరీరానికి ఫైబర్, ప్రొటీన్లతోపాటు మంచి కేలరీలు అందుతాయి. చిన్నపిల్లలు, గర్భవతులు, పాలిచ్చే తల్లులు, గర్భవతులకు పోషకాలు ఎక్కువగా కావాలి. వారు ఎక్కువగా పండ్లు, పాలు, డ్రైఫ్రూట్స్ వంటివి తీసుకోవాలి. మధుమేహం ఉన్న వారికి సరిపడా కేలరీలు ఉన్న ఆహారమే ఇవ్వాలి. ప్రతిఒక్కరూ తాము చేసే పనినిబట్టి, శ్రమను బట్టి కూడా కేలరీల అవసరం మారుతుంటుంది. ఎక్కువగా పనిచేసే వారు ప్రతిరోజూ 2200 కేలరీల ఆహారం తీసుకోవచ్చు.

మాంసాహారం : శరీరానికి అవసరమైన కేలరీలు మాంసాహారంలో అధికంగా ఉంటాయి. అలాగని అధికంగా తింటే కొవ్వు పదార్థాలు ఎక్కువ జమ అవుతాయి. వారానికొకసారి లేదా రెండుసార్లు తినటం మంచిది. ప్రొటీన్లు, ఎ, డి, ఇ విటమిన్లు, కొవ్వులు ఉండే కోడిగుడ్లు తగినన్ని తీసుకోవాలి. కేలరీలు తగ్గించుకోవాలంటే పంచదార, స్వీట్లు, ఫ్రైఫుడ్, కూల్‌డ్రింకులు, కేకులు, ఐస్‌క్రీములు, పిజ్జాలు, బర్గర్లు, ఆల్కహాల్ వంటివి తీసుకోకూడదు.

'బుజ్జితల్లీ.. కాస్త నవ్వవే'

ప్రేమికుల దినోత్సవం సందర్భంగా నాగచైతన్య, సాయిపల్లవి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. బాలీవుడ్ చిత్రం కోసం జపాన్ వెళ్లిన సాయిపల్లవి, నాగచైతన్యతో కలిసి ఒక రీల్ చేశారు. 'బుజ్జితల్లీ వచ్చేత్తనా కదే.. కాస్త నవ్వవే' అంటున్న ఈ రీల్‌లో సాయిపల్లవి ఎక్స్‌ప్రెషన్స్ చాలా క్యూట్‌గా ఉన్నాయి. 'నేను, సాయిపల్లవి కలిసి ఈ రీల్ చేసి మీకు అందించాలని అనుకున్నాం. ప్రతి రోజూ ప్రేమను సెలబ్రేట్ చేసుకోండి' అని ట్విట్టర్ (ఎక్స్)లో నాగచైతన్య రాసుకొచ్చారు. తండేల్ సినిమా షూటింగ్‌కు బ్రేక్ దొరకడంతో హైదరాబాద్‌లో రెస్ట్ తీసుకుంటున్న నాగచైతన్య ఈ స్పెషల్ వీడియోను ట్విట్టర్ (ఎక్స్) ద్వారా షేర్ చేశారు. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వంలో తండేల్ సినిమా తెరకెక్కుతోంది.

పీరియాడిక్ యాక్షన్ డ్రామాలో నరేష్

హీరో అల్లరి నరేష్ తాజాగా పీరియాడిక్ డ్రామా కథతో వచ్చే సినిమాలో నటించబోతున్నారు. ఈ విషయం ఊరు బైరవ కోన సినిమా నిర్మాత రాజేష్ దండా ఇటీవల ఒక ప్రెస్‌మీట్‌లో ప్రకటించారు. గతంలో కామెడీ సినిమాలకు ప్రాధాన్యం ఇచ్చిన ఆయన నాంది సినిమా తర్వాత వైవిధ్యమైన కథల సినిమాల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం సభకు నమస్కారం, బచ్చలమల్లి, మరో ప్రేమ కథతో కూడిన సినిమాలో నటిస్తున్నారు.

శర్వానంద్ సినిమా ప్రారంభం

శర్వానంద్, మాళవిక నాయర్ జంటగా నటిస్తున్న తాజా సినిమా పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. 2022లో వచ్చిన 'ఒకే ఒక జీవితం' సినిమా తర్వాత శర్వానంద్ చేస్తున్న సినిమా ఇదే! రామ్ అబ్బరాజు దర్శకత్వంలో శర్వానంద్‌కు ఇది 36వ సినిమా. యువీ క్రియేషన్స్ నిర్మించబోతోంది. మొదటి షెడ్యూల్ మార్చి మొదటివారంలో ప్రారంభిస్తారని సమాచారం. సంయుక్త మీనన్, సాక్షి వైద్య కూడా నటిస్తున్నారు.

హీరోగా రుద్ర ఎంట్రీ

కోలీవుడ్ హీరో విష్ణు విశాల్ సోదరుడు రుద్ర సినీ రంగ ప్రవేశం ఖరారైంది. రుద్ర కథానాయకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'ఓహో ఎన్‌దన్ బేబీ'. కృష్ణకుమార్ రామ్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. బాలీవుడ్ నటి మిథిలా పాల్కర్ నటిస్తున్నారు. కోలీవుడ్‌లో ఆమె ఇదే మొదటి సినిమా. తొలి షెడ్యూల్ గోవా, పాండిచ్చేరి తదితర ప్రాంతాల్లో జరగనుంది.

చెక్‌బౌన్స్ కేసులో బండ్ల గణేష్‌కు జైలు శిక్ష, బెయిల్

చెక్ బౌన్స్ కేసులో సినీ నిర్మాత బండ్ల గణేష్‌కు ఏడాది జైలు శిక్ష విధిస్తూ ఒంగోలు కోర్టు తీర్పునిచ్చింది. రూ.95 లక్షల జరిమానా విధించింది. కోర్టు ఖర్చులు కూడా చెల్లించాలని తీర్పు వెల్లడించింది. 2019లో మద్దిరాడుకు చెందిన జానకిరామయ్య వద్ద బండ్ల గణేష్ రూ.95 లక్షలు అప్పు తీసుకున్నారు. అయితే అప్పిచ్చిన వ్యక్తి మృతి చెందటంతో ఆయన తండ్రికి బండ్ల గణేష్ రూ.95 లక్షల చెక్కు ఇవ్వగా అది బౌన్స్ అయ్యింది. అతడు కోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం గణేష్‌కు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ తీర్పుచెప్పింది. 2017లో ఎర్రమంజిల్ కోర్టు బండ్ల గణేష్‌కు ఆరునెలల జైలు శిక్ష విధించింది. టెంపర్ సినిమాకు కథ అందించిందిన వక్కంతం వంశీ వేసిన కేసులో ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం జైలు శిక్షతోపాటు రూ.15,86,550 జరిమానాగా విధించింది. రూ.25 లక్షల చెక్‌బౌన్స్ కేసులో బండ్ల గణేష్‌కు కోర్టు ఈ శిక్ష విధించింది. తాజా కేసులో దరఖాస్తు చేసుకోగా షరతులతో కూడిన బెయిల్‌ను న్యాయస్థానం మంజూరుచేసింది.

గాయని మల్లిక అనుమానాస్పద మృతి

ఉత్తరప్రదేశ్‌కు చెందిన నటి, గాయని విజయలక్ష్మి అలియాస్ మల్లికా రాజ్‌పుత్ (35) అనుమానాస్పదస్థితిలో మృతి చెందారు. కొత్వాలి పోలీస్‌స్టేషన్ పరిధిలోని సీతాకుండ్ ప్రాంతంలోని తన ఇంట్లోని గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లుగా సమాచారం. కారణమేమిటో తెలియాల్సివుంది. బాలీవుడ్‌లో కూడా ఆమె పాడిన పాటలు బాగా ప్రాచుర్యం పొందాయి.

స్పిన్నర్లు X పేసర్లు

- నేటినుంచి ఇంగ్లండ్‌తో మూడో టెస్ట్
- ఉదయం 9.30గం॥లకు

రాజ్‌కోట్: ఇంగ్లండ్‌తో రాజ్‌కోట్ వేదికగా గురువారం నుంచి మూడో టెస్టు ప్రారంభం కానుంది. తొలి రెండు టెస్టుల్లో కెప్టెన్ రోహిత్ శర్మ భారీస్కోర్ చేయలేకపోయాడు. దీంతో మూడో టెస్టులో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ క్రమంలో రాజ్‌కోట్‌లో ప్రాక్టీస్‌లో బ్యాటింగ్‌పైనే దృష్టి సారించి సాధన చేశాడు. ఇన్‌స్వింగ్, అవుట్‌స్వింగర్ బంతులను ఎక్కువగా ఆడాడు. మూడో టెస్ట్‌కు టీమిండియా స్పిన్నర్లను, ఇంగ్లండ్ పేసర్లను నమ్ముకొని బరిలో దిగుతున్నాయి. ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా ఇప్పటివరకు జరిగిన రెండు టెస్టుల్లోనే భారత స్పిన్నర్ల త్రయం అత్యధిక వికెట్లు తీసారు. ఇక బ్యాటర్లలో విరాట్ కోహ్లి, కెఎల్ రాహుల్ మూడోటెస్ట్‌కు దూరమయ్యారు. ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఫిట్‌నెస్ సాధించి మూడోటెస్ట్‌కు అందుబాటులోకి రావడం శుభపరిణామం. హైదరాబాద్ టెస్టును ఇంగ్లండ్ నెగ్గగా వైజాగ్ టెస్టులో భారత్ జయకేతనం ఎగురవేసింది. దీంతో రాజ్‌కోట్ వేదికగా జరిగే మూడో టెస్టు ఇరుజట్లకూ కీలకంగా మారింది.

ఇద్దరు పేసర్లతో ఇంగ్లండ్..

ఇంగ్లండ్ సారథి బెన్ స్టోక్స్‌కు వందో టెస్టుగా బరిలోకి దిగబోతున్న ఈ టెస్టులో ఇంగ్లండ్.. ఇద్దరు పేసర్లు, ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగుతోంది. వైజాగ్ టెస్టులో అరంగేట్రం చేసిన యువ స్పిన్నర్ షోయబ్ బషీర్.. మూడో టెస్టులో బెంచ్‌కే పరిమితమయ్యాడు. అతడి స్థానంలో ఇంగ్లండ్.. పేసర్ మార్క్‌వుడ్‌ను తుదిజట్టులోకి వచ్చాడు. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్.. గత రెండు టెస్టుల మాదిరిగా ముగ్గురు స్పిన్నర్లు, ఒక పేసర్‌తో కాకుండా 2o2 ఫార్ములాతో బరిలోకి దిగబోతుండటం గమనార్హం. రాజ్‌కోట్ పిచ్ కూడా బ్యాటింగ్ ఫ్రెండ్లీ అని వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో ఇంగ్లండ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. టెస్టులో తొలి మూడు రోజులు బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్ ఆఖరి రెండు రోజుల్లో మాత్రం స్పిన్‌కు అనుకూలించే అవకాశాలు మెండుగా ఉంటాయి. వైజాగ్ టెస్టులో కూడా తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ స్పిన్నర్లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. వైజాగ్ టెస్టులో అరంగేట్రం చేసిన బషీర్.. రెండు ఇన్నింగ్స్‌లలో నాలుగు వికెట్లు తీశాడు.

జట్లు(అంచనా)...

భారత్: రోహిత్(కెప్టెన్), బుమ్రా(వైస్ కెప్టెన్), జైస్వాల్, శుభ్‌మన్, పటీధర్, సర్ఫరాజ్ ఖాన్, ధృవ్ జురెల్(వికెట్ కీపర్), అశ్విన్, జడేజా, అక్షర్, సిరాజ్.

ఇంగ్లండ్: బెన్ స్టోక్స్(కెప్టెన్), క్రాలే, డకెట్, పోప్, రూట్, బెయిర్‌స్టో, ఫోక్స్, రిహాన్ అహ్మద్, టామ్ హర్ట్లీ, మార్క్ వుడ్, అండర్సన్.

క్వార్టర్స్‌కు భారతజట్లు

ఆసియా బ్యాడ్మింటన్ టీమ్ ఛాంపియన్‌షిప్

కౌలాలంపూర్: ఆసియా బ్యాడ్మింటన్ టీమ్ ఛాంపియన్‌షిప్ క్వార్టర్‌ఫైనల్లో భారత పురుషుల, మహిళల జట్లు దూసుకెళ్లాయి. మహిళల జట్టు 3-2 తేడాతో పటిష్ట చైనాను చిత్తుచేయగా.. పురుషుల జట్టు 4-1తో హాంకాంగ్‌ను ఓడించాయి. స్టార్ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ సారథ్యం పురుషుల జట్టు, పివి సింధు నేతృత్వంలో మహిళలజట్టు ఈ టోర్నీ బరిలోకి దిగాయి. పురుషుల సింగిల్స్ తొలి మ్యాచ్‌లో స్టార్ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్.. 18-21, 14-21 తేడాతో లంగ్-అంగస్ చేతిలో ఓడిపోయాడు. దీంతో భారత్ 0-1తో హాంకాంగ్ చేతిలో వెనుకబడింది. ఆ తర్వాత పురుషుల డబుల్స్‌లో వరల్డ్ నెంబర్ వన్ జోడీ సాత్విక్-చిరాగ్ 21-16, 21-11 తేడాతో లుయి చున్-యింగ్ షింగ్ చుయ్ తేడాతో ఓడించి స్కోరును 1-1 తేడాతో సమం చేశారు. ఆ తర్వాత సింగిల్స్‌లో యువ షట్లర్ లక్ష్య సేన్.. 21-14, 21-9 తేడాతో చన్ యిన్ చక్‌ను, డబుల్స్‌లో ఎం.ఆర్.అర్జున్-ధ్రువ్ కపిల 21-12, 21-7 తేడాతో చై హిన్ లంగ్-హుంగ్ కుయి చున్‌లను, చివరి సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్.. 21-14, 21-18 తేడాతో జేసన్ గునవన్‌ను ఓడించారు.

ఇక మహిళల జట్టు 3-2తో పటిష్ట చైనాను చిత్తుచేసి క్వార్టర్స్‌కు చేరింది. మొదటి సింగిల్స్‌లో సింధు.. 21-17, 21-15 తేడాతో హాన్ యూ ను ఓడించి భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని తెచ్చిపెట్టింది. మహిళల డబుల్స్‌లో చైనా ద్వయం లు షెంగ్ షు-తాన్ నింగ్.. 21-19, 21-16 తేడాతో తనీషా క్రాస్టో, అశ్విని పొన్నప్పలను చిత్తుచేశారు. రెండో సింగిల్స్ పోరులో వాంగ్ జి యి.. 21-13, 21-15 తేడాతో అష్మిత చలియాను ఓడించడంతో చైనా 2-1 ఆధిక్యతలో నిలిచింది. మరో డబుల్స్ మ్యాచ్‌లో భారత జోడీ ట్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్.. 10-21, 21-18, 21-17 తేడాతో చైనా జంట లి యి జింగ్-లు జు మిన్ లపై విజయం సాధించగా.. కీలక ఆఖరి పోరులో 17ఏళ్ల భారత క్రీడాకారిణి అన్మోల్ ఖర్బ్.. 22-20, 14-21, 21-18 తేడాతో వు లు యు ను ఓడించడంతో భారత్ 3-2 చైనాను చిత్తుచేసింది.

దక్షిణాఫ్రికాకు ఆధిక్యత

న్యూజిలాండ్‌తో రెండోటెస్ట్

హామిల్టన్: రెండో టెస్ట్‌లో దక్షిణాఫ్రికాకు 31పరుగుల కీలక ఆధిక్యత లభించింది. రెండోరోజైన బుధవారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆతిథ్య న్యూజిలాండ్ జట్టు దక్షిణాఫ్రికా బౌలర్లు పిడిట్(5/89), పీటర్సన్(3/39) కట్టడి చేశారు. దీంతో న్యూజిలాండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 211పరుగులకే పరిమితమైంది. ఓపెనర్ లాథమ్(40), కేన్ విలియమ్సన్(43), యంగ్(36), రచిన్ రవీంద్ర(29)కి తోడు లోయర్ ఆర్డర్ బ్యాటర్ వాగ్నర్(33) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా జట్టు 242పరుగులకే పరిమితమైన సంగతి తెలిసిందే. రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో న్యూజిలాండ్ 1-0 ఆధిక్యతలో ఉంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68